Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 263 Issue No : 263 | బుధవారం Wednesday | ఆగస్టు 5, 2026 5 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana





## ఓ కాలజ్ఞాని ఇది వీరి అజ్ఞానమా..

# అహంకారమా..?

- స్వామి వీరప్పయ్య ఏమిట య్యా ఈ విడ్డురాలు..
- పీఠం కోసం ప్రాకులాటలు..
- మఠం పరువు మట్టిలో కలిపివేస్తున్నారే.. - వారసత్వం కోసం వీధి కెక్కారు..
- వీర గురుని పరువు వీధుల పాలు చేస్తున్నారే..
- తాత్కాలికం శాశ్వితం అయితే ఓకే..
- తాత్కాలికం తప్పని తీర్పు వస్తే..
- ఈ అధర్మాయ అధికారుల తీరు ఇలాగేనా..
- వీర గురుని వ్యాఖ్యలు నిజం కాబోతున్నాయా..
- సొమ్ము భక్తులది..సోకు వీరిదా..
- వీరికి కావాల్సింది సాంప్రదాయాలా...సొమ్ములా..
- సాంప్రదాయాలు ఉంటే ఇలా దిగజారి ప్రవర్తిస్తారా..
- వీరికి ఉన్నది భక్తి భావమేనా..
- భక్తి భావం ఉంటే ఇంత బజారు పాలు అవుతారా..
- అహో వీర బ్రహ్మ వీరి భాగోతం చూడవయ్యా..



(రామమోహన్ రెడ్డి)

మఠం,అనగా సర్వం పరిత్యజించిన సన్యాసులు, యోగులు, మొదలగువారు తమ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నెలవుగా ఉండే ప్రదేశం. మఠంలో దేవుని ప్రతిష్ఠించి అక్కడ పూజా విదులను నిర్వర్తిస్తూ, ప్రజలకు జ్ఞానాన్ని హిందూధర్మ విశ్వాసాల సారాన్ని, వేద సారాన్ని, మంచి చెడ్డలను భోదిస్తూ సన్యాసులు అందులో జీవిస్తుంటారు. పీఠాధిపతి అనగా మతపరమైన పీఠానికి లేదా మఠానికి అధిపతి అని అర్థం.సాధారణంగా హిందూ, జైన లేదా ఇతర మత సాంప్రదాయాలలో ఒక ఆధ్యాత్మిక సంస్థను లేదా మఠాన్ని నడిపించే గురువులను, స్వామీజీలను ఇలా పిలుస్తారు. మత సంప్రదాయాలను, ఆచారాలను కాపాడటం మరియు వాటిని అనుసరించే వారికి మార్గదర్శనం చేయడం, భక్తులకూ, సమాజానికీ ఎదురయ్యే ధర్మ సంకటాలకు వేదాంత పరమైన పరిష్కారాలు, సూచనలు ఇవ్వడం మఠానికి సంబంధించిన బాధ్యతలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు ధార్మిక విద్యను పర్యవేక్షించడం పీఠాధిపతి ప్రధమ కర్తవ్యం.



సాంప్రదాయం అనేది ఒక తరం నుండి మరో తరానికి అందిం చబడే ఆచారాలు, విశ్వాసాలు మరియు ప్రవర్తనా విధానాల సముదాయం. ఇది సమా జంలో లేదా కుటుంబంలో కాలక్రమేణా నిలకడగా కొనసాగే పద్ధతులను ~ూచిస్తుంది.ఆచార వ్యవహారాలు అనగా సమాజంలో కాలక్రమంగా ఏర్పడిన సాంప్రదాయాలు,


2 లో..



## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

### 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం


- వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి
- ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్
- ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా
- కేంద్ర సహకారంతో ఎపిని ముందు నిలబెడుతున్నాం
- ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం
- వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం
- గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టడు
- మీడియాతో సిఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో

2 పేజీలో..

## 'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరి లోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.



### మెగా డీఎస్సీ పై సిబిఐ విచారణకు ఎపి హైకోర్టు నిరాకరణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ-2025 నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ.. సిబిఐ విచారణ కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం పై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది.


2 లో



### హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ ..!

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్‌లో తేలికపాటి వర్షంతో పాటు అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

2 లో




## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్

- బ్రహ్మోత్సవాల్లో ఈ సేవలు రద్దు
- సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల వేళ అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటీడీ
- వృద్ధులు, దివ్యాంగులతో పాటు పలు ప్రత్యేక దర్శనాలు కూడా నిలిపివేత
- భక్తులు మార్పులను గమనించి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి



ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు తిరుమలలో అన్ని రకాల ఆర్జిత సేవలతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.

2 పేజీలో..



## ట్రంప్ టారిఫ్‌లను సవాలు చేసిన 25 డెమొక్రటిక్ పాలిత రాష్ట్రాలు

వాషింగ్టన్ : భారత్ సహా 60 దేశాలపై అధ్యక్షుడు ట్రంప్ విధించిన సెక్ష?న్ 301 టారిఫ్‌లను సోమవారం డెమొక్రటిక్ నేతృత్వంలోని 25 అమెరికా రాష్ట్రాల కూటమి అంతర్జాతీయ వాణిజ్య న్యాయస్థానంలో సవాలు చేసింది. సెక్ష?న్ 301 కింద భారత్ ప్రస్తుతం 10శాతం టారిఫ్‌ల పరిధిలోకి వస్తుంది. అదే సమయంలో, అదనపు టారిఫ్‌లను విధించేందుకు అవకాశం కలిగిన మరో విచారణ పెండింగ్‌లో ఉంది. బలవంతపు శ్రమను అరికట్టడంలో విఫలమైన అంశాన్ని ప్రస్తావిస్తూ ట్రంప్ గత నెల తాజాగా 60 దేశాలపై టారిఫ్‌లను 10శాతం నుండి 12.5శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. జులై 24తో గడువు ముగిసిన 10 శాతం ప్రపంచవ్యాప్త సుంకాల స్థానంలో ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చింది.

**వాణిజ్య కోర్టుకు 25 అమెరికా రాష్ట్రాలు :** భారత్ సహా 60దేశాలపై సుంకాలు విధించాలన్న ట్రంప్ పరిపాలన నిర్ణయానికి వ్యతిరేకంగా 25 రాష్ట్రాలు సోమవారం నాడు 'యూఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో ఫిర్యాదు చేశాయి.

- మిగతా 2లో..

## ఒఎంఆర్ షీట్స్‌లోని సమాధానాల్లో తేడాలు..

### సుప్రీంకోర్టుకు నీట్ అభ్యర్థులు

న్యూఢిల్లీ : ఒఎంఆర్ షీట్స్‌లోని సమాధానాల్లో తేడాలు ఉన్నాయంటూ ఆరుగురు నీట్ యుజి అభ్యర్థులు మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పరీక్ష? సమయంలో ఒఎంఆర్ షీట్స్‌లో తాము మార్క్ చేసిన సమాధానాలకు , నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) అప్‌లోడ్ చేసిన కాపీల్లోని సమాధానాల్లో తేడాలు ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.

మిగతాలు 2లో..

# ఓ కాలజ్ఞాని ఇది వీరి అజ్ఞానమా.. అహంకారమా..?

నిత్యజీవిత పద్ధతులు మరియు ప్రత్యేక సందర్భాలలో పాటించే కార్యకలాపాలు. ఇవి మనిషి ప్రవర్తనను, నైతికతను మరియు సామాజిక ఐక్యతను కాపాడుతాయి.
భక్తి అంటే దేవుని పట్ల లేదా గురువు పట్ల చూపించే లోతైన ప్రేమ, గౌరవం, శ్రద్ధ మరియు అంకితభావం. ఇది కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు, మనసును పూర్తిగా దైవానికి సమర్పించుకునే ఒక పవిత్రమైన భావన.భక్తిలో ప్రేమ సేవ,శరణాగతి ఉండలంటారు.ప్రేమ అంటే ఔహిక మైన ప్రేమలు ఫేస్బుక్,వాట్సప్ వి కావు. భగవంతునిపై నిస్వార్థమైన మరియు స్వచ్ఛమైన ప్రేమను కలిగి ఉండటం.శరణాగతి అంటే భగవంతుడే సర్వస్వమని నమ్మి తలవంచడం.సేవ అంటే ఇష్టదైవానికి నిత్యం సేవ చేస్తూ తన్మయ చెందడం.ఈ భక్తిలో శ్రవణం, కీర్తనం, విష్ణుస్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం ఉండాలి.అహంభావం విడిచిపెట్టి అందరిలోనూ దైవాన్ని చూడటమే అసలైన భక్తి అని మహర్షులు చెప్పియున్నారు.

భుక్తి అనగా భోజనము, ఆహారము లేదా భౌతిక సుఖాలను అనుభవించుట అని అర్థము. జీవనాభివృద్ధికి అవసరమైన తిండి లేదా భోజనం. ఇంద్రియాల ద్వారా లభించే భౌతిక సుఖాలను అనుభవించడం. ఆధ్యాత్మిక మార్గంలో దీనిని లౌకిక సుఖాల కోరికగా చెబుతారు. జనన మరణాల నుంచి విముక్తిని కోరేది 'ముక్తి' అయితే, లౌకిక భోగాలను కోరేది 'భుక్తి'.మరి వీరిలో ఎవరిది భక్తి ఎవరిది భుక్తి అని చెప్పాలంటే ఆ కాలజ్ఞాని మత్తమే సరైన నిర్ణయం వెలువరిస్తారని స్వామి భక్తుల విశ్వాసం.

"నాది నీది" అనగా వస్తువులు, హక్కులు లేదా బాధ్యతల విషయంలో నాది , నీది అని వేరు చేసి చూపేది యాజమాన్యం లేదా భేదభావం. ఇది మనుషుల మధ్య ఆస్తులు, భావాలు లేదా సంబంధాలను పంచుకునే సందర్భంలో వాడబడుతుంది. పూజ అనేది హిందువులు, బౌద్ధులు, జైనులు దేవతలకు భక్తి శ్రద్ధలతో చేసే ప్రార్థన. అతిథికి ఆతిథ్యం ఇవ్వడం, గౌరవించడం లేదా ఒక కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా జరుపుకోవడం ఆరాధన కూడా పూజయే. గురుపూజ అంటే గొప్ప ఆధ్యాత్మిక గురువుల విషయంలో జీవించి ఉన్న గురువులకు కూడా పూజ చేస్తారు.గురువులను పూజా వస్తువులుగా ఎంచుకుంటారు. సజీవ దేవతలుగా గౌరవిస్తారు, దేవతల స్వరూపాలుగా చూస్తారు. గురువులను కొన్నిసార్లు ప్రతీకాత్మక వస్త్రాలు, దండలు, ఇతర ఆభరణాలతో అలంకరించి, ధూపం వేసి, వారి పాదాలను కడిగి, అభిషేకించి, వారికి పండ్లు, ఆహారం, పానీయాలు ఇచ్చి వారి పాదాల వద్ద ధ్యానం చేస్తూ వారి ఆశీర్వాదం కోసం వేడుకుంటారు.

సనాతన ధర్మం అనగా ఆది, అంతం లేని శాశ్వతమైన జీవన విధానం. ఇది ఏ ఒక్క వ్యక్తి చేతనో లేదా ప్రవక్త చేతనో స్థాపించబడలేదు. హైందవ సంప్రదాయంలో మానవులకు సరైన నడతను, విశ్వసత్యాలను నేర్పించే సార్వత్రిక నియమాల సముదాయం ఇది.హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం మానవ జీవితంలోని నాలుగు దశలలో (ఆశ్రమాలలో) ఇల్లు మరియు కుటుంబాన్ని బాధ్యతగా నిర్వహిస్తూ, వివాహ జీవితాన్ని గడపడమే గృహస్థాశ్రమం. ఇది బ్రహ్మచర్యానికి తరువాత వచ్చే రెండవ దశ. మిగిలిన అన్ని ఆశ్రమాలకు (బ్రహ్మచర్యం, వానప్రస్థం, సన్యాసం) ఇదే ప్రధాన ఆధారంగా నిలుస్తుంది. ఇప్పటివరకు చెప్పబడినవి సృష్టికి ఆదారభూతంగా మానవుని పరిణామ క్రమంలో భగవంతుడు, భక్తి, గురువు, సనాతన ధర్మం, ఆచార వ్యవహారాలు, పూజలు, వాటి ఆచరణ భగవంతుడు ని ఆరాధించే క్రమంలో పద్ధతులు, ఆ పద్ధతులు కలిగిన వారు ఎవరు ఎలా ఉండాలో సాధారణ మనిషి జీవితంలో తెలుసుకునే అతి ముఖ్యమైన అంశాలు.ఎందుకంటె మనము చర్చించుకుబోయే అంశం చాలా పవిత్రమైనది.అలాంటి పవిత్రమైన అంశాన్ని పరువు ప్రతిష్ట అనేవి ఏ మాత్రం ఆలోచన చేయకుండా తమ ప్రాపకం కోసం పరితపిస్తూ ఈ ప్రపంచానికి భూత భవిష్యత్ వర్తమాన కాలగతులు నాలుగవ శతాబ్దంలోనే తెలియపరిచి రాజయోగం ద్వారా సిద్ధి బుద్ధి ఎలా పొందాలో మార్గాన్ని సుగమమం చేసిన పరమ పవిత్రమైన యోగి,సంఘ సంస్కర్త శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మతం నేడు మతం వారసులమని చెప్పుకునే వారు అధికార యావతో చేస్తున్న పలు వికృతమైన కార్యక్రమాలు సమాజాన్ని తల దించుకునేలా ఉన్నాయని చెప్పడం లో తప్పేమీ కాదని పిస్తోంది.

ఎందుకయ్యా అంటే అక్కడ జరుగుతున్న సంఘటనలు యాదృచ్ఛికంకాక పోయి ఉంటే అయ్యో అని అనుకోవచ్చు. కానీ అవి కేవలము భక్తుల సొమ్ము కోసమే అన్న భావన వచ్చేలా బ్రహ్మంగారి వారసులమని చెప్పుకునే వారు చేస్తున్న నిత్య కృత్యాలు బ్రహ్మంగారి భక్తుల విశ్వాసాలు దెబ్బతీసే విదంగా ఉన్నాయని చెప్పలి. జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే వీరు నిజంగా బ్రహ్మంగారి వారసులేనా అన్న అనుమానాలకు తావిస్తునట్లు అగుపిస్తోంది. శ్రీ బ్రహ్మంగారు గొప్ప రాజయోగి గొప్ప సంసారి కూడాను.సంసారమందు ఉంటూ సంసారం చేయుచు సిద్ధిని పొందు సిద్ధా అని సిద్ధ గురుబోధనలో స్వామి చెప్పియున్నారు. అంటే సంసారం అనేది సహజ సిద్ధంగా ఉండాలని ఆ సంసారమ్ అనే ముసుగులో పడి కొట్టుక చావద్దని కూడా అర్థం చేసుకోవచ్చు. కానీ ఇక్కడ నిత్యం స్వామి సజీవ సమాధి ప్రాంగణంలో జరుగుతున్న వారసత్వ పోరు స్వామి పరువును వీధుల్లో ఉంచడం కాదా అన్నది స్వామి వారసులే ఈ బాహ్య ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వారసత్వ పోరులో సోషియల్ మీడియాతో పాటు పలు ప్రధాన మీడియాలో జరుగుతున్న ప్రచారాలు శ్రీ బ్రహ్మంగారి మతం చరిత్రలో మొట్ట మొదటిసారివని చెప్పాల్సి రావడం అత్యంత బాధాకరమని చెప్పాలి. అసలు ఈ వారసుల మధ్య జరుగుతున్న పీఠం పోరులో పరువు అనే పదాన్ని పూర్తిగా విస్మరించడం చూస్తుంటే వీరు అసలు ఆపీఠానికి అర్హులేన అన్న అనుమానం కలుగుతోంది. ఇప్పటివరకు శ్రీ మతం చరిత్రలో ఏడు తరాలు పదకొండు మంది పీఠాధిపతులు స్వామి మఠాన్ని పర్యవేక్షణ చేస్తూ స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించే వారు.మఠం పరంపరలో ఒక పదకొండవ పీఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి మాత్రమే ఐదు దశాబ్దాలుగా పీఠాన్ని అధిరోహించి శ్రీ స్వామి ప్రతిష్టతో పాటు మఠం అభివృద్ధి లో కీలక భూమిక పోషించారు. అలాంటి ఆయన జీవితం అనూహ్య మలుపు తిరిగింది.

ఆయన మొదటి భార్య మాతా చంద్రావతమ్మ అనారోగ్యంతో పరమపదించారు.ఆ తదనంతరం ఆయన మరో వివాహం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా మారుతి మహాలక్షుమ్మను రెండవ వివాహం చేసుకోవడం ఆమెకు ఇద్దరు మగసంతానం కలగడం వారు అల్లారు ముద్దుగా పెరగడం తండ్రి అడుగుజాడల్లో ఆధ్యాత్మిక చింతనతో బాల్యాబ్యాసం చేస్తుండగానే ఆయన కూడా కరోనాతో పరమపదించడం జరిగింది. ఆ తదనంతరం ఆయన వారసత్వం కోసం మొదలైన రగడ రాజకేయ రంగు పులుముకుని రాష్టం దేశం దాటి యావత్ ప్రపంచం మొత్తం కూడా బ్రహ్మంగారి మఠం పీఠానికి వారసుడు ఎవరూ అన్న ధర్మ సందేహం వ్యక్తం చేస్తుండగా అనూహ్య పరిణామాల నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉన్న అ ధర్మాదాయ శాఖా అధికారులు కేవలం మఠం యొక్క ఆచార వ్యవహారాలు మాత్రం చూడడానికి తాత్కాలిక పీఠాధిపతి గా దివంగత పీఠాధిపతులు శ్రీవీర భోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారి మొదటి భార్య పెద్దకొడుకు వేంకటాద్రి స్వామి ని ఎన్నిక చేస్తూ తదుపరి కోర్టు ఉత్తర్వులు మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని ఆర్డర్ ఇవ్వడం జరిగింది.

### పుత్రోత్సాహము తండ్రికి

## పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా

**పుత్రుని కనుగొని పొగడగ - పుత్రోత్సాహమునాడు పొందుర సుమతీ ! - ఓ సుమతీ ! కొడుకు పుట్టగానే తండ్రికి సంతోషము కలుగదు. కాని ఆ కొడుకు - గొప్పవాడై ప్రజలు అతనిని పొగుడుతున్నప్పుడు ఆ తండ్రికి నిజమైన**

సంతోషము కలుగును అన్నట్లు పూర్వపు పదకొండవ పీఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వారికి తన మొదటి సంతానం లో రెండవ కుమారుడు వీరభద్రయ్య స్వామి మినహా మిగిలిన ముగ్గురు కుమారుల పై చెప్పుకోదగ్గ ప్రేమాభిమానాలు లేవన్న ఆరోపణలు అప్పటి నుంచి అక్కడ వినిపిస్తూనే ఉన్నాయి.అయితే ఆయన రెండవ భార్య సంతానంతో పుత్ర వాత్సల్యం బాగా ఉన్నదనేది అక్షర సత్యం. ఈ నేపథ్యంలో ఆయన ముందుగానే తన రెండవ సంతానం పెద్ద కుమారుడు శ్రీ గోవింద స్వాముల వారికి గురుపదేశం చేసి ఆధ్యాత్మిక రహస్యాలు జేజినాయన మార్గదర్శనం చిన్న నాటి నుండి అలవరచుకునేల సాధన వైపు అడుగులు వేయించారు. ఆ సాధనలో ఫలితం కనిపిస్తుండడం తో తరవాతి మఠం పీఠాధిపతి గా శ్రీ గోవింద స్వామి అర్హుడని వీలునామ వ్రాయించి ఇచ్చారు.అయితే అదే వీలునామా లో మొదటి భార్య సంతానం పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ భౌతిక ప్రపంచంలో ఏ తండ్రి కూడా అందులోనూ సనాతన ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉండి మఠం పీఠాధిపతి గా ఉన్న వారు అలా రాయడం అంటే అక్కడే అర్థం అవుతుంది ఆ కుటుంబ పరిస్థితి ఏమిటో అన్నది.ఇలా ఆయన పరమ పదించిన అనంతరం ఆయన రెండవ భార్య మారుతీ మహాలక్షుమ్మ తన పెద్ద కుమారుడి వారసత్వం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగింది .ఇలా కోర్టుల్లో వ్యవహారం ఉండగా మారు తల్లి మారుతీ మహాలక్షుడమ్మ పై ప్రస్తుత తాత్కాలిక పీఠాధిపతి చేసిన ,దగ్గరుండి చేయించిన అసత్యపు ప్రచారాలు సామాజిక మాధ్యమాల్లో ప్రదాన మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారయన్నది అందరికి విదితమే. అయితే అవి కాస్త కన్న తల్లి లాంటి మారు తల్లి పై సోదరుడు శ్రీ గోవింద స్వామి పై శ్రీ వేంకటాద్రి స్వామి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి.మారు తల్లి పిల్లలు పుట్టుక,ఆమె నివాసం ఉంటున్న మహానివేదన మందిరంలో చేసిన దారుణాలు ఆపై పీఠాధిపతి గా తాత్కాలికంగా ఉంటున్న వ్యక్తి అనుసరించిన తీరు నిజంగా చాలా ఆక్షేపణీయమనే చెప్పాలి. కేవలం పీఠం కోసం ఇంతటి దౌర్భాగ్యం కు దిగజారడం ఎంతవరకు సబబు అన్న ప్రశ్న యావత్ బ్రహ్మంగారి భక్తుల్లో కలకలం రేపుతోంది. వీరు నిజంగా బ్రహ్మంగారి పీఠం పై భక్తితో ఉన్నారా పీఠం పేరుతో భుక్తి కోసం ఆరాట పడుతూ ఉన్నారా అన్న ధర్మ సందేహం వ్యక్తం చేస్తుండగా ఇక ఆ కాలజ్ఞాని వీర బ్రహ్మేంద్ర స్వామి నే ఆయన వారసుడి ని ఎంపిక చేసుకోవాలన్న భక్తి భావన కలుగుతుంది. చూడాలి ఆ జేజినాయన ఎలా తనమహిమ చూపుతారా అన్నది.

# సంపాదకీయం

## బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పకోవాలి. ఎందుకంటే అధకారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచు తుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేద న, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగిం చలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభు త్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసు కుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుం డా పాలకులు, ప్రభు త్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమా దం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివే యబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘ టనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్ధతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. దేశంలో ప్రతిపక్ష పార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసు కోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకా శంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది. దేశం లో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుం టున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగం లో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగిన్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

### మెగా డీఎస్సీ పై సిబిఐ విచారణకు

## ఎపి హైకోర్టు నిరాకరణ

వైసిపి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు విచారించింది. డీఎస్సీ నియామకాల్లో ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని, దీనిపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని పిటిషన్‌లో కోరారు. అయితే, స్పోర్ట్స్ కోటాలో అన్యాయం జరిగిందని భావించే సంబంధిత అభ్యర్థులే నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. అభ్యర్థులు భయపడుతున్నారన్న పిటిషనర్ వాదనను కోర్టు అంగీకరించలేదు.

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ ..!

అలాగే హైదరాబాద్ సహా 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మబ్బు పట్టి ఉందని, వర్షాలతోపాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షం కురిసింది.

## ఒఎంఆర్ షీట్స్‌లోని సమాధానాల్లో తేడాలు..

కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రకటనకు ముందే విచారించాలని కోరడంతో.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట ఈ పిటిషన్ జాబితా చేయబడింది. పరీక్ష సమయంలో వారు గుర్తించిన సమాధానాలకు, ఎన్‌టిఎ అప్‌లోడ్ చేసిన ఒఎంఆర్ షీట్లలోని సమాధానాలకు తేడా ఉందని 600, 650కి పైగా మార్కులు సాధించిన ఆరుగురు అభ్యర్థులు పిటిషన్‌లో పేర్కొన్నట్లు న్యాయమూర్తి ధర్మాసనానికి తెలిపారు. ఆ విద్యార్థులు ఎన్‌టిఎకి ఇమెయిల్ చేయడంతో పాటు వారి కార్యాలయాన్ని కూడా వెళ్లారని, కానీ ఎటువంటి స్పందన రాలేదని ఆయన తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌ను విచారించేందుకు ధర్మాసనం అంగీకరించింది. ప్రశ్నాపత్రం లీక్ కావడంతో మే 3న జరిగిన నీట్ పరీక్ష?ను ఎన్‌టిఎ రద్దు చేసిన సంగతి తెలిసిందే. జూన్ 21ను తిరిగి నీట్ పరీక్ష?ను నిర్వహించింది.

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్

టీటీడీ ప్రకటన ప్రకారం, బ్రహ్మోత్సవాల సమయంలో అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ వంటి ఆర్జిత సేవలను పూర్తిగా నిలిపివేయనున్నారు. వీటితో పాటు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు, దాతలకు కల్పించే ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేశారు. ఈ మార్పులను భక్తులందరూ గమనించి, టీటీడీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి అత్యధిక దర్శన సమయం కేటాయించేందుకు టీటీడీ ఈ చర్యలు చేపట్టింది. ఈ తొమ్మిది రోజుల పాటు స్వామివారి వాహన సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం అధికారిక ప్రకటన జారీ చేసింది.

## ట్రంప్ టారిఫ్‌లను సవాలు చేసిన 25 డెమొక్రటిక్ పాలిత రాష్ట్రాలు

ఈ చర్య వలన దేశవ్యాప్తంగా వినియోగదారులు, వ్యాపార సంస్థలకు ఖర్చులు పెరుగుతాయని వాదించాయి. ఈ టారిఫ్‌లు చట్ట విరుద్ధమని ప్రకటించాల్సిందిగా న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిషియా జేమ్స్, గవర్నర్ కాథీ హోచుల్ సహా డెమొక్రాట్ రాష్ట్రాలు కోర్టును కోరాయి. సుప్రీంకోర్టు కొట్టివేసినప్పటికీ.. ట్రంప్ యంత్రాంగం మరోసారి చట్టవిరుద్ధమైన టారిఫ్‌లను విధించేందుకు యత్నిస్తోందని జేమ్స్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తాజా టారిఫ్‌లతో కుటుంబాలు, వ్యాపారాలపై సుంకాలు అధికమవుతాయని తెలిపారు. బలవంతపు శ్రమను అరికట్టాలన్న సాకుతో ఈ టారిఫ్‌లను ఏకపక్ష?ంగా విధించారని ఫిర్యాదు పేర్కొంది. టారిఫ్‌ల విధానంలో చేర్చిన ఉత్పత్తి మినహాయింపులతో పాటు ట్రంప్ యంత్రాంగం సమర్థతను బలహీనపరుస్తాయని వాదించింది. బలవంతపు శ్రమతో కేవలం మూడు ఉత్పత్తులను మాత్రమే ట్రంప్ యంత్రాంగం టారిఫ్‌లను విధించేందుకు ఎంపిక చేసినట్లు ఫిర్యాదు గుర్తించింది. త్వరితగతిన జరిగిన సంప్రదింపుల ప్రక్రియలో ప్రభావిత దేశాల సాక్ష్యాలను, సమర్పించిన ప్రజాభిప్రాయాలను యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యుఎస్‌టిఆర్) కార్యాలయం పరిశీలించడంలో విఫలమైందని ఫిర్యాదు పేర్కొంది. ప్రపంచ సరఫరా గొలుసులలో బలవంతపు కార్మిక సమస్యను పరిష్కరించడంలో సుంకాలు సహాయపడతాయన్న ప్రభుత్వ వాదనకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపింది.

**టారిఫ్‌లను ఎదుర్కోనున్న భారత్ సహా పలు దేశాలు :** భారత్ మరో 16 దేశాలతో కలిసి 10 శాతం సుంకంత పరిధిలోకి వస్తుంది. గతంలో, భారతీయ దిగుమతులపై 12.5 శాతం సుంకం విధించాలని అమెరికా ప్రతిపాదించింది. బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతిని నిషేధిస్తూ జూన్ 14న భారత్ తన విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించిన తర్వాత, ఈ టారిఫ్ రేటు తగ్గింది. సెక్ష?న్ 301 కింద ప్రామాణిక నిబంధనలను పాటించనందున ట్రంప్ యంత్రాంగం చట్టాన్ని ఉల్లంఘించిందని 25 అమెరికా రాష్ట్రాలు వ్యాజ్యంలో వాదించాయి. ఈ చట్టాన్ని సమర్థించుకునేందుకు అవకాశం లేదని, ఆయన కోరుకున్న విధంగా దేశాలపై విస్తృతమైన సుంకాలు విధించే అధికారం అధ్యక్ష?నికి లేదని చట్టం, రాజ్యాంగం స్పష్టం చేశాయని జేమ్స్ పేర్కొన్నారు. "టారిఫ్‌లనేవి పన్నులేనని, అధ్యక్షుడు ఎంతగా కోరుకున్నప్పటికీ, ఆయన అనుసరించిన విఫలమైన, చట్టవిరుద్ధమైన ఆర్థిక విధానం వల్ల ఏర్పడే అదనపు భారాన్ని అమెరికా ప్రజలు మోయలేరు, అలాగే మోయకూడదని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. లీడర్ షిప్ అనేది ప్రతి పార్ట్‌లో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పెస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వాడ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్దిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా

నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని వ్యగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. డెఫిసిట్ ÷నాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024లోనే వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న నేరాలను తాము అడ్డుకుంటున్నామని.. వారి అరాచకాలను సాగనీవబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం







జగ్గయ్యపేట, ప్రజాభూమి
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అక్రమాలపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు._ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు లక్షలాది మంది నిరుద్యోగ యువత, డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత పాటించకుండా సొంత వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల కేటాయింపులో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య మాట్లాడుతూ, డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాలు పోరాటాన్ని కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ర్యాలీల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు._డీఎస్సీ అక్రమాలను నిరసిస్తూ ఈ నెల 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు, 10వ తేదీన విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువతతో కలిసి భారీ ర్యాలీ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల విద్యార్థి, యువజన విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు మరియు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మెగా**
**డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి**
**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**
**ఈ నెల 6 నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు.**
**10న విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులతో భారీ ర్యాలీ**
**జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య**

# దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావుకు విక్కుర్తి నివాళి



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
దివిసీమ గాంధీగా పేరుగాంచిన ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మండలి వెంకట కృష్ణారావు దివిసీమ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. 1977 దివిసీమ ఉప్పెన అనంతరం వేలాది మంది బాధితులను ఆదుకొని, ప్రాంత పునర్నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా భావించి నిరాడంబర రాజకీయ నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావును దివిసీమ గాంధీగా ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు,అవనిగడ్డ ప్రకాశం,బండే రాఘవ, అన్నపరెడ్డి లక్ష్మణ, ఘంటసాల రాజమోహనరావు,,విక్కుర్తి రామకృష్ణ, అడపా వెంకటేశ్వరరావు, మురాద్, పర్చూరి దుర్గాప్రసాద్,లుక్క శ్రీనివాసరావు,షేక్ బాబావలి,ముళ్ళపూడి శ్రీనివాసరావు,లింగం బాబూరావు,



పులిగడ్డ చంద్ర,భూపతి నాంచారయ్య,బర్మా బుజ్జి, రేపల్లె ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి







**జగ్గయ్యపేట వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ**

జగ్గయ్యపేట,ప్రజాభూమి
శిశువుకు తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరి ప్రసాద్ అన్నారు. ప్రపంచ తల్లిపాల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వాగ్దేవి కాలేజీ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డా. హరిప్రసాద్ , మెడికల్ ఆఫీసర్, సిహెచ్ సి జగ్గయ్యపేట జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు.ఈ ర్యాలీలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, జగ్గయ్యపేట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీ సంరక్షణ, ప్రసవానంతర తల్లి-శిశు ఆరోగ్యం, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ఆకర్షణీయమైన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ డా. బుస్సా సురేష్ పాల్గొని, సమాజంలో తల్లిపాలపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచే ఇటువంటి కార్యక్రమాలను కళాశాల తరచూ నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారుల దంత ఆరోగ్యానికి శ్రీదంత్ భరోసా

– లక్ష మంది విద్యార్థులకు ఉచిత దంత ఆరోగ్య కార్యక్రమం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి,
విజయవాడ:




చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దంత ఆరోగ్యం ఎంతో కీలకమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత దంత పరీక్షలు, వైద్య సేవలు అభినందనీయమని తెలిపారు.విజయవాడలోని పటమట కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన "శ్రీదంత్ స్కూల్ డెంట ల్ హెల్త్"



కార్యక్రమాన్ని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవ స్థాపకులు డా. అరుమళ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు 12 లక్ష ల మందికిపైగా విద్యార్థులకు ఉచి త దంత పరీక్షలు నిర్వహించామని, ఇప్పుడు మరో లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యక్రమాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం వల్ల భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన దంతాలతో ఎదగాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డియస్సీ అవకతవకలు పై కూటమి ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలి:మాజీ ఎమ్మెల్యే సింహాద్రి





**కృష్ణా డెల్టా భూములు కు,సాగునీరు సరఫరాచేయాలని,ఈనెల ఆరో తేదీన పుల్లిగడ్డ ఆక్వీటెక్ వద్ద నిరాహారదీక్ష :- మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు**

**రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వం స్పందించిక పోతే,, అవనిగడ్డ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజి వరకు రైతాంగంతోకలిసి పాదయాత్రచేస్తా..**

**నేడు పట్టిసీమ నుంచి వచ్చే 6000 క్యూసెక్కులు మరియు 4 వేల క్యూసెక్కులు నీరు పులిచింతల నుంచి తీసుకుంటే మొత్తం పదివేల క్యూసిక్కులు గను వదిలితే 55 రోజుల వరకు వ్యవసాయం గాట్టేకుతుంది :- మాజీ ఎమ్మెల్యే సింహాద్రి.**

ప్రజా భూమి ప్రతినిధి / అవనిగడ్డ అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టౌన్ హాల్ సమావేశ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు లో ఒకటి,డియస్సీ పరీక్షలలో జరిగిన అవకతవకలు పాటుపడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి,,ఆశాఖకు సంబంధించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు.. మీడియాతో సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ,, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నేరవేర్చాలేదునిఆయన తెలిపారు.. సాగునీరు లేక కృష్ణా డెల్టా రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా,ఈ రాక్షసి ప్రభుత్వాం పట్టుంచుకోవటం లేదుని అన్నారు రైతు సంక్షేమం కోసం,వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వం పై పోరాటాలుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.


కృష్ణా డెల్టాకు సాగునీరు సరఫరా చేయాలని కోరుతూ ఈనెల ఆరో తేదీన పుల్లిగడ్డ ఆక్వీటెక్ వద్ద పార్టీలకు సంబధంలేకుండారైతులతో కలిసి నిరాహారదీక్ష లో పాల్గాలని పిలుపును ఇచ్చారు..దీక్ష చేపట్టినా ప్రభుత్వం స్పందించ పోతే కార్యాచరణ రూపొందించి మరల అవనిగడ్డ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజి వరకు పాదయాత్ర చేస్తానునీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు,రైతాంగ సమస్య కోసం,పోరాటాలు చేయటానికి సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు..అనంతరం పుల్లిగడ్డ వద్ద నిరాహారదీక్ష ప్రదేశం స్థలాన్ని,రైతులు,వైసిపి నాయకులు లతో కలిసి,మాజీ ఎమ్మెల్యే సింహాద్రి పరిశీలించి తదుపరి వార్పు దగ్గర గల పంట కాలువ లాకుల వద్ద ప్రవహిస్తున్న నీటిమట్టన్ని పరిశీలించారు..ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు,అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి),కృష్ణాజిల్లా వైసిపి పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలకుర్తి రమేష్ ఈరోజు టౌన్ హాల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డీఎస్సీ పై జరిగిన అవకతవకలు పై కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబట్టి తక్షణమే డీఎస్సీ పై సిబిఐ దర్యాప్తు చేయించి నిజ నిజాలను బయటకు తీసి డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేకుంటే వారి తరుపున పోరాటాలు చేయుటకు అయినా సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలోని నాయకులు,కార్యకర్తలు విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం మండల పాఠశాలల్లో డీఈఓ యు.వి. సుబ్బారావు ఆకస్మిక తనిఖీ

పదో తరగతి ఫలితాలు, 'మిషన్ మార్చ్–2027' లక్ష్య సాధనే ధ్యేయం


ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
మచిలీపట్నం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పల్లె తుమ్మలపాలెం, జడ్పీహెచ్ఎస్ కోన, ఎంపీపీఎస్ కోన మరియు జడ్పీహెచ్ఎస్ పోలాటితిప్ప పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థుల అభ్యసనా స్థాయిలతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీ విశేషాలు – ముఖ్యమైన ఆదేశాలు:విద్యార్థులతో ముఖాముఖి: ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించిన డీఈఓ, వారి విషయ పరిజ్ఞానాన్ని, విద్యా పురోగతిని పరీక్షించారు. అన్ని సబ్జెక్టులలో మెరుగైన గ్రేడులు సాధించేందుకు ప్రతిరోజూ నిరంతర సాధన చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన: పల్లె తుమ్మలపాలెం పాఠశాలలో భోజన తయారీ విధానాన్ని పరిశీలించిన అనంతరం, జడ్పీహెచ్ఎస్ కోనలో మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మిషన్ మార్చ్–2027 లక్ష్యాలు: ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో 'మిషన్ మార్చ్–2027' ప్రణాళికపై సమీక్ష జరిపారు.ఉపాధ్యాయులకు దిశానిర్దేశం:100% హాజరు: పాఠశాలలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి.వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ: చదు వులో వెనుకబడిన విద్యా ర్థులను ముందే గుర్తించి, వారికి ప్రత్యేక తరగతుల ద్వారా బోధన అందించి అభ్యసనా స్థాయిని మెరుగుపరచాలి.కార్యాచరణ ప్రణాళిక: పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా విద్యా కార్యక్రమాలు నిర్వహించాలి.



## డీఎస్సీ అభ్యర్థులతో చర్చకు రావాలి

### -మాజీ మంత్రి దాడిశెట్టి రాజా సవాల్..

ప్రజాభూమిప్రతినిధి-తుని




డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో తునిలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డీఎస్సీ నియామకాల పేరుతో అర్హులైన, ప్రతిభావంతులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే డీఎస్సీ అభ్యర్థులకు క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియామక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ప్రభుత్వం భావిస్తే... విద్యాశాఖ మంత్రి నేరుగా వచ్చి బాధితులైన అభ్యర్థులతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అర్హులైన అభ్యర్థులందరికీ న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రాజముద్రతో, ఆధునిక టెక్నాలజీతో

# క్యూఆర్ కోడ్‌తో కూడిన పాసు పుస్తకాలు అందిస్తున్నాం

- సర్వే రాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలను రంగుల మార్పు, పనికిరాని పాస్ పుస్తకాలతో జగన్ వేల కోట్ల ప్రజాధనం వృథా చేశారు.
- వానపల్లిలో జరిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



నా భూమి నాకే సొంతం, మా పూర్వీకుల నుంచి నేను ఈ భూమిని పొంది ఉన్నాను, లేదా నా స్వార్జితంతో నేను ఈ భూమిని కొనుక్కుని అనుభవిస్తున్నానని రైతులు భావిస్తూ ఉంటారని, అయితే గత ప్రభుత్వం రైతుల భూముల మీద పెత్తనం చెలాయించాలని అనుకుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి రైతులకు ఇబ్బందులు కలిగించిందన్నారు. మంగళవారం వానపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఆర్డీఓ జి వి వి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావుతో కలిసి పాల్గొన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారి పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములపై తమకు హక్కు ఉందన్నట్లుగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు, అధికార పార్టీ రంగులతో ముద్రించి పాస్ పుస్తకాలు అందజేసిందన్నారు. అప్పట్లో అస్తవ్యస్తంగా, తప్పులు తడకలతో పాస్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. ఒకరికి భూమి ఎక్కువగా, మరొకరికి తక్కువగా చేసి రీ సర్వేలో అనేక తప్పులు తడకలతో పాస్ పుస్తకాలను అప్పటి ప్రభుత్వం అందజేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన రీ సర్వేలో మీ భూమిలో ఏదైనా పొరపాట్లు ఉంటే తెలియ చేయండి అని రైతులను అడిగి తెలుసుకుని మరి వాటిని సరిదిద్ది, పాసు పుస్తకాలు అందజేస్తుందన్నారు. చక్కటి రాజముద్రతో పాస్ పుస్తకాలు అందిస్తుందన్నారు. ఈ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ కూడా ముద్రించడం జరిగిందన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే తమ భూమి ఎక్కడ ఉన్నదనేది రైతులకు వివరాలు తెలుస్తాయన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకుని జిపిఎస్ తో భూమి ఎక్కడ ఉందో అక్కడికి నేరుగా వెళ్ళిపోవచ్చున్నారు. అంతటి టెక్నాలజీని ఈ పాస్ పుస్తకాలతో ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. గతంలో దొర్లిన తప్పులు అన్నీ సరిచేసి రైతుల దగ్గర ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఈ పాస్ పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల కోసం, సర్వే రాళ్లపై బొమ్మల కోసం, తన ఫోటోతో పాస్ పుస్తకాల కోసం వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని జగన్ వృధా చేశారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాస్ పుస్తకాల్లో దొరికిన తప్పులను ఎక్కడ సరి చేసుకోవాలో తెలిసేది కాదని, ఇప్పుడు ఆర్డీవోలకు, తాసిల్దార్లకు అధికారాన్ని కట్టబెట్టి ప్రభుత్వం రైతులకు మేలు చేసిందని ఎమ్మెల్యే తెలియజేశారు. వానపల్లి గ్రామంలో 4,282 ఎకరాల వరకు రీ సర్వే చేయడం జరిగిందన్నారు. ఒక్క 23 ఎకరాలు తప్ప మిగిలిన అన్ని ఎకరాలు ఎవరెవరికి చెందినవో నిర్ధారణ చేయడం జరిగిందన్నారు.

## ఐఐటీలో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థులకు శుభదిన్ భోజనం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక జెబి పాఠశాలలో మంగళవారం ప్రత్యేక శుభదిన్ కార్యక్రమం నిర్వహించారు. మలకపల్లి గ్రామానికి చెందిన గెడ్డం జయబాబు, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు గెడ్డం రాజా నవీన్ తేజ ఐఐటీ బెంగళూరులో ఎం. ఎన్.సి విభాగంలో ప్రవేశం సాధించిన సందర్భంగా పాఠశాలలోని 62 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, కోడి మాంసం కూరతో ప్రత్యేక శుభదిన్ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నవీన్ తేజ సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్లా జీరావు సూచించారు. విద్యార్థుల పట్ల దాతృత్వం చూపిన గెడ్డం జయబాబు, రాజ్యలక్ష్మి దంపతులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ - జోధ్‌పూర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటు చేయండి

## కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ



కాకినాడ జిల్లా ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కీలక చర్యలు చేపట్టారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ఇటీవల కేంద్ర రైల్వే శాఖ కాకినాడ నుండి పలు ముఖ్య నగరాలకు కొత్త రైళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అనేక ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లు గా మార్చింది, తాజాగా జిల్లా కేంద్రం కాకినాడ టౌన్ నుండి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వరకు కొత్త వారాంత ఎక్స్‌ప్రెస్ రైలును ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు ఆయన మంగళవారం కేంద్రమంత్రికి లేఖ రాశారు. జిల్లా ప్రజల డిమాండ్ మేరకు ఇప్పటికే ప్రవేశపెట్టిన కాకినాడ టౌన్-హిసార్ వారాంత ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల ఉత్తర భారత దేశంతో రైల్వే అనుసంధానం మెరుగుపడిందని, ఇందుకు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుతం నడుస్తున్న ఒక్క వారాంత రైలు పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతోందన్నారు. ప్రస్తుతం హిసార్ ఎక్స్‌ప్రెస్ ప్రధానంగా జైపూర్ మార్గంలో ప్రయాణిస్తోందని, జోధ్‌పూర్, జైసల్మేర్, బార్మేర్, పాలి, జాలోర్, భగత్ కి కోఠి వంటి పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు నేరుగా అనుసంధానం లేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు జోధపూర్ కు చేరుకోవాలంటే జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి జంక్షన్లలో రైళ్లు మార్చుకోవాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ఖర్చు, అసౌకర్యం పెరుగుతున్నాయని వివరించారు. జోధ్‌పూర్ ఉత్తర-పశ్చిమ భారతదేశంలోని ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో అక్కడికి నేరుగా రైలు ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత రైలు ద్వారా కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని కేంద్ర రైల్వే మంత్రిని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## పోడు భూములకు ఎరువులు వర్తింప చేయాలి.

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేలేరుపాడు తాసిల్దార్ కి సొందే గొల్లగూడెం, రెడ్డిగూడెం తదితర గ్రామాల రైతులు మంగళవా రం వినతి పత్రం ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ ఎరువులు, ఇత్తనాలు ఇవ్వాలని. ఆర్ ఓ ఆర్ పట్టాలు లేవనే పేరుతో ఎరువులు ఇవ్వకపోవడం సరైనది కాదని, ఎన్నో ఏండ్లుగా పోడు భూమి సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఆర్ ఓ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లంకపల్లి శివ. చి చ్చుడు దూలయ్య, సోందే సింగరాజు, సుందరి నారాయణ వివిధ గిరిజన రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, 'దివిసీమ గాంధీ'గా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మన్నన లందుకున్నారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు కాకినాడ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఇతర అధికారులతో కలిసి మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. అవనిగడ్డ శాసనసభ నియోజక వర్గం నుంచి 1972లో ఏకగ్రీవంగా ఎన్నికై శాసన సభ్యుడిగా సేవలందించిన మండలి వెంకట కృష్ణారావు,దివి సీమ ప్రాంతంలో నిరుపేదలకు బంజరు భూములను పంచే బృహత్తర కార్యక్రమానికి 1955లోనే శ్రీకారం చుట్టారు.సుమారు 15 వేల ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనదని కొనియాడారు.1974లో విద్యా, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి గా బాధ్యతలు చేపట్టిన ఆయన1975లో హైదరాబాద్‌లో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలకు కార్య నిర్వాహక అధ్యక్షుడి గా వ్యవహరించి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం గా నిర్వహించారని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే అంతర్జాతీయ తెలుగు కేంద్రం ప్రథమ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారన్నారు. ఇటువంటి మహనీయుని ఆశయాలను,విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సి ఈ ఓ,జిల్లా పర్యటకశాఖ అధికారి లక్ష్మణరావు, జెడ్పీ ఏవో ఎం. బుజ్జిబాబు ఇతర పర్యటన శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- స్వర్ణ వానపల్లి శ్రీకారానికి కూటమి ప్రభుత్వం కృషి.
- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



పేద ప్రజలకు సంక్షేమం అందించడంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం వానపల్లి లో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి, భీమారావు, ఆర్డీవో జీవివి సత్యనారాయణ తదితరులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి గత రెండు సంవత్సరాల కూటమి పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. వానపల్లి గ్రామంలో గతంలో పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉండేవో వివరించి చెప్పారు. 2024లో తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ పర్యటిస్తే బాగుంటుందని ఆలోచన చేసినప్పుడు వానపల్లికి రమ్మని ఆహ్వానించిన సంగతి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేశాక మొట్టమొదటిసారి అడుగుపెట్టిన గ్రామం వానపల్లి అని అన్నారు. దానితో రూ.10 కోట్లు వరకు గ్రాంట్లు వచ్చాయన్నారు. గ్రామదేవత పళ్లాలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఒక వానపల్లిలోనే 1592 మందికి నెల, నెలా పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద 1699 మంది తల్లులకు రూ.2.20 కోట్లు నగదు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి వర్కర్లకు సైతం ఈ సంవత్సరం నుంచి తల్లికి వందనం అందించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద 1453 మంది అన్నదాతలకు రూ.2.3 కోట్ల నగదు జమ చేయడం జరిగిందన్నారు. 98 మంది ఆటో డ్రైవర్లకు 14.70 లక్షలు అందించడం జరిగిందన్నారు. రెండు హెల్త్ క్లినిక్ లు నిర్మిస్తూ ఉన్నామని చెప్పారు. 42 రహదారులు ఈ ఒక్క గ్రామంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ఆదివాసీ హక్కులు, చట్టాల అమలుకై ఐక్యంగా పోరాడుదాం.



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని,1/70 చట్ట పరిరక్షణ కో సం ఈనెల 7న పాడేరులో జరిగే సభకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, 8న జరిగే మన్యం బందును జయప్రదం చేయా లని, అదేవిధంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయడం కోసం ఆదివాసీ సమాజమంతా కలిసి రావా లని విఆర్ పురం మండలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక మంగళవారం నాడు పిలుపునిచ్చింది. రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ ప్రాంగాణంలో జరిగిన ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక మీటింగ్ లో నాయకులు మాట్లాడుతూ, ఐక్య ఉద్యమాలు చేస్తేనే మన హక్కులు చట్టాలు కాపాడబడతాయని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్ పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్షణ్ రావు, పొడియం రాజు, కూర చిట్టిబాబు, నాయక పోడు సంఘం నాయకులు చిక్కాల బాలు, వీర్ల శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సోడి నాగేశ్వర్ రావు, పులి బొజ్జి, కారం సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరీవాహక ప్రాంతాలలో జల క్రీడలు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



గోదావరి ఆధ్యాత్మికత పరివాహక ప్రాంతాలలో జల క్రీడలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు పర్యాటక అభివృద్ధి అధికారులు, షిప్పింగ్ బోట్లు ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు జల క్రీడలు , సురక్షిత బోటింగ్ పాయింట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వశిష్ట, గౌతమి, వైనతేయ గోదావరి తీర ప్రాంతాల్లో సుమారు 200 కిలోమీటర్ల మేర ఇరిగేషన్, టూరిజం శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి, వారం రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాటర్ స్పోర్ట్స్, టూరిజం నిబంధనలకు అనుగుణంగా తయారు చేసిన లైసెన్స్‌డ్ టూరిజం బోట్లకే అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. అంతర్వేది ఫ్లోటింగ్ ఆర్ఆర్ ఘాట్ వద్ద టూరిజం బోట్లకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. దిండి ఎదురుగా ఉన్న రివర్‌ఫ్రంట్ ప్రాంతంలో స్పీడ్ బోట్లు, ఇతర వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలకు తావు లేకుండా తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భవిష్యత్తులో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా నిర్మించే పుష్కర ఘాట్లను వాటర్ స్పోర్ట్స్ పాయింట్లతో అనుసంధానం చేయాలని తెలిపారు. తద్వారా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే సమయంలో ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడంతో పాటు పర్యాటక కార్యకలాపాలను విస్తరించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. బోటింగ్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించే సమయంలో భద్రత, రహదారి కనెక్టివిటీ, అప్రోచ్ మార్గాలు, పర్యాటకుల రాకపోకలకు అనుకూలత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిస్టిక్ టూరిజం ఆఫీసర్ బి అన్వర్ హుస్సేన్, అంతర్వేది బోటింగ్ సర్వీస్ అధికారి పివివిఎస్ రాజు షిప్పింగ్ బోట్ల ప్రతినిధులు పి సుబ్బారావు బి రమేష్ కే స్వామి కె రాంబాబు పాల్గొన్నారు.

## ఆగస్టు 8 రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయండి.

### ఆదివాసీ ప్రజా సంఘాలు

ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం

ఈనెల 8న చేయనున్న రాష్ట్ర మన్యం బందును జయప్రదం చేయాలని ఆదివాసీ సంఘాలు పిలుపునిచ్చాయి.వేలేరుపాడు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో, ఆదివాసి సంఘాల ఉమ్మడి సమావేశం ఊకె ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ, జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు పై సిఎం హామీ తక్షణమే అమలు చేయాలనీ,1/70 చట్టాన్ని పరిరక్షించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మన్యం బందును జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం కమిటీల పేరుతోటి కాలయాపన చేస్తూ ఆదివాసి సమాజాన్ని మోసం చేస్తుందని హెద్దెవా చేశారు.1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు లో వేసిన కేసులో ప్రభుత్వం ఇంప్లిఎడ్ పిటీషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవని మండలంలో ఉన్నటువంటి ఆదివాసీ ప్రజలంతా కలిసి పండగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ధర్ముల రమేష్, మడివి దుర్గారావు, కారం వెంకట్రావు, పొట్ల మోహన్, గడ్డాల ముత్యాలరావు, బంధం ప్రసాద్, కుంజా నవీన్, ఊకె సునీత,రజిని,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం.. అత్యాచార కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేసి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకుని, అనంతరం వివాహానికి నిరాకరించిన కేసులో నిందితుడికి ఏలూరు కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. పోలీసుల వివరాల ప్రకారం.. తాళ్లపూడి గ్రామానికి చెందిన గన్ని ఏస్తేరు రాణి భర్త సత్యనారాయణ (మరణించారు)తో 2016లో వివాహం కాగా, 2018లో ఆయన మరణించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులతో కలిసి తాళ్లపూడిలో నివాసం ఉంటూ, స్థానిక వివిఎన్ మాల్‌లో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తున్నారు. అదే దుకాణంలో పనిచేస్తున్న ప్రక్కిలంక గ్రామానికి చెందిన దూడల ఏడుకొండలుతో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడని, గర్భం దాల్చిన సందర్భాల్లో రెండుసార్లు గర్భస్రావం కోసం మాత్రలు ఇచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరో వివాహ సంబంధం కుదిరిందని తెలుసుకుని నిలదీయగా, "నిన్ను పెళ్లి చేసుకోను" అంటూ అవమానించాడని ఆమె ఆరోపించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఏస్తేరు రాణి 2023 మే 28న వేగేశ్వరపురం మేరీమాత గుడి వెనుక చెట్టుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా, ఆమె తమ్ముడు గుర్తించి కాపాడి 108 అంబులెన్స్ ద్వారా కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అప్పటి తాళ్లపూడి ఏఎస్ఐ ప్రసాద్‌రావు క్రైమ్ నంబర్ 124/2023గా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 376(2)(అ), 417 కింద కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ కె.వి. రమణ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన ఏలూరు 5వ అదనపు జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి 2026 ఆగస్టు 3న తీర్పు వెలువరిస్తూ నిందితుడు దూడల ఏడుకొండలకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. విచారణ సమయంలో ప్రస్తుత తాళ్లపూడి సీఐ కె. విజయకుమార్, ఎస్ఐ టి. రామకృష్ణ, కోర్టు హెడ్ కానిస్టేబుల్ హెచ్‌సీ-465 దుర్గారావు కేసును దగ్గరుండి పర్యవేక్షించి, సాక్షులను సమర్థంగా కోర్టులో హాజరుపరచడం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు.

# వరద సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొనాలి

**ప్రజాభూమిప్రతినిధి- వి.ఆర్.పురం.**



గోదావరి వరదలతో ముంపునకు గురైన గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో డీఆర్‌డీఏ సిబ్బంది, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సమాఖ్యల వీఓఏలు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని, పోలవరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ డా. దాసరి రత్నాకర్ ఆదేశించారు. మంగళవారం వి.ఆర్.పురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డీఆర్‌డీఏ సిబ్బంది, వీఓఏలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టే సహాయక చర్యల్లో క్రమశిక్షణతో పాల్గొనాలని సూచించారు. వరదల అనంతరం గ్రామాల్లో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి కుటుంబం శుద్ధమైన తాగునీటిని వినియోగించేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ నెలలో నిర్వహించే అన్ని స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో ఆరోగ్యం, పోషణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుద్ధ్యంపై తప్పనిసరిగా చర్చించి సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు అర్హులైన ప్రజలకు సకాలంలో చేరేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని క్లస్టర్ సీసీ లు, వీ.ఓ.ఏ లు పూర్తి సహకారం అందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనోపాధి అవకాశాలను విస్తరించేందుకు డిజిటల్ ఎం.సి.పీ. ద్వారా మాత్రమే రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. సభ్యులకు అందించే రుణాలు, వారి పొదుపులు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా 'మన డబ్బులు-- మన లెక్కలు' యాప్‌పై ప్రతి సభ్యునికి సమగ్ర అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ సిబ్బందిని ఆదేశించారు. పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో వెదురుకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మండలంలో వెదురు సాగుకు ఆసక్తి ఉన్న రైతులను పెద్ద ఎత్తున గుర్తించి, వెదురు పెంపకాన్ని ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ డా. దాసరి రత్నాకర్‌తో పాటు మండల వెలుగు సిబ్బంది, క్లస్టర్ సీసీలు, గ్రామ సమాఖ్యల వీఓఏలు పాల్గొన్నారు.

# గీత కులాలకు 10% మద్యం షాపుల విధానాన్ని పునఃసమీక్షించాలి

- మత్స్యకార భరోసా, నేతన్న నేస్తం తరహాలో ప్రత్యేక సంక్షేమ పథకం అమలు చేయాలని విజ్ఞప్తి.
- శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుకు బొక్కా ప్రసాద్ వినతిపత్రం.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



గీత కులాల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపు విధానాన్ని పునఃసమీక్షించి, ప్రతి అర్హత కలిగిన గీత కుటుంబానికి ప్రత్యక్షంగా ఆర్థిక లబ్ధి చేకూరేలా ప్రత్యేక సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మాజీ టీడీపీ శెట్టి బలిజ సాధికారిత డైరెక్టర్ బొక్కా ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొక్కా ప్రసాద్ మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర సందర్భంగా గీత కులాలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం స్వాగతించదగ్గ నిర్ణయమని అన్నారు. అయితే ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల అత్యధిక గీత కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం అందడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో ఒకటి లేదా రెండు మద్యం దుకాణాలు మాత్రమే గీత కులాలకు కేటాయించబడుతున్నాయని, దీనివల్ల కేవలం కొద్ది కుటుంబాలకే లబ్ధి చేకూరుతుండగా వేలాది గీత కుటుంబాలు, నిరుద్యోగ యువతకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోందని తెలిపారు. అలాగే గీత కులాలకు కేటాయించిన దుకాణాల్లో కూడా గీత కులానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార భరోసా, నేతన్న నేస్తం వంటి సంక్షేమ పథకాల మాదిరిగా ప్రతి అర్హత కలిగిన గీత కుటుంబానికి నేరుగా ఆర్థిక సహాయం అందించే ప్రత్యేక పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే 10 శాతం మద్యం దుకాణాల విధానాన్ని పునఃసమీక్షించి, గీత కులాలకు కేటాయించే దుకాణాల్లో గీత కులానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గీత కులాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సమాజంలోని అర్హులైన ప్రతి గీత కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబును బొక్కా ప్రసాద్ వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

### బేయర్ కంపెనీ నుండి కూలి రైతులకు మరియు

# కౌలురైతులకు మన్నే రామకృష్ణ నుండి డబ్బులు వెంటనే ఇవ్వాలి

### వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు వినతి పత్రం అందజేత

**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**



బేయర్ కంపెనీ ప్రతినిధులైన మన్నే రామకృష్ణ మన్నే ప్రసాద్ వద్ద నుంచి కూలీలకు రావలసిన వెన్నుతీత కూలి పనులు పాతిక వేల రూపాయలు తక్షణం ఇప్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య డిమాండ్ చేశారు. లింగపాలెం మండలం తిమ్మక్కపాలెం గ్రామంలో బేర్ కంపెనీ విత్తనాలను రైతులకు ఇచ్చిందని వాటిని రైతులు పొలాల్లో నాటి తరువాత వెన్నుతీత పనులకు గ్రామంలో ఉన్న సుమారు 15 మంది కూలీలను బేర్ కంపెనీ ప్రతినిధులైన మన్నే రామకృష్ణ మన్నే ప్రసాదులు రోజుకు 300 చొప్పున కూలిజూ మాట్లాడుకుని వీరితో వెన్నుతీత తీయించారని తీయించిన తర్వాత కూలీ డబ్బులు ఈరోజు ఇస్తాం రేపు ఇస్తాం అని కాలయాపన చేస్తున్నారని ఈ విషయంపై చింతలపూడి అగ్రికల్చర్ ఏడి ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆఫీసు సిబ్బందికి వినతిపత్రం అందజేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య తెలిపారు తక్షణం వారికి రావలసిన కూలీ డబ్బులు పాతికవేల రూపాయలను మన్నే రామకృష్ణ మన్నే ప్రసాదుల వద్ద నుంచి ఇప్పించాలని ఆయన వ్యవసాయ అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు డి రంగనాథ్ ఏపీ రైతు సంఘం చింతలపూడి మండల అధ్యక్షులు ఎస్కే కాలేషా మాట్లాడుతూ బేయర్ కంపెనీ ప్రతినిధులైన రామకృష్ణ ప్రసాదులు రైతులకు పైలు విత్తనం ఇవ్వడం వలన ఎకరానికి ఐదు టన్నులు అవ్వాల్సిన మొక్కజొన్న ఎకరానికి అరటను అయ్యాయని దీనివలన రైతులు నష్టపోయారని. రైతులకు రావలసిన 49 లక్షల రూపాయలను ఇప్పించాలని అదేవిధంగా రైతులకు ఎరువుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు ఎరువుల షాపులో అప్పు ఇప్పించారని 49 లక్షలతో పాటు ఈ రెండు లక్షలు కలిపి 51 లక్ష రూపాయలను మన్నే రామకృష్ణ మన్నే ప్రసాద్ లా వద్ద నుంచి ఇప్పించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ ధర్నాలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు కూలీలు మాణికల వెంకటేశ్వరమ్మ మానికల లక్ష్మి రోచర్ల వెంకమ్మ ఎస్కే నాగూర్ బి బేర్ కంపెనీ బాధితుల సంఘం కన్వీనర్ ఆచంట నాగేశ్వరావు మాసిరెడ్డి సతీష్ కొల్లి శివరామకృష్ణ ఏపీ రైతు సంఘం నాయకులు తక్కిలపాటి ప్రసాద్ రావు మోర్తా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# ముడిచర్ల.బాధరాల గ్రామాలలో రీ సర్వే.



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

లింగపాలెం మండలం లో మంగళవారం బాదరాల. ముడిచెర్ల గ్రామలలో రీ సర్వే డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ గ్రామ సభ నిర్వహించటం జరిగినది ఈ సభ లో తహశీల్దార్ నజీముల్లాషా లింగపాలెం వారి డిప్యూటీ తహశీల్దార్ నాగబాబు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనీ ఉన్నారు.

# ప్రజలకు నాణ్యమైన బియ్యం... అందుబాటు ధరలో...



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

చింతలపూడి పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కేవలం 50కే సోనా మసూరి బియ్యం అందించే విక్రయ కేంద్రాన్ని చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన ఆహార ధాన్యాన్ని తక్కువ ధరలో అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సన్నబియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం..

# అందుబాటు ధరలో నాణ్యమైన బియ్యం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందుబాటు ధరలో అందించాలనే లక్ష్యంతో ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ జనరల్ స్టోర్స్ (చంద్రమౌళీశ్వరరావు దుకాణం)లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం విక్రయ కేంద్రాన్ని మండల రెవెన్యూ అధికారి పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ప్రారంభించారు. అనంతరం తొలి విక్రయాన్ని నిర్వహించి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో రూ.62 విలువ చేసే సన్నబియ్యాన్ని రూ.52కే, రూ.58 విలువ చేసే సన్నబియ్యాన్ని రూ.50కే విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ప్రజలకు ఉత్తమమైన బియ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, మడుపల్లి గోపాల్, నలజాల హరిబాబు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చలువాది వెంకటరత్నం, కిరాణా సంఘం అధ్యక్షుడు కల్లూరు ముక్తేశ్వరరావు, ఆలమూరి శోభన్‌బాబు, గునిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాజీ లేదు.. నాణ్యతలో నిర్లక్ష్యానికీ తావులేదు

### పనుల్లో లోపాలపై అధికారులకు మంత్రి నిమ్మల హెచ్చరిక..

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని, ప్రజల రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా పనిచేస్తున్నానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పాలకొల్లులో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులు, కాంట్రాక్టు సంస్థలకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి పనిని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఇమిడి సత్యనారాయణ వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి పరిసరాల్లో రూ.15 కోట్లతో సుందరీకరణ, రోడ్లు, డ్రైనేజీ, ప్రహరీ గోడ తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఖాళీ స్థలాల పూడిక కోసం ప్రాసెసింగ్ చేసిన మట్టి, నల్లమట్టి, ఎర్రమట్టిని మాత్రమే వినియోగించాలని ఆదేశించినప్పటికీ, అధికారులు, కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యంతో వ్యర్థ మట్టిని వినియోగించిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే ఆస్పత్రిని సందర్శించి పరిస్థితిని పరిశీలించి, నిర్లక్ష్యం వహించిన అధికారులను, ఏజెన్సీ ప్రతినిధులను తీవ్రంగా మందలించినట్లు తెలిపారు. ఇప్పటికే వేసిన వ్యర్థ మట్టిని పూర్తిగా తొలగించి, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశించామని చెప్పారు. ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షంపై మంత్రి విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో ఆస్పత్రి అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన వారు, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 50 పడకల ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ నూతన భవన నిర్మాణానికి రూ.12.60 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఐదేళ్లపాటు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారని, చేపట్టిన పనుల్లోనూ నాణ్యత లోపించిందని విమర్శించారు. ప్రారంభానికి ముందే భవనంలో వర్షపు నీటి లీకేజీలు, గోడల బీటలు వంటి సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం పనులను సరిదిద్దుతూ ఆస్పత్రిని ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని, అదే ప్రాంగణంలో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆస్పత్రిని ఆధునిక వైద్య సేవలకు అనువైన, ఆహ్లాదకరమైన ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం ప్రధానంగా కనిపించగా, ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పుష్కర నిధులను సమర్థవంతంగా వినియోగించి పాలకొల్లు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డి ఈ ఈ విజయ్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, జక్కంపూడి కుమార్, పొట్నూరి శ్రీనివాస్, బిరుదు కోట శేఖర్, ముప్పిరి సత్యనారాయణ, ధనాన్ని సూర్య ప్రకాష్, మల్లంపల్లి పకీర్ బాబు, పసుపులేటి రాజేష్ ఖన్నా, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి , సిహెచ్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 05 ఆగష్టు 2026


## మండల కేంద్రం నుంచి గ్రామాలకు పోవు రోడ్లు మరమ్మత్తులు చేయండి- సిపిఐ మండల కార్యదర్శి డి,పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే మెయిన్ రోడ్లన్నీ గుంతల మయమైనాయనీ కడవకల్లు నుంచి పుట్లూరుకు వచ్చే రోడ్డు పూర్తిగా గుంతల మయమై చిన్నపాటి వర్షం వచ్చిన గుంతల నిండా నీళ్లు పట్టుకుని రోడ్డు కనిపించకుండా కుంటల వలే తయారవుతున్నది, ఈ రోడ్ లో చాలామంది గుంతల లో బైకులు జారి అనేకమంది ప్రమాదాలకు గురి అయ్యి కాళ్లు చేతులు విరగడం కూడా జరిగినాయి, అలాగే చాలవేముల నుంచి పుట్లూరుకు వచ్చే రోడ్డు కూడా గుంతల మయం అయినాయి, అలాగే తక్కల్లపల్లి, గా, గూడూరు రోడ్డు కూడా గుంతల మయం అయ్యి ఆ రోడ్డుల్లో అనేకమంది రోడ్డుప్రమాదాలకు గురి అవుతున్నారు . కావున వెంటనే పుట్లూరు మండలం కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు పోవు రోడ్లన్నీ మరమ్మత్తులు చేయాలి, అలాగే మండలంలోని దళిత కాలనీలలో మౌలిక వసతులు, సైడ్ కాలవలు , వీధిలైట్లు, త్రాగు నీరు ఏర్పాటు చేయాలని అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైనది. తక్కల్లపల్లి ఎస్సీ కాలనీలో మరీ దారుణం, ఈ కాలనీ సమస్య ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లినా కూడా పరిష్కారం కాలేదు. కావున తమరు స్పందించి పై సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి, రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులు, దేవరాజు, రాజు, ఓబుల్ పతి, నారాయణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకి పాలాభిషేకం చేసిన కార్పొరేషన్, గురుకుల పాఠశాల ఉద్యోగులు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం జిల్లా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు కార్పొరేషన్, గురుకుల పాఠశాల, షెడ్యూల్లో ఉన్న వివిధ ప్రభుత్వ ఉద్యోగస్తులందరికీ 60 సం నుండీ 62 సంలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రిటైర్డ్ అవుతున్న ఉద్యోగస్తులకు రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు గొప్ప ఊరటని ఉద్యోగస్తులందరూ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అంతకుముందు కార్యాలయంలో రిటైర్డ్ అయిన 23 మంది ఉద్యోగస్తులు అందరూ కలిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మేడంకి ధన్యవాదాలు తెలుపుతూ జాయినింగ్ రిపోర్టును ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, జిల్లా మంత్రి పయ్యాల కేశవ్ కి, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరుణ మేడమ్ కి, ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఈశ్వరయ్య, రాధా రాణి గంగాధర్, జిలాన్ భాష, సత్యనారాయణ, రాజేశ్వరి, వీరస్వామి, రామ్మూర్తి, మదిలేటి, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం

**- ఆగస్టు 17 యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం**
**- జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ పిలుపు**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం యూనియన్ డెబ్బై ఏళ్లుగా పోరాడుతూ వచ్చిందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎ.పి.యు. డబ్ల్యూ.జే.) అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్ 17న యూనియన్ 70 వ ఆవిర్భావ దినోత్సవం జిల్లాలో అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆగస్ట్ 30 వ తేదీ లోపు జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని, ఆ తర్వాత జిల్లా మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో అనంతపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ ఆయూఫ్ మాట్లాడుతూ యూనియన్ సంస్థగతంగా బలోపేతం కావడానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టు సంక్షేమం హక్కుల సాధన కోసం ఏపీయూడబ్ల్యూజే 70 ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు యూనియన్ సభ్యులందరూ భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో ఐజేయూ సభ్యులు సనప రామకృష్ణ, ఐజేయు మాజీ సభ్యులు ప్రభాకర్ నాయుడు, మార్కండేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పూలశెట్టి చలపతి, జిల్లా ట్రెజరర్ చౌడప్ప, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్రనాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భూమి రెడ్డి, బాల రంగారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం జిల్లా ఎస్పీ

**ఘనంగా... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ డే వేడుకలు**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



పోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు... అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాతలు, సిబ్బందిని ఎస్పీ సన్మానించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, డిస్కవరి అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్, ఆర్ ఐ లు పవన్ కుమార్ , రాముడు, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

## అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు.**

ప్రజాభూమి, పుట్లూరు.



అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి అత్యవసర కరువు సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో అప్పులపాలైన రైతులు ఇప్పుడు పంటలు ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అనేక మండలాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, పశువులకు తాగునీరు, మేత కొరత ఏర్పడిందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక కుటుంబాల జీవనం కష్టంగా మారిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, పంట నష్టాలపై ప్రత్యేక సర్వే నిర్వహించి రైతులకు పూర్తి నష్టపరిహారం అందించాలని, పంట రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ మాఫీతో పాటు రుణమాఫీ చర్యలు చేపట్టాలని, పంటల బీమా పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ పనులను విస్తరించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని, పశువులకు మేత, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. రైతుల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసరంగా స్పందించి కరువు సహాయక చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి. రామాంజనేయులు జిల్లా కలెక్టర్ గారిని కోరారు అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ, కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ పుట్లూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి సమీప పొలాలు ఉన్నటువంటి రైతులు తమ వ్యవసాయ పొలాలకు మట్టిని తోలుకుండే విధంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం గౌరవాధ్యక్షులు బి చిన్నికృష్ణుడు యాదవ్, నాయకులు బి ఓబుల్ రెడ్డి, మారుతి, సత్తార్ రమణయ్య యాదవ్, టి వెంకట్ రాముడు, బాబు రైతులు నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టరీత్యా స్టాకింగ్ తీవ్రమైన నేరం

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ పర్సన్ డా రాయపాటి శైలజ**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





నేటి సమాజంలో స్టాకింగ్ మహిళలపై వేధింపులు నివారణ, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. శైలజ తెలిపారు. మంగళవారం ఎస్. కె.యు లోని ఇంజనీరింగ్ విభాగ సమావేశ మందిరంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళల వేధింపు పై వేధింపులు స్టాకింగ్ (మహిళల వేధింపు) సైబర్ స్టాకింగ్ నివారణ అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శైలజ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్ సుప్రజ , సీనియర్ ఏపీపీ ఎన్. సి. సంగీత, మానసిక నిపుణులు డా సురేఖ, ఉమెన్ కమీషన్ సలహా దారులు సూయాజ్, ఐ సి డి ఎస్ పి డి సాజిదా బేగం , ఎస్ కే యు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర తదితరులు అలాగే పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా పలువురు పారిశ్రామి కవేత్తలు మహిళలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ స్టాకింగ్ గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా స్టాకింగ్ అంటే ఎవరి ఇష్టానికి వ్యతిరేకంగా అయినా, వారిని నిరంతరం వెంబడించడం, గమనించడం, లేదా వారి ప్రమేయం లేకుండా వారి వ్యక్తిగత జీవితంలోకి చొరబడడానికి ప్రయత్నించడాన్ని స్టాకింగ్ అంటారని ఇది చట్టరీత్యా ఒక తీవ్రమైన నేరం అని పేర్కొన్నారు. సమాజంలో చాలా మంది యువతులు మహిళలకు స్టాకింగ్ అంటే ఏమిటి అది ఏ ఏ రూపాల్లో జరుగుతుందో తెలియక వేధింపులను భరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి పదే పదే వెంబడించడం, వద్దని చెప్పిన ఆగకుండా మెసేజ్లు, ఫోన్ కాల్స్, గిఫ్టులు, లేఖలు పంపడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బంది పెట్టడం, ఫోన్ లేదా అకౌంట్లను హ్యాక్ చేయడం నకిలీ అకౌంట్లు సృష్టించి వేధించడం వంటి చర్యలన్నీ స్టాకింగ్ కిందకే వస్తాయని వివరించారు. గతంలో ఎక్కువగా ఫిజికల్ స్టాకింగ్ ఉండేదని, ప్రస్తుతం సైబర్ స్టాకింగ్ కేసులు వేగంగా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు మొదట స్టాకింగ్ ను గుర్తించడం, ఆధారాలను భద్రపరచడం, వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం ఎంతో ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న పిటిసి ప్రిన్సిపల్ సుప్రజ ఐ పి ఎస్ వివిధ కేస్ స్టడీ లను వివరించారు. వివాహిత మహిళలు కూడా స్టాకింగ్ గురవుతున్నారని పేర్కొన్నారు. కొన్నిసార్లు ఈ వేధింపుల కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నమవడం తీవ్ర మానసిక ఒత్తిడికి గురి కావడం ఆత్మహత్యలకు కూడా దారి తీసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. న్యాయవాదులు టాకింగ్ సంబంధించిన చట్టాలు ఫిర్యాదు చేస్తే అమలయ్య విధానాన్ని సీనియర్ ఏపీపీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే డా సురేఖ సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ బాధితుల్లో ఏర్పడే మానసిక ప్రభావాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ ను కలిసి తన అనుభవాన్ని పంచుకుంటూ ట్రోమటైజ్ అయ్యానని చెప్పడం కార్యక్రమంలో అందర్నీ ఆలోచింపజేసింది. చివరిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ కార్యక్రమంలో సందేశమిస్తూ డిప్రెషన్, ఆందోళన భయం వంటి మానసిక సమస్యలకు దారి తీసే స్టాకింగ్ ను చిన్న విషయంగా తీసుకోకుండా ప్రారంభదశలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారానే ఇలాంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చునని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి అనేక కార్యక్రమాలను రూపొందించి ప్రత్యేకంగా కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టి క్షేత్రస్థాయిలో మహిళల భద్రత కోసం అవగాహన సదస్సులతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై చర్చించారు. అంతకు ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాకింగ్, సైబర్ స్టాకింగ్ నివారణ పై అవగాహన కల్పించారు.

## -జిల్లా కలెక్టర్‌ను కోరిన సిపిఎం పార్టీ

ప్రజాభూమి, పుట్లూరు.

...పూడికతీత మట్టిని రైతులు తమ పంట పొలాలకు తరలించుకునేందుకు వెంటనే అనుమతి ఇవ్వాలని సిపిఎం...



రైతులకు వేలు చేసే చర్యలకు సహకరించాల్సిన అధికారులు అనుమతులు ఇవ్వ కుండా నిరోధించడం బాధాకరమన్నారు. చెరువు పూడికతీత జరగడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వర్షాకాలంలో అధిక నీరు నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు పెరిగి, పుట్లూరు మండలంలో నీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ చర్య రైతులకు మాత్రమే కాకుండా మండల ప్రజలందరికీ ప్రయోజనకరమని తెలిపారు. అందువల్ల రైతుల సంక్షేమాన్ని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పుట్లూరు చెరువు పూడికతీత మట్టిని రైతులు తమ పంట పొలాలకు తరలించుకునేందుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని ... చేయాలని జిల్లా కలెక్టర్‌ను సిపిఎం పార్టీ తరఫున ఎస్. సూరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో భాస్కర్ రెడ్డి మరియు రటైతులు నల్లప రెడ్డి, శేషా రెడ్డి, భీమేశ్ రెడ్డి, వేంకట రాముడు, సూర్య నారాయన రటైతులు తదితరులు పాల్గొన్నారు.

సూరి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ... రైతులు సరైన దిగుబడులు, గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎరువుల ధరలు పెరగడంతో రైతులు అప్పులు చేసి ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సమయంలో చెరువు పూడికతీత మట్టిని పంట పొలాలకు తరలించడం ద్వారా భూమి సారవంతమై, పంట దిగుబడి పెరిగి రైతులకు ఎంతో వేలు జరుగుతుందని తెలిపారు. రైతులు చెరువు మట్టిని తమ పొలాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు అడ్డుకోవడం సరికాదని అన్నారు.

## హిందూపురం రోటరీ క్లబ్ కు అవార్డులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గోవాలో జరిగిన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లాల అవార్డు ప్రదానంలో హిందూపురం రోటరీ క్లబ్ కు పలు అవార్డులు దక్కాయి. హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన అంతర్జాతీయ రోటరీ క్లబ్ సంస్థ ఉత్తమ కమ్యూనిటీ సర్వీసెస్ అవార్డ్, ఉత్తమ పబ్లిక్ ఇమేజ్ అవార్డ్, ఉత్తమ ఒకేషనల్ సర్వీసెస్ అవార్డ్, ఉత్తమ క్లబ్ అవార్డ్, ఉత్తమ ఎడ్యుకేషన్ అండ్ స్టూడెంట్ అవార్డు, ఆల్ కాంట్రిబ్యూటర్స్ అవార్డులు దక్కాయి. అదే విధంగా పట్టణానికి చెందిన నంబూరి సుమంత్ కు ఉత్తమ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు దక్కింది. హిందూపురం రోటరీ క్లబ్ ఉత్తమ అవార్డులను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, దీనికి కారణమైన సహచర రోటరీ సభ్యులకు మాజీ రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్,మాజీ కార్యదర్శి శ్రీధర్ గౌడ్ లు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి తోడు తమ సేవా కార్యక్రమాలకు ఎంతగానో సహకారం అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మీడియా ప్రతినిధులకు రోటరీ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 50% రాయితీతో కందుల, రాగులు పంపిణీ

ప్రజాభూమి,సింహాద్రిపురం

సింహాద్రిపురం మండలంలోని రైతులకు 50 శాతం రాయితీతో కందులు పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి రామానుజన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్ ఆర్ జి 105, ఎల్ ఆర్ జి 133/33 రకాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. అవసరం ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి కందులు తెచ్చుకోవాలన్నారు. కందులు నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 504 రూపాయలు 50 శాతం రాయితీ పోగా రైతు చెల్లించవలసినది 252 రూపాయలు మాత్రమే అన్నారు. రాగులు నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 376 రూపాయలు 50 శాతం రాయితీ పోగా రైతు చెల్లించవలసినది 188 రూపాయలు కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ 2026 కు సంబంధించి పంట సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలి తెలిపారు. ఇప్పటికే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన రైతులు తమకు ఇన్సూరెన్స్ రావాలి అని అంటే పని సరిగా వారి పేర్లు ఈ పంటలో నమోదు అయి ఉండాలి అని ఆయన తెలిపారు.

## రిలే దీక్షలు, ర్యాలీకి అనుమతులు ఇవ్వాలని ఎస్సైకి వైకాపా వినతి

ప్రజాభూమి,పులివెందుల



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించే రిలే నిరాహార దీక్షలు, ర్యాలీకి అనుమతులు ఇవ్వాలని వైకాపా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుసూదన్ రెడ్డికి మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు, 10వ తేదీన గాంధీ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 26 నెలలు అయినా నిరుద్యోగ భృతిపై స్పష్టత లేదని, మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం మేలుకునేందుకే ఈ దీక్షలు, ర్యాలీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ఈశ్వరయ్య, జస్వంత్ రెడ్డి, నాగరాజు, శివప్రసాద్, హనీ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్లూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం జిల్లా పుట్లూరు మండలం లోని కంది కాపుల గ్రామం పుట్లూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిల్లల బరువు స్వయంగా చూసి యాప్ నందు నమోదు పరిశీలించారు. అలాగే పిల్లలతో కాసేపు ముచ్చటిస్తూ పిల్లలకు ఆట పాటలతో బడి బాగా ఉందా అని, టీచర్ బాగా చూసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి టీచర్‌తో మాట్లాడుతూ బరువు తక్కువ పిల్లలపై, ఎత్తు తక్కువ గల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి పౌష్టికాహారం అందించడం, పిల్లలు, గర్భిణి స్త్రీలలో రక్తహీనత లేకుండా ఉండేలా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చర్యలు తీసుకుని యాప్ నందు వివరాలు నమోదు చేయాలని, యాప్ లో నమోదు చేసిన వివరాలు వాస్తవికంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపిడిఓ అలివేలమ్మ పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు చరిత్రపురుషుడు, యుగపురుషుడు

## - మండలి జీవితం నేటి తరానికి ఆదర్శం

## - ఏపిసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు చరిత్రపురుషుడు, కారణజన్ముడు, యుగపురుషుడు అని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పిలుపుతో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మండలి వెంకటకృష్ణారావు అని అన్నారు. జీవితాంతం ఖద్దరు వస్త్రాలు ధరించిన నిజమైన గాంధేయవాదిగా, మంత్రి పదవిలో ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించిన నిరాడంబరుడిగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే 1977 దివిసీమ ఉప్పెన సమయంలో బాధితులకు అండగా నిలిచి, 15 వేల ఎకరాల బంజరు భూమిని పేదలకు పంపిణీ చేసి దివిసీమ గాంధీ గా పేరుపొందారని తెలిపారు. 1975లో తొలి ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించి తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యాలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మండలి వెంకట కృష్ణారావు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమని తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది.. రైతులకు అవగాహన

**- ఎల్‌నినో ప్రభావం, పంటల బీమా, ఈ-పంట నమోదుపై రైతులకు సూచనలు**

**- మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆయా గ్రామాల్లో సాగు చేసిన పంటల పరిస్థితులపై చర్చించారు. మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరి పంటలో సస్యరక్షణ చర్యలు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగు చేసే రైతులు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వినియోగించాలని సూచించారు. పీఎంఎఫ్‌బీవై కింద పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు మాత్రమేనని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల అర్హతలు, అనర్హతలపై, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు, ఈ-పంట నమోదు ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య, ఈ-పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం పంట పొలాలను సందర్శించి పంటల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ కరవు నేలపై జల కాంతులు నింపుతున్న 'బ్రహ్మం సాగర్ రిజర్వాయర్' కాలజ్ఞాని కలను నిజం చేసిన ఒక సజీవ జలదృశ్యం




ప్రజా భూమి పోరుమామిళ్ల:

ఒకప్పుడు గుక్కెడు నీటి కోసం అలమటించిన నేల నేడు కృష్ణమ్మ పరవళ్లతో పచ్చటి ప్రకృతి తివాచీలా దర్శనమిస్తోంది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పాద ధూళితో పునీతమైన బ్రహ్మంగారిమఠం సాక్షిగా రూపుదిద్దుకున్న ఈ జలనిధి, బద్వేలు మరియు మైదుకూరు నియోజకవర్గాల రైతాంగానికి కొంగు బంగారమై నిలిచింది. తెలుగుగంగ పథకంలో అంతర్భాగంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్టు వెనుక దశాబ్దాల చరిత్ర మరియు నాయకుల జల సంకల్పం ఉంది. 1983వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) కరవు రహిత సీమను కాంక్షిస్తూ 17.5 టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన భగీరథ ప్రయత్నం వల్ల కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి తరలివచ్చి, ఎండమావుల భూములను ప్రక్షాళన చేశాయి. ఈ రిజర్వాయర్ నియోజక వర్గంలోని దాదాపు 1,65,000 ఎకరాల సువిశాల ఆయకట్టుకు జీవనాడిగా మారింది. ఇందులో ఎడమ కాలువ ద్వారా 1,30,000 ఎకరాలకు, కుడి కాలువ ద్వారా 35,000 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 12 టీఎంసీల నీటి నిల్వ ఉండటంతో మొదటి విడతగా 50 వేల ఎకరాలకు పారకపు నీరు అందడమే కాకుండా, వరద కాలువల ద్వారా బద్వేలు పెద్ద చెరువుతో పాటు పలు గ్రామీణ చెరువులను నింపుతున్నారు. దీనివల్ల పొలాలకే కాక,మైదుకూరు, బద్వేలు మండలాల్లో భూగర్భ జలమట్టం విశేషంగా పెరిగి ఎండిపోయిన బావులు, బోర్లు తిరిగి జలకళతో నిండాయి. ఈ మహాత్కార్యం విజయవంతం కావడం వెనుక ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉంది. నాటి నాయకులు డి.ఎల్. రవీంద్రారెడ్డి, డి.సి. గోవింద్ రెడ్డి అందించిన సేవల నుంచి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నీటిని చివరి ఎకరా వరకు అందించేందుకు పడుతున్న శ్రమ వరకు స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు. కాలజ్ఞాని నడయాడిన నేలపై ప్రవహిస్తున్న బ్రహ్మం సాగర్ కేవలం ఒక జలాశయం మాత్రమే కాదు, రాయలసీమ రైతన్నల ఆత్మగౌరవానికి మరియు వారి సుభిక్షమైన భవిష్యత్తుకు కొండంత భరోసా.

(వ్యాసకర్త: బొల్లు రామమోహన్, పోరుమామిళ్ల)

# కడప జిల్లా పురోగతికి ఎంపీ అవినాష్ రెడ్డి కృషి

## రైల్ స్టాపింగ్, రోడ్ల అభివృద్ధిపై అధికారుల సానుకూల స్పందన



ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లా ప్రజల సౌకర్యార్థం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేపట్టిన రెండు ప్రధాన అంశాలకు అధికారుల నుండి సానుకూల స్పందన లభించింది. కమలాపురం, ముద్దనూరు రైల్వే స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ (18521/18522)నిలుపుదల ఏర్పాటు చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా స్పందించారు. ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా ఈ ప్రతిపాదనను డివిజన్ స్థాయిలో ఆమోదించి తదుపరి పరిశీలన కోసం హెడ్‌క్వార్టర్స్‌కు పంపినట్లు తెలిపారు. రైల్వే బోర్డు నిబంధనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని రైల్వే అధికారులు వెల్లడించారు. కడప – కర్నూలు జాతీయ రహదారిపై చెన్నూరు పట్టణంలో సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు, బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని, వెంటనే నిర్మాణాలు చేపట్టాలని ఎంపీ అవినాష్ రెడ్డి ఎన్ హెచ్ ఎ ఐ ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు లేఖ రాశారు.ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఛైర్మన్, ఈ అంశంపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నవజాత శిశువుకు రక్షణ కవచం తల్లిపాలే

## - ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు- ఐసీడీఎస్ సూపర్వైజర్ డా. స్వర్ణలత



ప్రజాభూమి, వేంపల్లె

నవజాత శిశువుకు తల్లిపాలే తొలి రక్షణ కవచమని ఐసీడీఎస్ సూపర్వైజర్ డా. స్వర్ణలత పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం చింతలమడుగు పల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే తొలి ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని చెప్పారు. తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు. శిశువు ఆరోగ్యం, ఎదుగుదల, మేధో వికాసానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి వాటి ప్రాధాన్యంపై అవగాహన కల్పించడమే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. అనంతరం మండలంలోని కుప్పాలపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుభద్ర ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి తల్లిదండ్రులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు అమీర్ జాను, సుధా, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజకుమారి, దిల్షాద్, వరలక్ష్మి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మై భారత్ ప్రతిజ్ఞ, చైతన్య ర్యాలీ

## - దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

## - ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అధ్యక్షతన మంగళవారం మై భారత్ అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ, చైతన్య ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, వికసిత భారత్ సాధనకు విద్యార్థులు మై భారత్ వేదిక ద్వారా జాతీయ సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ జాతీయ సేవ, ఐక్యత, సామాజిక బాధ్యతలను పాటిస్తామని మై భారత్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ దేశభక్తి, యువజన సాధికారతకు సంబంధించిన నినాదాలతో పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మై భారత్ కో-ఆర్డినేటర్ కె. రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 కో-ఆర్డినేటర్ జనార్ధన్, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కో-ఆర్డినేటర్ కుమార్‌రాజా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సాజియా బేగం, అధ్యాపకులు నాగేంద్ర, డా. సతీష్, డా. హరిత, మసూద్, వినోద్, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్రతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కి కోత మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కి కోత. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతున్నది. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ సృష్టికర్త అని. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాన్య ప్రజలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని విధంగా చేసిన మహానుభావుడని అందుకే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. ఇప్పుడు ప్రజలకు అత్యధికంగా ఉపయోగపడే 5 ప్రొసీజర్స్ ఎత్తివేసే దిశగా సర్కారు అడుగులు వేస్తున్నది. సాధారణ సిజరిన్. ప్రసవాలు. ఆస్తమాలజీ ప్రొసీజర్స్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే దానికి ఇక వీలుండదు ఆరోగ్య ఆసరా ఎత్తివేసి నా రెండు సంవత్సరాల్లో 300 కోట్ల పైగా లబ్ధిదారులకు నష్టం వాటిలినది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని చాలాచోట్ల నిలిపివేయడం జరిగింది రాష్ట్రంలో పలు జిల్లాల్లో కోవిడ్. డెంగీ. మలేరియా. టైఫాయిడ్ జ్వరాలు విజృంభించి ఇప్పటికే చాలామంది చనిపోవడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రుల్లో గత జగనన్న ప్రభుత్వంలో కావాల్సినంత మంది. స్పెషలిస్ట్ డాక్టర్లను సిబ్బందిని నియమించి. మందులను కొరత లేకుండా సరఫరా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు సరిగా లేక మందులు సరిగా సప్లై చేయక పోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు పోవడం. అప్పుల పాలు కావడం జరుగుచున్నది నేడు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. స్పెషల్ ప్లేట్లు. హెలికాప్టర్లకు. ముఖ్యమంత్రి .ఉప ముఖ్యమంత్రి. మంత్రులకు .తిరిగే దానికి కొదవలేదు కానీ సాధారణ ప్రజలకు విషయంలో కోత పెడుతున్నారు. 2014 నుండి 2019 వరకు అప్పటి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి ఖర్చుపెట్టినది 5177 వేల కోట్లు. 2019 నుండి 2024 మధ్యకాలంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి ఖర్చుపెట్టినది 13 వేల కోట్లు . కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ విఫలమైందని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని. వచ్చేస్తానికి సంస్థలు ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి ఎప్పుడు అవుతారని ప్రజలు ఎదురు చూస్తున్నారని నాగార్జున్ రెడ్డి అన్నారు.

# నవధాన్యాల సాగుతో భూసార పెంపు -పంట కోత ప్రయోగంలో వెల్లడి

ప్రజాభూమి, లింగాల

తక్కువ వర్షపాతంతో పాడిపంటలు ఎండిపోతున్న తరుణంలో నవధాన్యాల సాగు భూమిని రక్షించడమే కాకుండా పశువుల మేత కొరతను తీరుస్తుందని ప్రకృతి వ్యవసాయ నిపుణులు పేర్కొన్నారు. లింగాల మండలం మురారి చింతల గ్రామంలో మహిళా రైతు రామరోసమ్మ పొలంలో 50 రోజుల క్రితం చేపట్టిన నవధాన్యాల సాగులో మంగళవారం పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, డి ఎం ఎం టీ యామినిలత మాట్లాడుతూ. సీడ్ పెల్లెటైజేషన్ పద్ధతి ద్వారా విత్తనాలు వేయడం వల్ల వర్షాలు తక్కువైనా పంట ఏపుగా పెరిగిందని తెలిపారు. నవధాన్యాల వేర్ల ద్వారా భూమికి నత్రజని స్థిరీకరణ జరగడమే కాకుండా, ఆర్గానిక్ కార్బన్ (సేంద్రియ కర్బనం) అంది సూక్ష్మజీవులు వేగంగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. దీనివల్ల భూమి మెత్తబడి పోషకాలతో సారవంతంగా మారుతుందని చెప్పారు. ఎకరాకు 12,555 కేజీల బయోమాస్ పంట కోత ప్రయోగంలో భాగంగా 5 మీటర్ల కొలతలో పంటను కోసి చూడగా 77.500 కేజీల దిగుబడి వచ్చిందని, దీని ఆధారంగా ఎకరాకు సుమారు 12,555 కేజీల బయోమాస్ వస్తుందని అంచనా వేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక పశువులకు మేత దొరకక ఇబ్బంది పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నవధాన్యాల సాగు పద్ధతి రైతులకు ఎంతగానో మేలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామినిలత, యూనిట్ ఇన్‌చార్జ్ జయ నాయక్, ఐసీఆర్పీలు జయలక్ష్మి, శోభ, రైతులు రామరోసమ్మ, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భాకరాపేట సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలు..

## - తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సెక్టార్ పరిధిలోని మాధవరం 123వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీవిద్య మాట్లాడుతూ తల్లిపాలు తల్లి, బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరమని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు తొలి టీకాతో సమానమైన రోగనిరోధక శక్తి లభిస్తుందని తెలిపారు. ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రోజుకు 8 నుంచి 12 సార్లు బిడ్డ అవసరాన్ని బట్టి పాలివ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువులో రోగనిరోధక శక్తి, మెదడు ఎదుగుదల మెరుగుపడటంతో పాటు అనారోగ్యాలు తగ్గుతాయని, తల్లులకు త్వరగా కోలుకోవడం, బరువు తగ్గడం, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. పాలిచ్చే తల్లులు తగినంత నీరు తాగడంతో పాటు పప్పులు, ఆకుకూరలు, పాలు, పండ్లు, ధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పద్మావతి, సచివాలయ కార్యదర్శి సుజాత, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సిద్ధవటం మండలంలో దారుణం

**- కూతురిపై అనుమానంతో తల్లిని హత్య చేసినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణలు**

**- సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడి కోసం పోలీసుల గాలింపు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మూలపల్లి--మాచుపల్లి రహదారిలోని మాచుపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న వరి పొలంలో ఓబులమ్మ (50) అనే మహిళ మృతదేహం లభ్యమైన ఘటన సంచలనం రేపింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా, మృతురాలి వద్ద లభ్యమైన పర్సులోని వివరాల ఆధారంగా ఆమె వనిపెంట గ్రామానికి చెందిన ఓబులమ్మగా గుర్తించారు. మృతురాలి కుమారుడు రఘునాథ్ తెలిపిన వివరాల ప్రకారం, తన సోదరుడు బాబు సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై తల్లిని వనిపెంట నుంచి తీసుకెళ్లాడని, తన కుమార్తె హారికపై అనుమానంతో ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని ఆరోపించారు. అలాగే తన భార్యపై కూడా గతంలో హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించాడని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పలు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై డీఎస్పీ బాలస్వామిరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు హారిక, శ్రీనివాసులు విచారణ కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలను పోలీసులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎస్కేఆర్ నగర్ హరిజన వాడకు 21 విద్యుత్ స్తంభాల మంజూరు


**- 30 ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు**

**- చమర్తి జగన్మోహన్ రాజుకు గంజి సుబ్బరాయుడు కృతజ్ఞతలు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఎస్కేఆర్ నగర్ ఎస్సీ కాలనీలో గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు కృషితో 21 విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం ఎస్కేఆర్ నగర్‌లో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు టూ-ఫేజ్ విద్యుత్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీకి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఈ విద్యుత్ స్తంభాలు ఉపయోగపడనున్నాయని చెప్పారు. అలాగే పార్వతీపురం సమీపంలోని తాగునీటి బోరుకు త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్ లేక తాగునీటి సమస్య ఏర్పడిందని, కొత్తగా మంజూరైన విద్యుత్ స్తంభాలతో ఆ సమస్యకు కూడా త్వరలో పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. ఎస్కేఆర్ నగర్ ఎస్సీ కాలనీలో కొత్త తాగునీటి బోరు ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి సహకరించిన రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు ఈ సందర్భంగా సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# సింహాద్రిపురంలో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం - బీటెక్ రవి



ప్రజాభూమి పులివెందుల

సింహాద్రిపురం హరిజనవాడలోని బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అధికారులు, అంగన్వాడీ సిబ్బంది బీటెక్ రవికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, నాణ్యమైన ప్రాథమిక విద్యకు అంగన్వాడీ కేంద్రాలు కీలకమని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తోందని పేర్కొన్నారు.అనంతరం నూతన భవనంలోని సౌకర్యాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మాధవరం పీహెచ్‌సీ ఆవరణలో చెత్త పేరుకుపోవడంతో రోగుల ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చే వారికి ఈ పరిస్థితి మరిన్ని వ్యాధులు సోకే ప్రమాదాన్ని పెంచుతోందని రోగులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని వారు వైద్యశాఖ అధికారులను కోరారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మాధవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్యను వివరణ కోరగా, ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 05 ఆగష్టు 2026

# ప్రభుత్వ ఆస్తులు శిథిలమవుతున్నా... శెట్టిపల్లి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా?

### పారిశుధ్య ఆటోలు మూలనపడి తుప్పు... -పంచాయతీ కార్యాలయానికి కనీసం బోర్డు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మూడు చక్రాల రిక్షాలు, నాలుగు చక్రాల ఎలక్ట్రిక్ పారిశుధ్య ఆటోలను అందించింది. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాల్లో సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ వాహనాలు శెట్టిపల్లి గ్రామ పంచాయతీలో మాత్రం వినియోగానికి నోచుకోకుండా మూలనపడి తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులతో కొనుగోలు చేసిన ప్రభుత్వ ఆస్తులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల లక్షల రూపాయల విలువైన వాహనాలు పనికిరాని స్థితికి చేరుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్య సేవలకు ఉపయోగపడాల్సిన వాహనాలు నిర్లక్ష్యానికి గురికావడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి కనీసం పేరు తెలిపే బోర్డు కూడా సరిగా ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉండటం అధికారుల పనితీరుపై మరిన్ని ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వ కార్యాలయానికి గుర్తింపుగా ఉండాల్సిన బోర్డు లేకపోవడం వల్ల గ్రామానికి వచ్చే ప్రజలు, ఇతర శాఖల



అధికారులు కూడా కార్యాలయాన్ని గుర్తించడంలో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్వహణ వంటి ప్రాథమిక అంశాలపైనా నిర్లక్ష్యం ఎందుకు కొనసాగుతోందని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుధ్య వాహనాలను వెంటనే మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, పంచాయతీ కార్యాలయానికి తగిన బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా పంచాయతీ అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి, బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను ప్రజల ప్రయోజనాల కోసం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వర్ణముఖిని కాపాడండి... తిరుచానూరును ప్రమాదం నుంచి రక్షించండి!

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

నదీ పరీవాహక ప్రాంతంలో మట్టి, వ్యర్థాల డంపింగ్‌పై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు ప్రాంతం గుండా ప్రవహించే పవిత్రమైన స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతంలో పెద్దఎత్తున మట్టి, ఇతర వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి వేస్తున్నారనే విషయంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదీ పరీవాహక ప్రాంతాన్ని కాపాడాల్సిన సంబంధిత అధికారులు ఈ పరిస్థితిని అరికట్టడంలో తగిన చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయం



ప్రజల్లో వ్యక్తమవుతోంది.గతంలో భారీ వర్షాల సమయంలో స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహించి వంతెన సమీప ప్రాంతాలు, నివాస ప్రాంతాల్లో నష్టం సంభవించిన సంఘటనలను ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నది పరీవాహక ప్రాంతంలో మట్టి, వ్యర్థాల డంపింగ్ కొనసాగితే వరద నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి భవిష్యత్తులో తిరుచానూరు ప్రాంతానికి మరింత ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర సంబంధిత అధికారులు ఈ అంశంపై వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నదీ పరీవాహక ప్రాంతంలో జరుగుతున్న డంపింగ్ నిజానిజాలను నిర్ధారించి, నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా పనులు జరుగుతున్నట్లయితే వాటిని తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్వర్ణముఖి నది ఒక సహజ జలవనరు మాత్రమే కాదు... తిరుచానూరు ప్రజల భద్రతకు ఆధారం కూడా. దానిని సంరక్షించడం ప్రతి సంబంధిత శాఖ బాధ్యత. అధికారులు వెంటనే స్పందించి స్వర్ణముఖిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదర్శ మూర్తి మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

### మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

సమాజ సేవ, ప్రజా సంక్షేమం, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం విశేష కృషి చేసిన ఆదర్శ మూర్తి మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు పేర్కొన్నారు. మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మండలి వెంకట కృష్ణారావు ప్రజా జీవితంలో విలువలకు, సిద్ధాంతాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ముఖ్యంగా విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవ, భాషా-- సాంస్కృతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. పదవులను ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి



ఆదర్శప్రాయమన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, ప్రోత్సాహానికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించదగినదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో పనిచేసిన మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవడం ద్వారా సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం పెంపొందుతుందని ఆయన అన్నారు. మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ, ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో యశ్వంత్. స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆర్ లోకనాథం జిల్లా టూరిజం శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సమాచార శాఖ డిడి గురు స్వామి శెట్టి కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# మన తిరుపతి ప్రెస్ క్లబ్ మరో సామాజిక సేవ కార్యక్రమానికి శ్రీకారం

### పుస్తక పఠనమే విజ్ఞానానికి పునాది... తిరుపతి టౌన్ డీఎస్పీ కార్యాలయానికి రూ.10 వేల విలువైన పుస్తకాల విరాళం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలో పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహించేందుకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ మరో సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. క్లబ్ అధ్యక్షుడు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు నాయకత్వంలో, తిరుపతి టౌన్ డీఎస్పీ కార్యాలయానికి రూ.10,000 విలువైన వివిధ రకాల పుస్తకాలను మంగళవారం ఉదయం 11:30 గంటలకు విరాళంగా అందజేశారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, పుస్తక పఠనం అలవాటు క్రమంగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో డీఎస్పీ కార్యాలయానికి వచ్చే పిటిషనర్లు తమ వంతు సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా, అలాగే విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా ఈ పుస్తకాలను అందజేసినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి టౌన్ డీఎస్పీ ఎం. భక్తవత్సలం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుస్తకాలను అందజేశారు. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనా పరిధి విస్తరణకు, సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని పుస్తకాల కోసం కేటాయించాలని క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకుని విద్య, విజ్ఞానం, పఠన సంస్కృతి, ప్రజా చైతన్య కార్యక్రమాలకు



తమ సంస్థ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంస్థల్లో ఇలాంటి పుస్తక విరాళ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ తపసి మురళి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవి కుమార్, ఆఫీస్ మేనేజర్ అనిల్, మోహనచారి, యోగీశ్వర్, క్లబ్ సభ్యులు, అలాగే తిరుపతి టౌన్ డీఎస్పీ కార్యాలయ సిబ్బంది నాగరాజ్, సునీల్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై విద్యార్థులకు సమగ్ర అవగాహన

- మహిళల భద్రత, సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై విద్యార్థులకు సమగ్ర అవగాహన.
- సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు -- మహిళలు, చిన్నారుల రక్షణకు సూచనలు.
- డ్రగ్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నిబంధనలు, సోషల్ మీడియా భద్రతపై అవగాహన.
- అత్యవసర పరిస్థితుల్లో డయల్-112,1930 సైబర్ హెల్ప్‌లైన్, శక్తియాప్ వినియోగించాలని సూచన.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు, యువతలో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు శక్తి టీమ్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బి.ఎడ్. విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, శక్తి యాప్ వినియోగం, లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ నేరాలు, తెలియని లింకులు, వీడియో కాల్స్ ద్వారా జరిగే మోసాలు, సోషల్ మీడియాలో ఫోటోలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, ఉద్యోగ మోసాలు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, మహిళల అక్రమ రవాణా, మహిళలపై నేరాలు, డ్రగ్స్ దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు, ర్యాపిడో, ఆటో, బైక్ ప్రయాణాల్లో పాటించాల్సిన భద్రతా సూచనలు, మంచి స్నేహం, మంచి ప్రవర్తన, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్.బి.నగర్ రోడ్డులోని ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శక్తి టీమ్





అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సైబర్ నేరాలు, శక్తి యాప్, లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం, తెలియని లింకులు, వీడియో కాల్స్, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలు, సెల్‌ఫోన్ మరియు సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఆన్‌లైన్ గేమ్స్, మంచి అలవాట్లు, మహిళలపై నేరాలు, మహిళల అక్రమ రవాణా, అత్యవసర హెల్ప్‌లైన్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్నమయ్య పాఠశాల, కటికరంగాడి వీధిలో విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో శక్తి యాప్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా మరియు సెల్‌ఫోన్ దుర్వినియోగం, అపరిచితులతో పరిచయాల ప్రమాదాలు, టీనేజ్ ప్రేమ వ్యవహారాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, విద్య ప్రాముఖ్యత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం, మహిళలు, చిన్నారుల భద్రత, బాలలపై నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అదృశ్యం, కిడ్నాప్‌లు, డ్రగ్స్, మొబైల్ గేమ్స్ వ్యసనం, ట్రాఫిక్ నిబంధనలు, మంచి అలవాట్లు, వ్యక్తిగత భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, ఫోటోలు, బ్యాంకింగ్ సమాచారం ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112ను సంప్రదించాలని తెలిపారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని, నేరాల నివారణలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# దివంగత ప్రముఖ నాయకుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు కి ఘన నివాళులు

### ఆయన ప్రజాసేవ, సామాజిక సేవలను స్మరించుకున్న జిల్లా పోలీస్ అధికారులు.





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో దివంగత ప్రముఖ నాయకుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ మండలివెంకట కృష్ణారావు ప్రజాహితం, సామాజిక సంక్షేమం కోసం విశేష కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభావం, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సమాజాభివృద్ధి కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ మండలి వెంకట కృష్ణారావు సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

# పాడిరైతులను పారిశ్రామికవేత్తలు అయ్యే విధంగా మన కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది : -ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా పశుసంవర్ధక శాఖ వారు 2024 నుండి 2026 వరకు 88 లక్షల 50వేల రూపాయలను పాడి రైతులకు లబ్ధి చేకూర్చింది. స్వర్ణ నారావారిపల్లి పైలెట్ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా నారావరపల్లి స్కిల్ డెవలప్మెంట్ భవనంలో తిరుపతి పశు సంవర్ధక శాఖ మరియు డైరీ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు మూడుపంచాయతీలలోని పాడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాడి రైతులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది. ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోద్బలంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , ఐటీ శాఖ మంత్రి గార్ల సహాయ సహకారాలతో చంద్రగిరి నియోజకవర్గంలో స్వర్ణ నారావారిపల్లి, స్వర్ణ చంద్రగిరి త్వరలో స్వర్ణ చంద్రగిరి నియోజకవర్గ కాబోతుందన్నారు. కూటమి ప్రభుత్వం సహకారంతో సాఫ్ట్వేర్ ఉద్యోగులు కూడా పాడి పరిశ్రమ వైపు వస్తున్నారంటేనే పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో తెలుస్తుంది. స్వర్ణ చంద్రగిరిలో భాగంగా క్షీర సాగరం ,విత్తన పొట్టేలు, దూడల పెంపకం, గోకులం షెడ్లు వంటివి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాం. పశుసంవర్ధక శాఖ మరియు డైరీ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు స్థానిక పాడి రైతులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు... అనంతరం వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, పాడి రైతులు పాల్గొన్నారు.



# చిట్టత్తూరు లో నడివీధి గంగమ్మకు చల్లతో ప్రత్యేక పూజలు

### ప్రతి ఇంటి నుంచి అంబలి సమర్పించిన మహిళలు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

గ్రామాన్ని, గ్రామ ప్రజలను చల్లగా చూడాలని రామచంద్రపురం మండలం సికేపల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో గ్రామ మహిళలు మంగళవారం నడి వీధి గంగమ్మకు చల్ల పోసి ప్రత్యేక పూజలు చేశారు.సకాలంలో వర్షాలు పడాలని, పైరుపచ్చలు బాగా పండాలని, గ్రామంలో దుష్టశక్తుల ప్రభావం నివారించాలని, గ్రామంలోని ప్రజలందరినీ సుఖశాంతుల కలగాలని స్త్రీ శక్తికి ఐక్యమత్యంగా గ్రామంలోని మహిళలందరూ కలిసి గ్రామ దేవత నడివీధి గంగమ్మకు చల్ల పోసి, అంబలి సమర్పించి పూజలు చేశారు. మంగళవారం గ్రామ వీధులలో వరి గడ్డితో తాళ్లు పేడి వేప మండల చెక్కి కట్టారు.ప్రతి ఇంటి నుంచి మహిళలు అంబలి కలిపి వూరేగింపుగా గంగమ్మ వద్దకు తీసుకుని వచ్చి సమర్పించారు.అందరు తెచ్చిన అంబలిని కలబోసి,అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు.



# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన

### ఏర్పేడు మండలంలోని అంజిమేడు, సీతారాంపేట గ్రామాల్లో తొమ్మిదో రోజు ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో నిర్వహిస్తున్న “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమం తొమ్మిదో రోజు అంజిమేడు, సీతారాంపేట గ్రామాల్లో ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో ముందంజలో ఉందని అన్నారు. “తల్లికి వందనం” పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కింద అర్హతను బట్టి ప్రతి నెల రూ.4,000, రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు పింఛన్లు అందించడం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడుగు మునిరాజు యాదవ్, పార్లమెంట్ మహిళా కార్యదర్శి కృష్ణవేణి, సింగిల్ విండో చైర్మన్ మహేష్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ పేరం ధనంజయ నాయుడు, మోహన్ నాయుడు, సూరి నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, రాచేటి సుబ్రహ్మణ్యం, అలాగే టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 
బుధవారం 05 ఆగష్టు 2026

# అందరి దృష్టిని ఆకర్షించిన అద్భుత కుటీర పరిశ్రమ...

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

వరదయ్యపాలెం, సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగ, తడ మండలాల ప్రజలకు ముఖ్యంగా అక్కడి స్థానిక వ్యాపారస్తుల మరియు చిరు వ్యాపారస్తుల క్యాటరింగ్ మరియు హోటల్స్ నడిపే వారికి విజ్ఞప్తి.శ్రీకృష్ణాజి సంకల్పం... మహిళా స్వయం ఉపాధి కల్పన.. దానికి తోడ్పాటును అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. అమ్మ భగవాన్ ఏకం ఆశ్రమనికి చెందిన లోకా ఫౌండేషన్ చేయూతతో వరదయ్యపాలెం మండలం కాంబాకం లో మహిళా స్వయం ఉపాధి సంకల్పంతో విస్తరాకుల ప్లేట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి దాని ద్వారా స్థానిక మహిళలకు అద్భుత ఉపాధి అవకాశం కల్పించారు. దీనిని ప్రజలు స్థానిక వ్యాపారస్తులు, హోటల్స్ వారి సంఘాలు గమనించి వారికి తోడ్పాటు అందించి వారి వ్యాపారాభివృద్ధికి సహకరించాలని... మనవి. ప్లాస్టిక్ ప్లేట్స్ ప్లాస్టిక్ వస్తువులు వాడడం ఎంత ప్రమాదకరమో పర్యావరణానికి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే... ఇస్తరాకుల ప్లేట్స్ తయారీకి మారిన కాలానుగుణంగా అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి దాన్ని ఎలా వాడాలో ప్రత్యేకంగా హైదరాబాద్కు






తీసుకొని వెళ్లి శిక్షణ ఇప్పించారని అందులో పని చేస్తున్న అక్క చెల్లెమ్మలు తెలపడం విశేషం. మన అక్క చెల్లెమ్మలు గతంలో రైతు కూలీలుగా ఉపాధి కూలీలుగా వలస కూలీలుగా తరతరాలుగా జీవనం సాగించిన వీరి తలరాత మార్చడానికి సంకల్పించిన కృష్ణాజీ సంకల్పానికి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపడం మన సామజిక బాధ్యత. స్థానిక మండలాల నుండి వీరికి తోడ్పాటు ఎంతో అవసరం ప్రజలు తమ శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ముఖ్యంగా వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులు వీరికి చేయూతను అందించడం అత్యంత కీలకమైన అంశం. ఇతర పెద్ద పరిశ్రమలతో పోటీపడి వీరు( మన అక్క చెల్లెమ్మలు ) స్వహస్తాలతో నాణ్యతతో తయారు చేస్తుండడం కోసమెరుపు... ఒకసారి కాంభాగం గ్రామపంచాయతీలోని శ్రీ కృష్ణాపురం గ్రామంలోని ఈ కుటీర పరిశ్రమకు వెళితే గాని అవగాహన రాదు... అక్కడికి వెళ్లలేని వారు వారి ఉత్పత్తిపై నమ్మకం ఉన్నవారు వారి నాణ్యత పై భరోసా ఉన్నవారు చరవాణి(ఫోన్ )ద్వారా సంప్రదించి కొనుగోలు చేయవచ్చు... సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :- o919440847088,9100463388 ఏది ఏమైనా మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలే కాదు ఇలాంటి సంస్థలు కూడా ఆయా ప్రాంతాలలో ముందుకు వచ్చి కృషి చేస్తున్నప్పుడు స్థానికంగా వారికి మద్దతు దొరికితే ఉత్పత్తులు పెరిగితే ఉపాధి అవకాశం కూడా పెరిగినట్టే... సత్యవేడు, వరదయ్యపాలెం మండలాలలో భారీగానే పరిశ్రమలు ఉన్నాయి... అక్కడి కార్మికుల భోజన సదుపాయం కల్పించే క్యాటరింగ్ యాజమాన్యులు, స్థానిక హోటల్స్ ( భోజనశాలలు ) వారు వీరికి చేయూతనిస్తే వీరి వ్యాపారం దినదినాభివృద్ధి చెంది వీరి తలరాతలు మారుతాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో ఘనంగా ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా ఈరోజు తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రమీల దేవి గారు మరియు సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డా రామనారాయణ రెడ్డి ప్రత్యేక వక్తలుగా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా. బాలకృష్ణ నాయక్. మాట్లాడుతూ తల్లి పాలు అనేది శిశువుకు లభించే మొట్టమొదటి టీకా. జన్మించిన మొదటి అరగంటలోనే తల్లిపాలు ఇవ్వడం. ప్రతిరోజూ 8-10 సార్లు తల్లి శిశు వు కు తల్లిపాలు ఇవ్వడం, ఆ తరువాత 6 నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ప్రతి తల్లి, కుటుంబం సభ్యుల భాధ్యత. తల్లిపాలతో శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రభుత్వశీ అందించే అన్ని సౌకర్యలను వినయోగించుకొని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం "అని తెలిపారు. లిమెడికల్ సూపరింటెండెంట్



డా. ప్రమీల దేవి మాట్లాడుతూ తల్లి పాలలో శిశువుకు కావాల్సిన అన్ని పోషకాలు, ప్రతి రక్షకాలు సహజంగా ఉంటాయి. ముర్రుపాలు శ్రేష్ఠమైనవి. ప్రసవం అయిన వెంటనే చనుబాలు పిండకుండా బిడ్డకు ఇవ్వాలి. పనికి, ఉద్యోగానికి వెళ్లే తల్లులు కూడా పాలు పిండి నిల్వ చేసి శిశువుకు ఇవ్వవచ్చు. తల్లి -బిడ్డకు పాలు ఇచ్చుట వలన తల్లికి కూడా గర్భాశయశీ త్వరగా సాధారణ స్థితికి రావడంతో పాటు రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. తల్లి పాలు సహజ సిద్ధంగా లభించే అమూల్యమైన ఆహారం. దేవుడిచ్చిన వరం. బాలింతకు మంచి పోషక ఆహారంతో పాటు, తగినంత విశ్రాంతి, పరిశుభ్రత అవసరమని, వారికి అన్ని వసతులతో,తల్లి, బిడ్డ ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు సహకరించాలని తెలియ చేశార సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డా రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో చేరినప్పటి నుండి డిశ్చార్జి అయ్యేవరకు ప్రతి తల్లికి తల్లి పాలపై , శిశువుకు తల్లిపాలు పట్టించే విధానం పై సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం మా అందరి బాధ్యత. ప్రతిరోజు వైద్యులు, వివిధ స్థాయిల అధికారులు, నర్సింగ్ స్టాఫ్, కౌన్సిలర్స్, ఆరోగ్య కార్యకర్తలు అందరూ గర్భవతులు, బాలింత తల్లులకు,వారి కుటుంబ సభ్యులకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నారు. నర్సింగ్ విద్యార్థులు కూడా సమాజంలో తల్లిపాల ప్రాము ఖ్యత పై అవగాహన కల్పించే రాయబారులుగా ఉండాలి "అని సూచనలు ఇచ్చారు. లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. నిర్మలమ్మ మాట్లాడుతూ.. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లి పాలు ఇచ్చిన వెంటనే శిశువును భుజం పై వేసుకొని చిన్నగా తట్టాలని (బర్పింగ్ ), తట్టుట వలన శిశువు పాలతో పాటు గాలిని కూడా పీల్చి వుంటారు కావున గాలి బయటకు వచ్చి పాలు సులభంగా జీర్ణం అయి సుఖంగా నిద్ర పోతారని,శిశువుకు పాలు ఇచ్చినప్పుడల్లా పరిశుభ్రత పాటించాలని, శిశువుకు కావలసినప్పుడల్లా తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలలో శిశువుకు కావలసిన పోషకఆహారంతో పాటు, శక్తి, తగినశీత వేడి, సులభశీగా లభ్యమవడంతో పాటు శుచి, శుభ్రత కలిగి వుండి, శిశువు ఆరోగ్యంగా అభివృద్ధి చెందుటకు ఉపయోగం కల్గి ఉంటుందని , వ్యాధినిరోధక శక్తి తో పాటు, అంటు వ్యాధులు అలర్జీ రాకుండా శిశువును తల్లి పాలు సంరక్షణ చేస్తుందని, తల్లికి, శిశువుకు మధ్య అనుబంధం కల్గి ఉంటుందని ప్రతి ఒక్కరూ అవగాహనతో పాటు ఆచరణ ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ సూపరింటెండెంట్ అమరావతి, హెడ్ నర్స్లు, రాణి, జయకుమారి,శాంత, పబ్లిక్ హెల్త్ నర్స్ హరోహరమ్మ,, ఎం పీ హెచ్ ఈ ఓ బాలసుబ్రమణ్యశీ,స్టాఫ్ నర్స్లు , హెల్త్ సూపెర్వైసర్ లలిత, కౌన్సిలర్స్ బేబీకుమారి, పవిత్ర, స్వర్ణలత, తల్లులు కుటుంబ సభ్యులు, మోహన్ బాబు నర్సింగ్ కాలేజ్ ఫాకల్టీ, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# దళితులు గిరిజనుల స్మశాన,భూ సమస్యలను పరిష్కరించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు,డప్పు కళాకారుల సంఘం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు మండలంలోని దళితుల గిరిజనుల స్మశాన,భూ సమస్యలను పరిష్కరించాలని, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు,కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక శంఖారావం పేరుతో గత జూలై నెల 15వ తేదీ నుంచి మండలంలోని గ్రామాల్లో దళితులు గిరిజనుల సామాజిక ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడానికి వెళితే అనేక సమస్యలు బయటపడ్డాయని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా రాజకీయ నాయకులు ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తారు. కానీ ఎన్నికలు అయిన తర్వాత ఆ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయే తప్ప సమస్యలు పరిష్కారం నోచుకోవడం లేదని విమర్శించారు. ప్రతి మనిషి కూడా చివరి మజిలీ గా అంతిమ సంస్కారం ఘనంగాశ్రీ నిర్వహించుకునే సాంప్రదాయం మనకు మనకుంది. కానీ ఈరోజు ఆ సాంప్రదాయం మంట కలిసేలా మండలంలోని వెంకటరాజుల కండ్రిగ రాచపాలెం గ్రామాల్లోని స్మశానాలకు దారి లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాగే చెమ్మట్టి కండ్రిగ వెంకటాపురం సత్యవేడు పట్టణంలోని హరిజనవాడకు స్మశానాల్లో స్థలం లేకుండా కాలువల్లో చెరువుల్లో అంతిమక్రియలు జరుపుకునే దుర్బరస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.




ఇలా అనేక గ్రామాల్లో స్మశానాలు లేక, స్మశానాలకు దారి లేక, స్మశానాలు ఆక్రమణకు గురవుతున్న అధికారులు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రభుత్వ భూమి నుండి మూడు ఎకరాలు ప్రభుత్వ భూమి లేకుంటే ఒక ఎకరా ప్రైవేట్ భూమిని కొని స్మశాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలంలోని పేరడం ఆంభాకం మదనం లేడు గ్రామాల్లోని దళితులు గిరిజనుల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, అనుభవంలో ఉన్న సాగు భూములకు భూపట్టాలు ఇవ్వాలని అలాగే ఆ స్వీట్ పరిధిలోని మల్లవారిపాలెం గ్రామంలో ఎస్టి కాలనీ వాసులకు శాశ్వత ఇంటి స్థల పట్టాలు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సత్యవేడు మండలంలోని దళితులు గిరిజనుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామాల్లోని దళితులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు తదనంతరం గిరిజనులు దళితులతో కలిసి రెవిన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

# రైతు-వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాల నిర్వహణ

## ఆగస్టు 6 నుంచి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు -- ఆగస్టు 17 నుంచి రెవెన్యూ కార్యాలయాల వద్ద ఆందోళనలు.

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా శాఖల సంయుక్త సమావేశం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు అధ్యక్షతన శ్రీకాళహస్తిలోని రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు మాట్లాడుతూ, రైతులు మరియు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత స్థాయిలో ప్రజా చైతన్యం కల్పించేందుకు ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆగస్టు 17 నుంచి 28వ తేదీ వరకు పాదయాత్రలో గుర్తించిన సమస్యల ఆధారంగా రెవెన్యూ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన




సమస్యలను ప్రస్తావిస్తూ, 22-ఏ (22-ఏ ) భూ నవోదు నిబంధనల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణవే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న భూ సర్వేలను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌బుక్కు వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎల్ నినో ప్రభావం మరియు వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రత్యేక కరువు సహాయక చర్యలు, పంట నష్టపరిహారం, రుణాల పునర్వ్యవస్థీకరణ, సాగునీటి సౌకర్యాల కల్పన, ఉపాధి హామీ పనుల విస్తరణ వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ, రైతులు, వ్యవసాయ కార్మికులు మరియు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలపై విస్తృత చర్చలు నిర్వహించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 17 నుంచి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాలు మరియు ప్రజాసంఘాలు సంయుక్తంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద వినతిపత్రాలు సమర్పించి రైతులు మరియు వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు గంగారపు మునిరత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జయరామయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగమాల గురవయ్య, కర్లపూడి గోవింద రెడ్డి, రైతు నాయకులు బాలకృష్ణ, కోదూరు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రజానాట్య మండలి తిరుపతి జిల్లా అధ్యక్షురాలు చారులత, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తులసిరాజు, చిన్నయ్యతో పాటు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల జిల్లా మరియు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రానున్న ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రెండేళ్ల నమ్మకం - అబివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్

ప్రజాభూమి ప్రతినిధి ఐరాల



పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం మొరంపల్లి పంచాయతీలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం - అబివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు పాల్గొన్న డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు కుటామి ప్రభుత్వం రెండు సంవత్సరాలు చెసినా అభివృద్ధి నీ ప్రజాలకి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు, నాయకులు గిరిధర్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి, దీలీప్ రెడ్డి, లోకనాధ రెడ్డి, సుబ్రహ్మణ్యం,మురళి, నిరంజన్, హరి రెడ్డి,ఆకాష్,రజక మరియు గ్రామస్థులు పాల్గోనారు

# సత్యవేడలో పట్ట పగలు మట్టి జాతర

## మళ్లీ మొదలైన మట్టి రవాణా ....

ప్రజా భూమి ప్రతినిధి -సత్యవేడు



సత్యవేడులో అక్రమ మట్టి రవాణ మళ్లీ మొదలైంది... సత్యవేడు ఊతుకోట మార్గంలోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో కొందరు మట్టి మాఫియా పట్టపగలు బరితెగించి మట్టిని తవ్వి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం మట్టి తవ్వకాలు చేపడుతున్న ఈ భూములకు అత్యంత సమీపంలో ఫారెస్ట్ భూములు కూడా ఉండడంతో ఆ భూముల్లో కూడా మట్టి తవ్వకాలు చేపట్టి దర్జాగా తరలిస్తున్నారని సమాచారం. మంగళవారం ఉదయం నుంచి విచ్చలవిడిగా మట్టి రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టినా కూడా ఫలితం లేదని అక్కడ ప్రజలు వాపోతున్నారు. నిరంతరాయంగా మట్టి గ్రావెల్ అక్రమ రవాణా సాగుతున్నప్పటికీ ఇటువైపు కన్నెత్తి చూడని అధికారులు రాజకీయ అండదండలతోనే విచ్చలవిడిగా మట్టి తరలిపోతున్నాదని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నటువంటి వారిని ఎంతటి వారైనా సమగ్ర దర్యాప్తు నిర్వహించి గ్రావెల్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలియజేశారు.

# డీఎస్సీ-2025 అక్రమాలపై ఆధారాలు బయటపెట్టాం: భూమన అభినయ్

ప్రజా భూమి ప్రతినిధి -తిరుపతి



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తిరుపతి నియోజకవర్గ సమావేశంలో సమన్వయకర్త భూమన అభినయ్ మాట్లాడుతూ, డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వాటికి సంబంధించిన ఆధారాలను తమ వద్ద ఉన్నాయని తెలిపారు.డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేసిన 382 పోస్టుల్లో మెరిట్‌ను పక్కనపెట్టి, కొందరు నకిలీ క్రీడా ధ్రువపత్రాల ఆధారంగా ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలకు నిరసనగా



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 9 వరకు నిరవధిక నిరాహార దీక్షలు, ఆగస్టు 10న భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యమంలో యువత, విద్యార్థులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి ఇదే మా పార్టీ సిద్ధాంతం

## -అమాసరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశానుసారం క్లస్టర్--9 ఇంచార్జి అమాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నేడు "డోర్ టు డోర్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి గ్రామ జనరల్ సెక్రెటరీ సిసింద్రీ రెడ్డి పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "2 ఏళ్ల పాలనపై నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా, సత్యవేడు మండల క్లస్టర్--9 ఇంచార్జి అమాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బూతు నంబర్ 248 కొత్తమారికుప్పం పంచాయతీ దేగవారి కండ్రిగలో ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి గడపను తట్టి, ప్రజలను నేరుగా కలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా క్లస్టర్--9 ఇంచార్జి అమాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పరంగా జరుగుతున్న కార్యక్రమాలకు "ప్రజలే కేంద్రబిందువుగా అభివృద్ధి--సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రజలతో మమేకం కావడం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడం తెలుగుదేశం పార్టీకి ఎప్పటి నుంచో ఉన్న ప్రత్యేకత. ప్రతి ఇంటి గడపకు అభివృద్ధి, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమాన్ని చేరవేస్తూ... అభివృద్ధి బాటలో సత్యవేడును ముందుకు తీసుకెళ్తూ... ఇంటింటికీ తెలుగుదేశం -- ప్రజల గుండెల్లో తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, కె. శ్యాంప్రసాద్ రెడ్డి, పి. రాజశేఖర్ రెడ్డి, గోవిందస్వామి, నారాయణ,చంగయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వెండ్లురుపాడులో యువకుడిపై కత్తితో దాడి

## తీవ్ర గాయాలతో చెన్నై ఆసుపత్రికి తరలింపు.. కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి తడ



తడ మండలం వెండ్లురుపాడులో సోమవారం రాత్రి జరిగిన కత్తి దాడి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన పాలా పవన్ (27)పై అదే గ్రామానికి చెందిన బూరగ వెంకటేశ్వర్లు కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం, సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో నిందితుడు పవన్‌పై విచక్షణారహితంగా కత్తితో దాడి చేయగా, అతడి గొంతు, వీపు, పొట్టతో పాటు చేతి వేళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలగా, ఘటనను గమనించిన గ్రామస్థులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు పవన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని గుర్తించి, మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని ప్రత్యేక ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తడ పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి గల కారణాలపై విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో వెండ్లురుపాడు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాభూమి



## డీఎస్సీ బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. డాక్టర్ ఎం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

డీఎస్సీ 2025 నియామకాల్లో అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసింది.అందులో భాగంగా తవణం పల్లి స్థానిక నారాయణాద్రి కళ్యాణ మండపం నందు నిర్వహించిన ఏపీ సమావేశాన్ని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం మరియు నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించిన పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఎం సునీల్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు తొలి సంతకం మెగా డీఎస్సీ (వీవస్త్రు ఞాజ) అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు హడావుడి చేశారు. కానీ చివరికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అంగట్లో సరుకుల్లా పోస్టులను పంచిపెట్టారు.కానీ నాడు జగన్ అన్న సచివాలయ వ్యవస్థలో ఒక తప్పు కూడా రాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చేశారు.మరీ ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో పోస్టులను లక్షల్లో అమ్ముకున్నారు.

## ఇంటింటికి టీడీపీ ప్రచారం లో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

,గత 5 రోజులు గా జరుగుతున్న ఇంటింటింటికి టీడీపీ ప్రచారం లో ఎస్. ఆర్. ఎ. టాకీస్ వెనుక వైపు వీధి లో మరియు బి. సి. కాలనీ 20 వ సచివాలయం వద్ద సిమెంట్ రోడ్ లు కావాలిని అక్కడ స్థానిక ప్రజలు టీడీపీ అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్ కి తెలియచేయగా, ఆయన ఈ విషయం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ దృష్టి కి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే మునిసిపల్ కమీషనర్ చెప్పి ఎస్టిమేషన్ వేసి ఆ రెండు రోడ్ లు వేయమని ఆదేశించడం జరిగింది. నేడు మునిసిపల్ సిబ్బంది వచ్చి ఆ రెండు రోడ్ లు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ అధికార ప్రతినిధి ఎం. డి. అబ్దుల్ రహీమ్, టీడీపీ స్థానిక నాయకులు పరమేశ్వర గౌడ్,ఉమామహేశ్వరరావు మోహన్,మునిసిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ఐ సీ డి ఎస్ ప్రాజెక్ట్ అశోక్ నగర్ సెక్టార్ లోని అరుంధతిపాలెం 1,2,మత్తమ్మ గుడి,గవాలపాలెం,మాయాబజార్, అంగన్వాడీ,కేంద్రాలలో సీ. డి.పి.ఒ.షేక్. మెహబూబి మేడం ఆదేశాల మేరకు సూపర్వైజర్వై జర్ సుజన తల్లీ పాలు వారోత్స వాలు కార్యక్రమం లో సీ డి పి ఒ మేడం , సూపర్ వై జర్ తల్లీ పాలు ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, తల్లీ పాలు వలన కలిగే ప్రయోజనాలు,అదే విధంగా పుట్టిన ఒక గంట లోపు తల్లీ పాలను,ప్రారంభించాలి, 6 నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డ కు ఇవ్వాలి, చక్కర నీళ్లు గాని, ఫార్ములా పాలు గానీ, పండ్ల రసాలు గానీ, లేదా ఏ ఇతర పదార్థాలు గాని ఇవ్వకూడదు తల్లీ పాలు మాత్రమే బిడ్డ కు వ్యాధి నిరోధక మొదటి టీకా. తల్లీ ఉద్యోగానికి వెళ్ళిన తల్లీ పాలు ఇవ్వచ్చు, తల్లీ పాలను శుభ్రమైన మూత ఉన్న పాత్ర లో నిల్వ చేసి వాటిని ఫ్రిజ్ లో ఉంచి 24 గంటల్లో ఉపయోగించవచ్చు అంతే కాకుండా 6నెలల నుండి బిడ్డ కు 2 సం"ల వరకు తల్లీ పాలు తో పాటు అదనపు ఆహారం కూడా ఇవ్వాలి.అని తల్లులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ లు, కుమారి,మస్తానమ్మ,మహేశ్వరి, విజయ, సాలీ రత్నం,ఆయాలు,పాల్గొన్నారు.

## ముర్రుపాలే శిశువుకు తొలి టీకా -- తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ





ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లికి వచ్చే చిక్కటి ముర్రుపాలను తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని సూచించారు. ముర్రుపాలలో అధిక పోషక విలువలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉండటంతో దీనిని శిశువుకు తొలి టీకాగా భావిస్తారని తెలిపారు. జననం నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ద్రవాలు లేదా ఆహారం అవసరం లేదని వివరించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని, రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని చెప్పారు. తల్లిపాలు శిశువుకు పోషకాహారం అందించడమే కాకుండా, అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని, రక్తహీనత నివారణకు కూడా దోహదపడతాయని తెలిపారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి--బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పాలిచ్చే తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, తల్లి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని వివరించారు. గ్రామ గ్రామాన గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి ప్రతి శిశువుకు ముర్రుపాలు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం తల్లిపాల ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించి, అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు

- ఫీజు రీయంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు చెల్లించండి.
- జగనన్న ప్రజలకు మంచి చేశారే తప్ప మోసం చేయలేదు.



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

డీఎస్సీ 2025 నియామకాల్లో అక్రమాలపై శ్రీకాళహస్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసింది.అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఏపీ జనరల్ సమావేశాన్ని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె. కాటంరెడ్డి పవిత్ర రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ (మెగా డి ఎస్ సి) అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు హడావుడి చేశారు. కానీ చివరికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అంగట్లో సరుకుల్లా పోస్టులను పంచిపెట్టారు. కానీ నాడు జగన్ అన్న సచివాలయ వ్యవస్థలో ఒక తప్పు కూడా రాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చేశారు. మరీ ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో పోస్టులను లక్షల్లో అమ్ముకున్నారు. ఇంటర్ కూడా పాస్ అవ్వని వారిని నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల్లో కూర్చోబెట్టారు.దీనిపై సిబిఐ (సిబిఐ ) తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాము. డీఎస్సీ అక్రమాలపై నిగ్గు తేల్చే వరకు వదిలే ప్రసక్తి లేదు... దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి. అలాగే చదువుకుని ఉద్యోగాలు లేకుండా ఉన్న వారికి నిరుద్యోగ భృతి 3,000 ఇస్తామని 2024 ఎన్నికలప్పుడు హామీ ఇచ్చారు, కానీ ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గతంలో 2014లో నిరుద్యోగ భృతి 2,000 ఇస్తామని చెప్పి 2019 ఎన్నికల సమయంలో తూతా మంత్రంగా ఇచ్చారు.నేడు మన రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు,వారికి ఎప్పుడు ఇస్తారు 3,000 నిరుద్యోగ భృతి అలాగే ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన అందక రాష్ట్రంలో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఆ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు అని విద్యార్థుల తరఫున గట్టిగా అడుగుతున్నాను. అలాగే ప్రతి ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చారు, కానీ ఈరోజుకి ఆ హామీ ఏమైందో తెలియడం లేదు.?అలాగే ఇది మరీ ఎంత దారుణం అంటే... భోగాపురం ఎయిర్పోర్ట్ మన జగన్ అన్న హయాంలో 86% పూర్తి చేసుకున్న ఎయిర్పోర్ట్ పనులు, మేము మిగిలిన 14% పనులు పూర్తి చేసి అంతా మేమే చేశామని సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నారు టీడీపీ. మీరు ఎంత ప్రజలను మభ్యపెట్టాలని చూసినా వాళ్లందరికీ నిజం తెలుసు, మోదీ గారికి కూడా నిజం తెలుసు అది జగన్ అన్న కట్టించారని. మా కర్మ అనాలా,మా దరిద్రం అనాలా తెలియదు కానీ జగన్ అన్న చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవడంలో మేము విఫలమయ్యాము.మంచి చేస్తే చాలు అనుకున్నాం కానీ ప్రచారం చేసుకోవడం మాకు రాలేదు. కానీ తెలుగుదేశం పార్టీ వాళ్లు అందులో 1స్ట్ ర్యాంక్! ఏ మంచి చేయకపోయినా ఏదో మంచి చేసేస్తున్నట్లు భలే ప్రచారం చేసుకుంటున్నారు. అసలు మంచే చేయని టీడీపీ వాళ్లు అంత పబ్లిసిటీ చేసుకుంటే, ప్రతి నిమిషం ప్రజల సంక్షేమం కోసం కష్టపడిన జగన్ అన్న పబ్లిసిటీ కాదు ప్రజలకే మంచి జరగడం ముఖ్యం అని నమ్మారు. జగన్ అన్న అధికారంలోకి వచ్చిన 5 ఏళ్లలో 2 ఏళ్లు కోవిడ్ వల్ల పోయింది, మిగిలిన 3 ఏళ్లలో సాధ్యమైనంత మంచే చేశాం తప్ప ప్రజలను మోసం చేయలేదు. కానీ ప్రజల్లో టీడీపీ పై పూర్తి వ్యతిరేకత వచ్చేసింది, అది మీ అందరికీ కూడా తెలుసు. నాడు జగన్ అన్న ప్రతి నెల ఏదో ఒక పథకం ద్వారా జనాలకు నేరుగా సంక్షేమాన్ని అందించారు. కానీ నేడు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. ఇక డెవలప్మెంట్ అంటారా... టీడీపీ వాళ్లకు తెలిసిన డెవలప్మెంట్ ఒక్కటే, అమరావతి. ఎందుకంటే అక్కడ రైతులను బెదిరించి భూములు లాక్కున్నారు. దాన్నే రాజధానిగా పెట్టేస్తే ఆ భూములకు కోట్లలో రేట్లు వస్తాయి, ఇదీ వాళ్ల అసలు డెవలప్మెంట్.మీకు ఒక నిజం చెప్తా వినండి... రాజధాని రైతులు కూడా టీడీపీ పై ఫుల్ యాంటీగా ఉన్నారు. జగన్ అన్న చెప్పినట్లు మావిగన్ వీస్ అమరావతి" లో మన "మావిగన్ " ఏ 2029 ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో ఎవరూ ఊహించని విధంగా గెలవబోతోంది. నెక్స్ట్ ఇయర్ జగన్ అన్న పాదయాత్ర మొదలుకాగానే రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ గాలి ఎలా ఉంటుందో మీరే చూస్తారు. ఫైనల్గా... మనం కష్టాల్లో ఉన్నప్పుడు మనకి తోడుగా ఉన్నవాళ్లే రేపు మంచి స్థాయిలో ఉంటారు. కష్టాల్లో మాకు తోడుగా ఉంటున్న మీ అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బర్రి సుదర్శన రెడ్డి, రేణిగుంట మండల జడ్పీటీసీ సంధ్య, ఏర్పేడు మండల ఇనాచార్జి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కునాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కొగిలి సుబ్రమణ్యం,రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, రేణిగుంట పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, నగేష్, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మున్నా రాయల్, బులెట్ జయశ్యాం, శ్రీవారి సురేష్, బంగారు దిలీప్, బత్తి శెట్టి, కందాటి మోహన ప్రియ, నాగార్జున రెడ్డి, ఉత్తరాజి శరవణ, పఠాన్ ఫరీద్, మావిళ్ళపల్లి వెంకటేశ్వరులు నాయుడు, సురేంద్ర యాదవ్, చెలికం నాగరాజు రెడ్డి, ఏర్పేడు శివ, రంగినేని చెంచయ్య నాయుడు, పసల కృష్ణయ్య, పులి రామచంద్ర, లాలపేట మల్లికార్జున మొదలియర్, చేముంది జయకృష్ణ రెడ్డి, రఘు నాయుడు, గంగి రెడ్డి, నిడిగింటి మధుమోహహన్ రెడ్డి, సంగటి రాధాకృష్ణ రెడ్డి , మోదిబోయిన రాజా, వయ్యాల మనోహర్ రెడ్డి, శివ జగ్గరాజుపల్లి, డి వి రమణ, రామచంద్రా రెడ్డి, వెంకట సుబ్బయ్య , కామి వేంకటేశ్వరులు, గురవయ్య, సి ఆర్ టి ప్రసాద్, రామచంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివశంకర్, జయకృష్ణ రెడ్డి, ప్రసాద్ యాదవ్, రవి నలుగురి, కృష్ణయ్య, శివ అక్కుర్తి, రెడ్డివారి గురువా రెడ్డి, కంచి గురవయ్య, ఈశ్వరయ్య, శంకర్ రెడ్డి, నారాయణ రామచంద్రయ్య, ప్రకాశం పంతులు పెరుమాళ్ చౌదరి, రాజా రెడ్డి, వేణు, బాలి రెడ్డి, మునిరత్నం రెడ్డి, పసల సుమతి, సాగిరి బీ, షర్మిల ఠాగూర్,ఆశ కిరణ్, రాజ్ ప్రకాష్, నెలవల ప్రసాద్, కరీముల్లా, మణికంఠ, సునీత సింగ్, మాధవి, భారతమ్మ, హిమ బిందు, మునికృష్ణ రెడ్డి, గణేష్, గిరి రెడ్డి,మని భాస్కర్ రెడ్డి, తిరుపాల్, అసలాం, ఫజల్, బిల్లు మునికృష్ణ యాదవ్, గఫూర్, మెహబూబ్ బాషా, షరీఫ్ రామచంద్ర పురం ఆరిఫ్, చెంగల్ రాయులు, పసల యుగంధర్, వేదాం బాల, కళ్ళతురు దినేష్ రెడ్డి, కందాటి వినీత్ రెడ్డి, చంద్రబాబు యాదవ్, దివ్య కాంత్, వాహిద్, సూర్య, శివ రాయల్స్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వెరిటాస్

### -విద్యార్థులు మూడేళ్ల శ్రమకు ఫలితం దక్కింది - వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ శేషారెడ్డి



రోజా భూమి ప్రతినిధి,తిరుపతి

తమ విద్యార్థులను దేశానికి సేవ చేసే ఉత్తమ సైనికులుగా అందించాలనే లక్ష్యంతో ప్రణాళిక అబద్ధంగా విద్యతోపాటుగా క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నామని, దీని ఫలితమే ఇటీవల సీబీఎస్ఈ క్లస్టర్ కబడ్డీ పోటీలలో బంగారు పతకాలను సాధించడమని వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ బి.శేషారెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సీబీఎస్ఈ క్లస్టర్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ పోటీలకు 164 పాఠశాలల నుండి 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇంతటి క్లిష్టతరమైన పోటీల్లో వెరీ టార్గర్ సైనిక్ స్కూల్ నుండి 5 జట్లలో 60 మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి అత్యుత్తమ ఫలితాలను సాధించారన్నారు. అండర్ 14 బాలురులో స్వర్ణ పతకం, అండర్ 19 బాలురులో స్వర్ణ పతకం, అండర్ 17 బాలికల్లో స్వర్ణ పతకం, అండర్ 14 బాలురు, బాలికలు రజత పతకాలను సాధించి జాతీయ స్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుండి పాల్గొనే గొప్ప అవకాశమును మా పాఠశాల విద్యార్థులు సాధించడంతో గర్వకారణంగా ఉందన్నారు. సెప్టెంబర్ నెలలో ఉత్తర ప్రదేశ్ లో జరిగే జాతీయ పోటీల్లో కూడా మా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, తిరుపతి జిల్లాకు పేరు తెచ్చేలా ఉత్తమ క్రీడా తర్ఫీదును అందిస్తున్నామన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి తగిన తోడ్పాటు అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ చక్రవర్తి, కోచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పాదయాత్రల గోడపత్రికలు ఆవిష్కరణ

### ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఈ నెల 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పాదయాత్రకు రాష్ట్ర సమితి పిలుపునిచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. గూడూరు పట్టణంలోని కటకరాజా వీధిలో ఉన్న సీపీఐ కార్యాలయం ఎదుట పాదయాత్రల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుంచి పాదయాత్రలు చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, పట్టణ కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ గూడూరులో అందరి సమన్వయంతో పాదయాత్రలను విజయవంతం చేస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామన్నారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు (సీపీఎల్), భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి నందవరం శ్రీనివాసమూర్తి, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, అన్వేష్, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య, ఎన్సీకేఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ గౌస్ భాయ్, ఏరియా ఆస్పత్రి హెల్పర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ప్రజా నాట్య మండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 5 న రాష్ట్రవ్యాప్తంగా కళాశాల బంద్. గోడ పత్రికలు విడుదల చేసిన ఏబీవీపీ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆగస్టు 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ గూడూరు శాఖ కార్యకర్తలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి శివ చరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కొరకు అన్ని కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని తెలియజేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 6,800 కోట్ల ఫీ రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యా మాఫియాను అరికట్టాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఇలా పలు రకాల డిమాండ్లతో రేపు రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ బంద్ లో విద్యార్థులందరూ వేలాదిగా పాల్గొని ప్రభుత్వానికి మన డిమాండ్లను తెలియజేసే సమస్యలు పరిష్కరించే విధంగా జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బంద్ కు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామంత్, విగ్నేష్ మరియు హేమంత్ పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేల్ కుమార్ వాట్సాప్ ఫిర్యాదు తో పరిష్కారమైన ట్రాన్స్ఫార్మర్ సమస్య

### స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది కి ధన్యవాదాలు





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణం ఎగువ వీరారెడ్డి పల్లి 28 వ వార్డు నందు పాత గీత జస్ ఫ్యాక్టరీ పక్కన ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్ల కంచెలు బాగా పెరిగిపోయి భయానకం గా ఉన్న పరిస్థితి వలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితి ని స్థానిక టీడీపీ నాయకులు అన్నంగి సుధాకర్ యాదవ్, నూనె వాసు యాదవ్ లు 28 వార్డ్ మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ దృష్టి కి తీసుకు రాగానే స్పందించిన ఆయన వెంటనే విద్యుత్ శాఖ వాట్సాప్ ఫిర్యాదుల నెంబర్ కు కంప్లైంట్ చేసి విద్యుత్ శాఖ ఏ. ఇ తో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ సమస్య చెప్పడం జరిగింది. వెంటనే ఏ. ఇ. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ల కంచెలను తొలగింప చేశారు. ఈ సందర్భం గా అక్కడి స్థానిక ప్రజలు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ సమస్య ను చెప్పగానే స్పందించిన మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేల్ కుమార్ కి, విద్యుత్ శాఖ ఏ. ఇ. కి, స్థానిక టీడీపీ నేతలు వాసు యాదవ్ కి, సుధాకర్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియచేసారు.

## ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి తమ పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రోటరీ మాజీ అధ్యక్షులు ఎన్.బాలకృష్ణం రాజు తెలియజేశారు. నెలటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతల సాయంతో స్పోర్ట్స్ మరియు గేమ్స్ మెటీరియల్ ను అందజేశారు. గూడూరు రూరల్ మండలం నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మీనిగల నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి భర్త మీనిగల శ్రీనివాసులు దాతృత్వంతో పాఠశాలకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ మెటీరియల్ను రోటరీ క్లబ్బు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ మాజీ అధ్యక్షులు ఎన్.బాలకృష్ణం రాజు మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి తమ పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పేద విద్యార్థులకు చేయూత అందించేందుకు రోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కె.నాగ సునీల్,పి.డి.జి మునిగిరీష్, సీనియర్ రోటేరియన్ దశరధరామిరెడ్డి, ఎస్వీ నాగేంద్ర ప్రసాద్, పివి కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, వెంకటసురేష్ బాబు, పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ రాంప్రసాద్, జగదీష్ నాయుడు, మనోహర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్లో మంగళవారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఉ పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు--2026లో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును అందుకుంది. ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని భారతదేశంలోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు.విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడుమాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈగౌరవాన్నిమాకుదోహదపడిన భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నా మన్నారు. సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. "సమ్మిళిత భారత నిర్మాణంలో బాధ్యతాయుత వ్యాపారాల పాత్ర" అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో వికసిత్ భారత్--2047 మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు విశేష కృషి చేస్తున్న సంస్థలను సత్కరించారు.

# రేణిగుంట గిరిజన పాఠశాలలో "ఒకే ఒక్కడు వంట మాస్టర్. విద్యార్థులే సహాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
గిరిజన పాఠశాలలో వంట అసిస్టెంట్లు, క్లీనింగ్ పోస్టులు నియమించాలి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం డిమాండ్ చేశారు. రేణిగుంట మండలంలోని విమానాశ్రయం వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్సి పాఠశాల నందు ఖాళీగా ఉన్న వంట మాస్టర్ పోస్టుబిఒక్కరు, వంట మాస్టర్ అసిస్టెంట్ పోస్టులుబిముగ్గురు, క్లీనింగ్ వర్క్ మహిళా పోస్టులుబి ఇద్దరిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నియమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి హరినాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మధ్యాహ్నం 1 గంటకు "సామాజిక శంఖారావం సర్వే" లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కె. ఈశ్వరమ్మ పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 350 మంది విద్యార్థులు ఉంటే స్నానం, బాత్రూం, టాయిలెట్స్ కలిపి మొత్తం 30 మాత్రమే కొత్త బిల్డింగ్ లో ఉన్నాయని అది కూడా అపరిశుభ్రతబి దుర్వాసన కలిగి ఉన్నాయని గిరిజన పిల్లలకు అంటురోగాలు గజ్జి, తామర వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూం క్లీనింగ్ రోజులో మూడు పూటలా శుభ్రత చేయాలని ఖాళీగా ఉన్న మహిళల పోస్టులు ఇద్దరిని నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో ఐదు మంది వంటశాలలో పనిచేసే ఉద్యోగులు ఉంటే ఇప్పుడు ఆ "ఒకే ఒక్కడు వంట మాస్టర్" ఆయనకు విద్యార్థులే కూరగాయలు తరిగే నుండి నీళ్లు, మజ్జిగ, కోడిగుడ్లు, బస్తాలు మోసే వరకు సహాయకులు మూడు పూట్ల "శ్రమదానంబి కార్యకర్తలు" గా వంటశాలలో పనిచేసే దృశ్యాలు గిరిజన సంఘం, ఐద్వా నేతలు కంటపడింది. వెంటనే తమ ఫోన్ కెమెరా ద్వారా ఈ దృశ్యాలను చిత్రీకరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గారు జులై 29న ఇదే రేణిగుంట గిరిజన సంక్షేమ రెసిడెన్సి పాఠశాలల నందు అకస్మాత్తుగా పర్యటించినప్పటికీ ఈ దృశ్యాలు ఆయనకు కనపడలేదు అంటే ఆశ్చర్యం కలిగిస్తున్నది. వంట మాస్టర్ కు సహాయకులుగా ఖాళీగా ఉన్న మూడు అసిస్టెంట్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని, టాయిలెట్స్ క్లీనింగ్, వంటశాలబి భోజనశాల క్లీనింగ్ చేసే ఉద్యోగం పోస్టు భర్తీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి జిల్లా కలెక్టర్ తక్షణమే తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# డీఎస్సీ అక్రమాలపై దర్యాప్తు జరపాలి

- లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి
- 6, 7, 8 తేదీల్లో రిలే దీక్షలు..
- 9న భారీ ర్యాలీ
- రౌండ్ టేబుల్ సమావేశంలో వైసీపీ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్రంలో నిర్వహించిన 2025 మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వైసీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీ కోసం ఏళ్ల తరబడి శ్రమించిన లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడిందని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శివశంకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలు,నిరుద్యోగులకు జరిగిన అన్యాయం అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు, డీఎస్సీ అభ్యర్థులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు హాజరై డీఎస్సీ నియామక ప్రక్రియలో తలెత్తిన వివాదాలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, మెగా డీఎస్సీని నిరుద్యోగులకు వరంగా ప్రకటించిన ప్రభుత్వం చివరకు అనుమానాలు, వివాదాలు, అభ్యంతరాలతో నింపిందన్నారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన, అనంతరం తీసుకున్న నిర్ణయాలు అన్నీ అనేక సందేహాలకు తావిచ్చాయని విమర్శించారు. డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అక్రమాలకు సంబంధించి తన వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని, ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వతంత్ర దర్యాప్తు జరిపిస్తే అన్ని ఆధారాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. డీఎస్సీ పరీక్షలు పూర్తయిన అనంతరం ప్రభుత్వం జీవో నెం.58 ద్వారా కొత్త నిబంధనలను తీసుకురావడం, అనంతరం జీవో నెం.47 ద్వారా వాటిని రద్దు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఒకసారి తీసుకొచ్చిన నిర్ణయాలను కొద్ది రోజుల్లోనే మార్చడం ప్రభుత్వ వైఫల్యానికి, నియామక ప్రక్రియలో నెలకొన్న గందరగోళానికి నిదర్శనమని ఆరోపించారు. పారదర్శకతతో ఉద్యోగాలు భర్తీ చేయాల్సిన ప్రభుత్వం నిరుద్యోగులలో అనుమానాలు పెంచేలా వ్యవహరించిందన్నారు. వేలాది మంది అభ్యర్థులు ఏళ్ల తరబడి కష్టపడి పరీక్షలకు సిద్ధమై, ఉద్యోగాలపై ఆశలు పెట్టుకుంటే ప్రభుత్వం వారి భవిష్యత్తును సందిగ్ధంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6, 7, 8 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 9వ తేదీన హిందూపురం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు దీపికా వేణురెడ్డి ప్రకటించారు. డీఎస్సీ అక్రమాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకువచ్చేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. నీట్ పేపర్ లీక్ ఘటనపై కాక్రోచ్ పార్టీ ఢిల్లీ ఉద్యమ తరహాలోనే రాష్ట్రంలో కూడా డీఎస్సీ అక్రమాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాన్ని విరమించబోమని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలు జరిగినట్లు తేలితే, ఆ ప్రక్రియ ద్వారా జరిగిన నియామకాలను రద్దు చేసి పూర్తి పారదర్శకతతో మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిజమైన ప్రతిభ ఆధారంగా ప్రతి అర్హ నిరుద్యోగికి ఉద్యోగం లభించే వరకు తమ పార్టీ నిరుద్యోగుల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.

నిరుద్యోగుల సమస్యలను అణచివేయొద్దు
రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో పేద, గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న సంఘాలపై కేసులు నమోదు చేయడం, ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రశ్నించే నిరుద్యోగుల గొంతు నొక్కడం కాకుండా వారి సందేహాలను నివృత్తి చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి లోకేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, కురుబ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, నాయకులు శ్రీకాంత్ గౌడ్, మండల కన్వీనర్లు రాము, రామకృష్ణారెడ్డి, పట్టణ నాయకులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ వి ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తిలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిగ్రీ ప్రవేశాలపైసోమవారం రాత్రి నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ బి వాణిశ్రీ మంగళవారం మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ,బుధవారం నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు ఇంటర్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు సర్టిఫికెట్లతో వస్తే రిజిస్ట్రేషన్ చేయడంలో సహకారం అందిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ బి వాణిశ్రీ తెలిపారు. ఒఖు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తిలో బీఎస్సీలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ,బోటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ తదితర కోర్సులు: బీకాంలో జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్: బిఏ లో ఎకనామిక్స్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇతర వివరాలకు 7881473129, 9391111307, 9440744496, 9441775347 అనే నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పూర్తి వివరాలకు కాప్ .ఏపీసీఫ్స్ అనే వెబ్సైటు ను సందర్శించాలని ఒఖు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ ఇంటర్ మీడియట్ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులను కోరుతున్నారు...

# పద్మగిరి కొండపై ఆడికృత్తిక మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం తనపల్లి గ్రామం పద్మగిరి కొండపై ఉన్న శ్రీ దండాయుధపాణి స్వామి దేవాలయంలో ఆడికృతిక మహోత్సవంకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు షణ్ముగ స్వామి వెల్లడించారు. పద్మగిరి కొండపై వెలసిన శ్రీ దండాయుధపాణి ఆలయంలో ఈనెల 7వ తేదీ ఆడికృత్తిక మహోత్సవని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. మంగళవారం ఆలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు షణ్ముఖ స్వామి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ ధ్వజారోహణం ,06 తేదీ భరణి అభిషేకం, సాయంత్రం పట్టు వస్త్రాల సమర్పణ, 7తేదీ శుక్రవారంవారం ఆడికృత్తిక మహోత్సవం వైభవంగా జరుగుతాయని చెప్పారు. అదేవిధంగా దర్శనానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, కావున స్వామి దర్శనానికి వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను కొండ దిగువన పార్కింగ్ చేసి దేవస్థానానికి సహకరించి, స్వామి దర్శనానికి రావాలని కోరారు. అలాగే వచ్చిన భక్తులకు ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లను, త్రాగునీరు, అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్, బకాయి జీతాల కోసం పారిశుద్ధ్య కార్మికుల విధుల బహిష్కరణ

## - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి చొరవతో విరమించిన ధర్నా

## - హామీతో కార్మికుల ఆందోళన విరమణ



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఈపీఎఫ్, బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విధులను బహిష్కరించి పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. దీంతో వేంపల్లెలో చెత్త సేకరణ పనులు నిలిచిపోయాయి. గత 36 నెలలుగా ఈపీఎఫ్ జమ చేయకపోవడంతో పాటు మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని పారిశుద్ధ్య కార్మికులు ఆరోపించారు. సమస్యలు పరిష్కరించే వరకు విధుల్లోకి వెళ్లబోమని స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న ఎంపీడీఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య కార్మికులతో చర్చలు జరిపినా సమస్యకు పరిష్కారం లభించలేదు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి కార్మికులతో చర్చించి, వారి సమక్షంలోనే చరవాణి ద్వారా డీపీఓ రామచంద్రరావుతో మాట్లాడి సమస్యను వివరించారు. సాంకేతిక సమస్యల కారణంగా ఈపీఎఫ్ జమలో జాప్యం జరిగిందని డీపీఓ రామచంద్రరావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో 36 నెలల ఈపీఎఫ్ బకాయిలు చెల్లిస్తామని, రెండు నెలల జీతాలను రెండు రోజుల్లో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని డీపీఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. డీపీఓ రామచంద్రరావు, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఇచ్చిన హామీతో పారిశుద్ధ్య కార్మికులు ధర్నాను విరమించి విధుల్లోకి తిరిగి చేరారు. దీంతో చెత్త సేకరణ పనులు పునఃప్రారంభమయ్యాయి.

# సీపీఐ పాదయాత్రల గోడపత్రికలు ఆవిష్కరణ

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఈ నెల 6వ తేదీ నుండి 16వ తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పాదయాత్రకు రాష్ట్ర సమితి పిలునిచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. గూడూరు పట్టణంలోని కటకరాజా వీధిలో ఉన్న సీపీఐ కార్యాలయం ఎదుట పాదయాత్రల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి పాదయాత్రలు చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి సేకరించిన అర్జీలు, ఆయా ప్రాంతాల ప్రజలతో ఈ నెల 17వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, పట్టణ కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ గూడూరులో అందరి సమన్వయంతో పాదయాత్రలను విజయవంతం చేస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామన్నారు. అనంతరం గోడ్ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు (సీవీఎల్), భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి నందవనం శ్రీనివాసమూర్తి, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, అన్వేష్, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య, ఎస్బీకేఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ గౌస్ భాయ్, ఏరియా ఆస్పత్రి హెల్పర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ప్రజా నాట్య మండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో పై రైతులకు అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
రామచంద్రపురం మండలం సొరకాయల పాలెం గ్రామంలో మంగళవారం ఎల్ నినో పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆచార్య రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం తిరుపతి మరియు రాస్ కెవికె వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఎల్ నినో పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో రైతులకు ఎదురయ్యే సమస్యలు సందేహాలు, రైతులు పాటించవలసిన పద్ధతులను తెలియజేశారు. నీటి ఎద్దడి, పంటలు దిగుబడి , వాతావరణం లో కలిగే మార్పుల వల్ల రైతులకు కలిగే నష్టాలపై ఎలా అధిగమించాలో సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి మమత , రాస్ కెవికె శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
రామచంద్రపురం మండలంలోని కుప్పం బాదురు, రాయలచెరువు గ్రామ రైతులకు మంగళవారం యూరియా పంపిణీ చేశారు. మండలంలోని మిట్ట కండ్రిగ రైతు సేవా కేంద్రంలో కుప్పం బాదురు సచివాలయ పరిధిలోని గ్రామాల రైతులకు 300 బస్తాలు యూరియాను మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా డి బి టి మరియు సీఎం ఐడి పద్ధతిలో రైతులకు పారదర్శకంగా 300 బస్తాల యూరియాను నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకి పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మమత గ్రామ వ్యవసాయ సహాయకులు యమునా వ్యవసాయ శాఖ సిబ్బంది హైమావతి, ప్రేమ , టిడిపి నాయకులు శేఖర్, రైతులు పాల్గొన్నారు

# వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను పరిశీలించిన తుంగభద్ర చైర్మన్ జోగిరెడ్డి



ప్రజాభూమి,లింగాల
లింగాల మండలంలోని వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పరిశీ లించారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో, ఎలాంటి అంతరాయం లేకుం డా సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని అన్నారు. పంప్ హౌస్‌ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. సాగునీటి విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రతి ఎకరాకు నీరు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫారం మార్చండి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు రెండవ పట్నం గాంధీనగర్ జగనన్న కాలనీలో ప్లాట్ నెంబర్ 510. ఇంటి ప్రవహరి గోడకు ఆనుకొని ట్రాన్స్ఫారం ఏర్పాటుపై అక్కడ స్థానికులు భయందోళనకు గురవుతున్నారు ముఖ్యంగా చిన్నపిల్లలుకు మరియు పెద్దలకు వాహనదారులు పాదాచారులు పశువులకు ప్రమాదం జరిగే సూచనలు ఉన్నవి గూడూరు విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ వారు తక్షణం ఈ ట్రాన్స్ఫారంను గోడ పక్కనుంచి పక్కకు మార్పించవలసిందిగా చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఈ ట్రాన్స్ఫారం అమర్చిన విద్యుత్ శాఖ అధికారులు ఇంటి యజమాని ప్రవహరి గోడకి ఆనుకుని ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయటంపై ఇంటి నివాస గృహం వారు మరియు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హై టెన్షన్ వైర్లు ఇంటి గోడకు ఆనుకొని ఉన్నాయి దాని వల్ల ప్రమాదం జరిగే సూచనలు ఉన్నందున తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫర్ ను పక్కకు మార్చి చుట్టూ కంచె ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు

# ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే డా. కలికిరి మురళీమోహన్



ప్రజాభూమి ప్రతినిధి ఐరాల
ఐరాల మండలం మొరంపల్లి పంచాయతీ పరిధిలో మూతపడిన పాఠశాలను నేడు చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ గారితో కలిసి పూతలపట్టు ఎమ్మెల్యే డా. కలికిరి మురళీమోహన్ ఘనంగా ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని తెలిపారు. దీలీప్ రెడ్డి గారు మట్లాదుతు ఈ కార్యక్రమానికి సహకారించినా కలెక్టర్ గారికి,జిల్లా విద్యాశాఖఅధికారి గారికి ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు, నాయకులు గిరిధర్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి,కాణిపాకం బోర్డు చైర్మన్ మణి నాయుడు, మాజీ జెడ్పిటిసి సుచిత్ర కనయ నాయుడు, దేవాజీ, లోకనాధ రెడ్డి, మురళి, సుబ్రమణ్యం, రంజిత్ రెడ్డి, నిరంజన్, ఆకాష్, మరియు పెద్దా ఎతున్నా టిడిపి కార్యకర్తలు, గ్రామస్థులు మరియు ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# పిల్లల అస్వస్థత వెనుక కల్తీ ఆహారమేనా?

**మంత్రి కొల్లు రవీంద్ర సూచనలు స్వాగతించదగినవే... కానీ అధికారులు మేల్కొనేదెప్పుడు?**
**మచిలీపట్నంలో కాగడాలేసి వెతికినా కనిపించని 'ఫుడ్ సేఫ్టీ' తనిఖీలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

టీటీ వ్యాక్సిన్ వేసుకున్న విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన బందరు పట్టణంలో కలకలం రేపింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర... విద్యార్థుల ఆరోగ్యం నిలకడగానే ఉందని, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అయితే, వ్యాక్సిన్ తర్వాత విద్యా ర్థులు బయట చికెన్ బిర్యానీ తిన్నారనే ప్రాథ మిక సమాచారంతో ఫుడ్ పాయిజనింగ్ కోణం లోనూ విచారణ జరుపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవ ని, హోటళ్లలో నాణ్యతపై అధికారులు నిఘా పెట్టాలని ఆయన ఆదేశించడం ఆహ్వానించదగిన పరిణామం. ఘటన జరిగితేనే గుర్తొస్తారా?మంత్రి వ్యాఖ్యలు ప్రజారోగ్యం పట్ల ఆయనకున్న బాధ్యతను స్పష్టం చేస్తున్నప్పటికీ, అసలు క్షేత్రస్థా యిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమ వుతున్నాయి.

అలంకార ప్రా యంగా తనిఖీలు: మచిలీపట్నంలో హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, బేకరీలు, వీధి వ్యాపార కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహి స్తున్న దాఖలాలు ఎక్కడా లేవు.సంఘ టన జరిగితేనే స్పందన: ఎక్కడైనా ఆహార విషబాధ (ఫుడ్ పాయిజన్) ఘటనలు చోటుచేసుకున్నప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే కావడం పరిపాటిగా మారింది. ప్రజల డిమాండ్లు ఇవే:బందరు నగర ప్రజారోగ్యాన్ని దృష్ట్యా అధికారులు తక్షణమే కింది చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతు న్నారు:నిరంతర తనిఖీలు: నగరంలోని అన్ని ఆహార విక్రయ కేంద్రాలు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో క్రమం తప్పకుండా సర్ప్రైజ్ రైడ్స్ నిర్వహించాలి.లైసెన్సులు తప్పనిసరి: ప్రతీ




ఆహార సంస్థకు FSSAI లైసెన్స్, మున్సిపల్ అనుమ తులు ఉన్నాయో లేదో పక్కాగా తనిఖీ చేయా లి.భారీ జరిమానాలు, కేసులు: పరిశుభ్రత పాటించని, నాణ్యతా ప్రమాణాలు విస్మరించే యాజమాన్యాలపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేయాలి.ఇప్పటికైనా కదిలివ చ్చే నా?బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న మంత్రి కొల్లు రవీంద్ర ఇచ్చిన ఆదేశాలనైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు సీరియస్‌గా తీసుకుంటారా? లేక ఎప్పటిలాగే కాగితాలకే పరిమితం చేస్తారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే కల్తీ రాయుళ్లపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# మండలి వెంకట కృష్ణారావు జయంతి కృష్ణా జిల్లా టీడీపీ ఘన నివాళి

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, మాజీ మంత్రి, తెలుగు భాషా-సంస్కృతుల వికాసానికి విశిష్ట సేవలందించిన మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నాయకుల ప్రసంగాలు – ముఖ్యాంశాలు:వీరంకి వెంకట గురుమూర్తి (జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపీ గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్):మండలి వెంకట కృష్ణారావు ప్రజా సేవ, విద్యారంగం, తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు.ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం.ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కొనకళ్ల నారాయణరావు (టీడీపీ జాతీయ కోశాధికారి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్):సదరు ప్రజలకు సేవ చేసేందుకేనని జీవితాంతం నిరూపించిన ఆదర్శ నాయకుడు మండలి.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.గోపు సత్యనారాయణ (జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి):మండలి నిబద్ధత, నిజాయితీ, ప్రజా సంక్షేమానికి ప్రతీక. ప్రజల కోసం ఆయన పడిన శ్రమ, రూపొందించిన విధానాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ లంకే నారాయణ ప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), జిల్లా ఉపాధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళి, జిల్లా కార్యదర్శి వసంత కుమారి, పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, కృష్ణా జిల్లా రైతు విభాగం సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# వ్యాక్సిన్‌తో కాదు.. చికెన్ బిర్యానీతోనే అస్వస్థత?

**మచిలీపట్నంలో చిన్నారులను పరామర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర**
**తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దు: మంత్రి భరోసా**
**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 8 మంది విద్యార్థులు సురక్షితం**



**హోటళ్లపై ఆకస్మిక తనిఖీలకు అధికారులకు మంత్రి ఆదేశాలు**


ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

వ్యాక్సిన్ వికటించడం వల్ల కాదు.. బయటి ఆహారం తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ప్రాథమికంగా అనుమానిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఉదయం ఆయన నేరుగా పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రి మీడి యాతో మాట్లాడుతూ నగరంలో 140 మందికి, జిల్లా వ్యాప్తంగా 750 మందికి వ్యాక్సినేషన్ చేశారని, అయితే కేవలం 8 మంది విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. టీకా వేయిం చుకున్న అనంతరం సదరు విద్యార్థులు చికెన్ బిర్యానీ తిన్నట్లు తెలిసిందని, బయటి ఆహారం లోని నాణ్యత లోపమే ఇందుకు కారణమై ఉండవచ్చని పేర్కొన్నారు.ప్రజాభూమి ప్రత్యేక దృష్టి:రక్షణ చర్యలు: జిల్లా వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, ఫుడ్ కోర్టులలో నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.కఠిన చర్యలు: ఘటనపై పూర్తి స్థాయి నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలకు సూచన: మండుతున్న ఎండలు, వాతావరణ మార్పుల దృష్ట్యా బయటి ఆహారం తినే విషయంలో ప్రజలు, ముఖ్యంగా చిన్నా రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పిల్లలందరూ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, తల్లిదం డ్రు లు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి కొల్లు రవీంద్ర ధైర్యం చెప్పారు.

# సహజ వ్యవసాయం, కృషోన్నతి యోజన, తేనెటీగల పెంపకానికి కేంద్రం ప్రాధాన్యం

**ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు పార్లమెంట్‌లో కేంద్రం సమాధానం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



మచిలీపట్నం లోక్‌సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ స్పష్టమైన సమాధానం ఇచ్చింది. కృషోన్నతి యోజన, జాతీయ సహజ వ్యవసాయ మిషన్, జాతీయ తేనెటీగల పెంపకం-తేనె మిషన్ లక్ష్యాలు, అమలు పురోగతితో పాటు వీటిని 'పీఎం-ఆర్‌కేవీవై' (PM-RKVY)లో విలీనం చేసే అంశంపై కేంద్రం వివరణ ఇచ్చింది.ముఖ్య విషయాలు - కేంద్రం ఇచ్చిన సమాధానం:కృషోన్నతి యోజన నిధులు: వ్యవసాయ రంగ సమగ్రాభివృద్ధి, ఆహార భద్రత, ఉద్యానవన అభివృద్ధి, డిజిటల్ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ కోసం ఈ పథకం పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు ఈ పథకం కింద:2024–25 ఆర్థిక సంవత్సరంలో: ₹211.23 కోట్లు2025–26 ఆర్థిక సంవత్సరంలో: ₹355.60 కోట్లు కేంద్రం విడుదల చేసింది.దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామి: నవంబర్ 2024 నుంచి అమలులోకి వచ్చిన 'జాతీయ సహజ వ్యవసాయ మిషన్' ద్వారా రసాయన రహిత సాగు, నేల సారం పెంపు, సాగు వ్యయం తగ్గింపు లక్ష్యంగా కేంద్రం పనిచేస్తోంది.ఈ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 5,002 క్లస్టర్లు ఏర్పాటు చేశారు.6,50,163 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారు.4,25,912 హెక్టార్లలో సహజ వ్యవసాయం అమలవుతోంది.సహజ సాగు అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.తేనెటీగల పెంపకం మిషన్ (NBHM): శాస్త్రీయ తేనెటీగల పెంపకం, ఉపాధి కల్పన, రైతుల ఆదాయ వృద్ధి కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనికి ప్రత్యేక నిధుల కేటాయింపు కాకుండా, ప్రాజెక్టుల ప్రాతిపదికన ఆర్థిక సాయం అందిస్తున్నారు. పథకాల విలీనం లేదు: జాతీయ సహజ వ్యవసాయ మిషన్ లేదా తేనెటీగల పెంపకం మిషన్‌లను పీఎం-ఆర్‌కేవీవైలో విలీనం చేసే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్రం స్పష్టం చేసింది. వ్యవసాయ శాఖ పథకాలు 'పీఎం-ఆర్‌కేవీవై', 'కృషోన్నతి యోజన' అనే రెండు ప్రధాన విభాగాలుగానే కొనసాగుతాయని వెల్లడించింది.కేంద్రం నుంచి వచ్చిన ఈ సమగ్ర సమాచారం రైతుల సంక్షేమానికి, రాబోయే ప్రణాళికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు.

# మన బడి..మన భవిష్యత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**ఏ దశలోనూ జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మన బడి–మన భవిష్యత్తు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, మేజర్, మైనర్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం



కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యాశాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) తదితర శాఖల అధికారులతో మన బడి–మన భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన పనులు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన బడి–మన భవిష్యత్తు పనుల్లో ప్రతి దశలోనూ వేగంగా చర్యలు తీసుకుంటేనే జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఏ దశలోనూ జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి, ముఖ్యంగా మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యాలు, మేజర్, మైనర్ మరమ్మతుల వంటి అత్యవసర పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్త యిన పనులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో వెంటనే క్లోజర్ చేయాలని, ఫోటోలు అప్‌లోడ్ చేసి స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భౌతికంగా పూర్తయిన పనులు ఆన్‌లైన్‌లో కూడా ప్రతిబింబించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ఒక పాఠశాలలో నిధులు మిగిలితే అవసరాన్ని బట్టి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఆబ్జెక్ట్ (టి.ఓ.) ద్వారా ఇతర పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అత్యవసర పనులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిగా వినియోగించి పనులు ముగించేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ప్రస్తుతం పాఠశాలలు నడుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, అవసరమైన చోట దశలవారీగా మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు.పేరెంట్స్ కమిటీలతో సమన్వయం కొనసాగిస్తూ పనుల్లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులతో కూడా చర్చించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.సమావేశంలో డీఈవో యు వి సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.




# మండలి 'శత' నివాళిజిల్లా గ్రంథాలయంలో ఘనంగా మండలి వెంకటకృష్ణారావు శత జయంతి

**నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడు వక్తలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మాజీ ఎంపీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి దివంగత మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు మంగళవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. గ్రంథాలయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మండలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మండలి సేవలను స్మరించుకున్నారు: ఉన్నత విలువల నాయకుడు (లంకిశెట్టి బాలాజీ - మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు):"మండలి వెంకటకృష్ణారావు గారు ఎంపీగా, విద్యాశాఖ మంత్రిగా నీతి, నిజాయితీలతో కూడిన పాలన అందించారు. నేటి రాజకీయ నాయకులకు ఆయన జీవితం మార్గదర్శకం. ప్రభుత్వం ఆయన శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేయడమే ఆయన స్థాయికి నిదర్శనం."తెలుగుభాషకు, దివిసీమకు అండ (గడ్డం రాజు - జనసేన నగర అధ్యక్షుడు):"దివిసీమ ఉప్పెన సమయంలో మండలి చేసిన అతులామ్యమైన సేవలు చిరస్మరణీయం. భారతదేశంలోనే కాకుండా మలేషియాలోనూ ప్రపంచ తెలుగు మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించి, తెలుగు భాషా కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఆయన."ఈ కార్యక్రమంలో సాహితి మిత్రుల సంస్థ కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బి. రమేష్, విశ్రాంత లైబ్రరీ ఉద్యోగి ఐ.వి.వి. రామారావు తదితరులు ప్రసంగించి మండలి విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న వరి పైరు –మండుతున్న రైతు గుండెలు

**కూటమి ప్రభుత్వం రైతులను తీవ్రంగా దగా చేసింది**
**వైఎస్ఆర్‌సీపీ నేత మైల రత్నకుమారి ఆగ్రహం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



సాగునీరు అందక చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండిపోతుంటే రైతన్న గుండెలు మండుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని, రెండు పంటలకు నీళ్లిస్తామని చెప్పి కనీసం ఒక్క పంటకు కూడా నీరు ఇవ్వలేక రైతులను దగా చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోన్ 3 ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, జెడ్పీటీసీ మైల రత్నకుమారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఆమె వేసిన ప్రశ్నలు & ముఖ్యమైన డిమాండ్లు:ముందే ఎందుకు అంచనా వేయలేకపోయారు?: విజనరీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఎల్ నినో' ప్రభావం ఉం టుందని, వర్షపాతం తగ్గుతుందని ముందుగానే అంచనా వేయడంలో విఫలమయ్యారా? లేక రైతుల సంక్షేమం పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా?రైతు కంట కన్నీరు – రాష్ట్రానికి చేటు: వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు కంటికి కన్నీరు తెప్పించడం రాష్ట్ర భవిష్యత్తుకే మంచిది కాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి.కృష్ణా డెల్టాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి: నీరందక దెబ్బతిన్న వరి పైర్లకు వెంటనే సాగునీటిని విడుదల చేసి ఆదుకోవాలి. సాగునీరు ఇవ్వలేని పక్షంలో ఎండిపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించి, కృష్ణా డెల్టాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని కాపాడాలి.రైతుల హక్కుల సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.



# ఇంటింటా సంక్షేమం.. అభివృద్ధికి కూటమి నైజం

**రెండేళ్లలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం**
**మంత్రి కొల్లు రవీంద్ర**
**అమరావతి, పోలవరంతో పాటు**
**రూ.లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం**
**మచిలీపట్నం 36వ డివిజన్‌లో 'ఇంటింటికీ టీడీపీ' విస్తృత ప్రచారం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం 36వ డివిజన్ పరిధిలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, AMC చైర్మన్ నానితో కలిసి ఆయన 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల క్షేమసమాచారాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, అక్కడక్కడే అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజా వేదికగా పాలన - గత అరాచకానికి ముగింపుఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు:విధ్వంసం నుంచి వికాసం వైపు: విభజన గాయాలు, గత ప్రభుత్వ అశాస్త్రీయ పాలన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయినా, నేడు దేశంలోనే ఏ రాష్ట్రానికీ తీసిపోని విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం.భయానక వాతావరణానికి గుడ్‌బై: గత ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరిట దగా చేశారని, రోడ్లపై కనీసం గుంతలు కూడా పూడ్చలేదని మండిపడ్డారు. సమస్యలు చెప్పుకునేందుకు కూడా ప్రజలు భయపడే పరిస్థితి ఉండేదని, కానీ నేడు ప్రజాప్రతినిధులంతా నిత్యం ప్రజల్లోనే ఉంటూ సమస్యలను అక్కడిక్కడే పరిష్కరిస్తున్నామని తెలిపారు.కూటమి పాలనలో సాధించిన పురోగతి:భారీ ప్రాజెక్టుల పునర్నిర్మాణం: రాష్ట్ర ప్రాణనాడి అయిన అమరావతి, పోలవరం నిర్మాణ పనులను వేగవంతం చేశాం.విప్లవాత్మక పెట్టుబడులు: గూగుల్, అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డిఫెన్స్ ప్రాజెక్టులను సాధించి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం.సాంకేతిక విప్లవం: క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం.లక్ష్యం - 20 లక్షల ఉద్యోగాలు: విద్యా, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాలలో గణనీయమైన ప్రగతి నమోదు చేస్తూ 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం.అభివృద్ధి చూసి ఓర్వలేకే జగన్ ఆరోపణలు!రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుంటే ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి అడ్డగోలు ఆరోపణలు చేయడం దుర్మార్గమని మంత్రి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నది ఎవరో.. అరాచకం సృష్టిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరో ప్రజలందరూ గమనిస్తున్నారని, తగిన సమయంలో వాస్తవాలను గుర్తించి నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# దొంగతనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఫ్రీ బస్సులు

## వృద్ధులకు, వికలాంగులకు, విద్యార్థులకు, రోగులకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



ఇటీవల ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ప్రయోజనం కంటే నష్టం ఎక్కువ చేకూర్తుందని మహిళలు నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల కాలం లో ఉచిత బస్సు పై మహిళలు అధిక సంఖ్య లో ప్రయాణించడంతో దొంగతనాలు ఎక్కువ గా జరుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సులు కిక్కిరిసి పోవడంతో మహిళల బంగారు ఆభరణాలు, పర్సులు, నగదు పోగొట్టుకుంటున్నట్లు అధిక సంఖ్యలో మహిళలు వాపోతున్నారు. ఈ ఫ్రీ బస్సు పథకం అన్న వస్త్రాలు వెళితే ఉన్న వస్త్రాలు పోయినట్లు చందంగా మారిందని పలువురు అంటున్నారు. ఈ ఫ్రీ బస్సు వల్ల ఏదైనా ఒక పని కోసం ఒకరు వెళితే మరి ముగ్గురు నలుగురిని కూడా తీసుకెళ్తున్నట్లు చెబుతున్నారు. దీంతో బస్సు ఎక్కే పురుషులకు గాని, వికలాంగులకు గాని, రోగులకు గాని, వృద్ధులకు గాని,విద్యార్థులకు గాని సీట్లు దొరక నానా అవస్థలు పడుతున్నట్లు చెబుతున్నారు. ఒక్కోసారి తోపులాట జరిగి పలువురు గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయని మరికొందరు చెప్తున్నారు. ఒక్కోసారి అయితే మహిళలు . సీట్లు కోసం జుట్లు పట్టుకుని కొట్టుకునే దుస్థితి కూడా ఏర్పడుతోందని మరికొందరు చెప్తున్నారు.

**ఉచిత బస్సు సౌకర్యం క్రింది వారికి మాత్రమే పరిమితం చేయాలి**

ఏపీ రాష్ట్రానికి వందల కోట్లు నష్టం తెచ్చి పెడుతున్న ప్రయోజనం మాత్రం అంతగా ఉండటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఉచిత బస్సులో ప్రయాణించేటప్పుడు నగదు, బంగారు ఆభరణాలు,పర్సులు పోగొట్టుకోవాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు. అందువల్ల ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని కేవలం వికలాంగులకు, వృద్ధులకు, రోగగ్రస్తులకు, విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయాలని పలువురు కోరుతున్నారు. దీనివల్ల దొంగతనాలకు లోను కాకుండా ప్రయాణికులకు, అలాగే పై వారందరికీ మంచి ప్రయోజనం చేకూరుతుందని, లోటు బడ్జెట్ లో ఉన్న ప్రభుత్వానికి కూడా వ్యయం కలిసొస్తుందని దీనికోసం ఈ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మొత్తం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అక్షరా స్కూల్ విద్యార్థుల సత్తా

## విజేతలను అభినందించిన ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు

హైదరాబాద్‌లో నిర్వహించిన రెండో అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్–2026 లో ఏలూరుకు చెందిన అక్షరా స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.ఆగస్టు 2న చంపాపేట్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన ఈ పోటీల్లో యంగ్ మార్షల్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు విశేషంగా రాణించారు.ఈ పోటీల్లో ఆర్. తత్వజ్ఞ (8 సంవత్సరాలు) బంగారు పతకం, కె. తేజస్ (11 సంవత్సరాలు) వెండి పతకం సాధించి ఏలూరుకు గుర్తింపు తీసుకొచ్చారు. విద్యార్థుల విజయంపై ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హర్షం వ్యక్తం చేస్తూ, చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అక్షర స్కూల్ ప్రిన్సిపల్ అర్చన చౌదరి, కరస్పాండెంట్ సురేందర్ విజేతలను అభినందించి, వారి విజయానికి సహకరించిన తల్లిదండ్రులను ప్రశంసించారు. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణతో శిక్షణ అందించిన యంగ్ మార్షల్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ సీనియర్ మాస్టర్ ఆర్. వేణుగోపాల్ శ్రీనివాస్, మాస్టర్ సాయి కుమార్ కృషిని కొనియాడారు.ఈ విజయం ఏలూరు జిల్లాకు గర్వకారణమని, రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఏలూరు.హైదరాబాద్‌లో నిర్వహించిన రెండో అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్–2026లో ఏలూరుకు చెందిన అక్షరా స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.ఆగస్టు 2న చంపాపేట్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన ఈ పోటీల్లో యంగ్ మార్షల్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన



విద్యార్థులు విశేషంగా రాణించారు.ఈ పోటీల్లో ఆర్. తత్వజ్ఞ (8 సంవత్సరాలు) బంగారు పతకం, కె. తేజస్ (11 సంవత్సరాలు) వెండి పతకం సాధించి ఏలూరుకు గుర్తింపు తీసుకొచ్చారు.విద్యార్థుల విజయంపై ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హర్షం వ్యక్తం చేస్తూ, చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అక్షరా స్కూల్ ప్రిన్సిపల్ అర్చన చౌదరి, కరస్పాండెంట్ సురేందర్ విజేతలను అభినందించి, వారి విజయానికి సహకరించిన తల్లిదండ్రులను ప్రశంసించారు. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణతో శిక్షణ అందించిన యంగ్ మార్షల్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ సీనియర్ మాస్టర్ ఆర్. వేణుగోపాల్ శ్రీనివాస్, మాస్టర్ సాయి కుమార్ కృషిని కొనియాడారు. ఈ విజయం ఏలూరు జిల్లాకు గర్వకారణమని, రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### వైసీపీ కార్యాలయంలో చింతలపూడి నియోజకవర్గ వైసిపి పార్టీ ఇన్చార్జ్ కంభం విజయ రాజు సమావేశం.



ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో టౌన్ హాల్ సమావేశం ను చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కంభం విజయ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ–2025 స్కామ్ పై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు ,అంతే కాకుండా నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం వైఎస్ఆర్ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ డాక్టర్ రాంబాబు,వైసీపీ నాయకులు కోప్పుల. నాగేశ్వరరావు, బొడ్డు.వెంకటేశ్వర రావు, శీలపు రెడ్డి.రమేష్ రెడ్డి, చిలుకూరి జ్ఞానారెడ్డి, ఆతుకూరి. సుబ్బారావు, శానంపూడి. కాంతారావు కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



నూజివీడు పట్టణంలో గల రైతు బజార్ నందు పేద ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరకే అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైస్ కౌంటర్ను ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పౌర సంబంధాలు శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ ప్రపంచంలో జరుగుతున్న పరిస్థితులను బట్టి యుద్ధాలు మరియు తదితర కారణాలవల్ల నిత్యవసర సరుకులు అధిక ధరలు పెరగడంతో వాటిని సామాన్య ప్రజలకు తక్కువ ధరకే కేవలం రూ.50 కే నాణ్యమైన బియ్యాన్ని అందించాలని దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఈ ఏర్పాట్లను చేసిందని మంత్రివర్యులు అన్నారు. నాణ్యమైన బియ్యం అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారుల అందరికీ అందజేస్తారని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం పరుచుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు సబ్ కలెక్టర్ తో మాట్లాడి అంగన్వాడి వర్కర్లు, మరియు ఆయాలకు ఔట్సోర్సింగ్ మరియు క్లాస్ ఫోర్ వర్కులకు ఈ నిత్యవసర సరుకులు అందే విధంగా ప్రయత్నం చేయాలని అధికారులను కోరిన మంత్రివర్యులు. గతంలో రైతులకు గిట్టుబాటు ధర మరియు పేద ప్రజలకు తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు కూరగాయలు అందించాలని గొప్ప ఆలోచనతో మన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గతంలో రైతు బజారులను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలియజేశారు. రైతు బజారు అభివృద్ధికి మౌలిక సదుపాయాలకు కావలసిన నిర్మాణం ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులతో మాట్లాడినట్లు మంత్రి తెలియజేశారు. రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో పామాయిల్ రైతులకు రూ.23వేలు అందజేస్తుందని మరియు టుబాకో ధరలు పెంచి ప్రభుత్వ కొనుగోలు చేసి ఆ నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మరియు రైతులను ఆదుకోవడానికి డ్రిప్ ఇరిగేషన్ మరియు రోటవిల్లర్ ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు సుమారు.40 నుండి 50శాతానికి తక్కువ ధరలకు అందించి రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయనికి పెట్టుబడి తగ్గి లాభాలను పొందవచ్చుఅని మంత్రి తెలియజేశారు. ఈ విధంగా పలు రకాలుగా రైతులను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి ప్రజలకు కావలసిన అభివృద్ధి సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అందిస్తుందన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పలు పథకాలుఅందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుమారు.రూ 16 లక్షల పెట్టుబడులతో బహుళ జాతి సంస్థలు పరిశ్రమలు నిర్మించాయని తద్వారా ఆర్థిక అభివృద్ధి మరియు ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మొన్ననే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ప్రారంభించామని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఇంతటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం బురద జల్లుతుందన్నారు. వచ్చే మార్చి నాటికి పోలవరం ప్రాజెక్ట్ ప్రారంభించి ప్రతి ఒక్క రైతు కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. రాష్ట్రంలో చేపట్టిన 36 ఇరిగేషన్ ప్రాజెక్టులు వచ్చే ఎన్నికల సమయానికి పూర్తిచేసి రాష్ట్రంలో ప్రతీ ఒక్క ఎకరానికి సాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న నూజివీడు మున్సిపల్ కమీషనర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పి.సత్యానారాయణ, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ కె, అరుణ,తహశీల్దార్ మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.

### శాకంబరి అలంకారానికి భక్తులకు ఆహ్వానం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆషాఢ బహుళ సప్తమి సందర్భంగా బుధవారం వరాహపుష్కరణి సమీపంలోని ముక్తేశ్వర స్వామి దేవాలయంలో బాలా త్రిపురసుందరి అమ్మవారికి శాకంబరి అలంకారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహిళలతో సారె సమర్పణ కార్యక్రమం జరుగుతుంది. భక్తులంతా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని దేవాలయ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ కోరింది.

# కమ్మవారిసావరంలో గడపగడపకు వైఎస్సార్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం





రామచంద్రపురం పట్టణంలో కమ్మవారి సావరంలో నిర్వహించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడిన నాయకులు గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య ప్రజలు గమనిస్తున్న తేడాలను తెలుసుకుంటూ ప్రతి కుటుంబంతో మమేకమయ్యారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర లీగల్ కార్యదర్శిగా దొమ్మలపాటి

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.



హ్యూమన్ రైట్స్ మిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ కార్యదర్శిగా రామచంద్రపురం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈమేరకు ఆయనని నియమిస్తూ మంగళవారం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మహేంద్ర శర్మ అధికారిక ఆదేశాలు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈసంర్భంగా జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్ జార్జి కుమార్ నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు.

### బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టం.

– డాక్టర్ ఎం నవ్య జీవన్.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా డే సందర్భంగా తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ఆశా కార్యకర్తలకు. గర్భిణీలకు. బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుచు తల్లిపాలలో కొలేస్ట్రం అనే పదార్థం బిడ్డకు వ్యాధికి నిరోధక శక్తిగా ఉపయోగపడుతుందని. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని. తల్లిపాలు ఇచ్చుటవలన తల్లిరొమ్ము క్యాన్సర్ నుంచి రక్షింపబడుతుందని. ఈ తల్లిపాలను ఆరు నెలల వరకు ఇచ్చి తదుపరి అదనపు పోషకాహారం తినేలా అలవాటు చేయాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వరరావు. గంగాభవాని. జీ ఉదయచందర్.కడలి సత్తిబాబు.ఎల్ టి లు సిహెచ్ వరప్రసాద్. కె వెంకటరమణ. బి లక్ష్మీనారాయణ. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు.ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మత్స్యకారుల పడవలకు ట్రాన్స్‌పాండర్లు..

–అక్రమ చేపల వేటపై కేంద్రం కట్టడి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



రాష్ట్ర, అంతర్జాతీయ సముద్ర సరిహద్దులు దాటకుండా మత్స్యకారుల పడవలకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీ వ్ రంజన్ సింగ్ తెలిపారు. లోక్‌సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ వివరాలు వెల్లడిం చారు.గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 160 అక్రమ చేపల వేట కేసులు నమోదయ్యాయని, ముఖ్యంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల సము ద్ర జలాల్లో తమిళనాడు, పుదుచ్చేరి నుంచి పడవలు చొరబడుతున్నట్లు తెలిపారు. అక్రమ వేట ను అరికట్టేందుకు ్రావీమీ్ పథకం కింద రూ.364 కోట్లతో కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ వ్యయంతో పడవలకు ట్రాన్స్‌పాండర్లు అమర్చి జియో–ఫెన్సింగ్ ద్వారా సరిహద్దులు దాటకుండా హెచ్చరికలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు ప్రజల వినతుల వెల్లువ



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.మంగళవారం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యేను నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే, వాటిపై వినతులను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పొనుకుకుమాడు గ్రామంలో డోర్ టు డోర్ తిరిగిన కూటమి నాయకులు




ప్రజా భూమి ప్రతినిధి–చింతలపూడి

కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసి అభివృద్ధిలో భాగంగా ప్రజల వద్దకు డోర్ టు డోర్ క్యాంపెనింగ్ లో చింతలపూడి శాసనసభ్యులు వారి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ప్రగడవరం పంచాయతీ పోనుకుమాడు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేసిన లిశ్రీకాళహస్తీశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యులు కొప్పెర్ల నాగరాజు 142 బూత్ కన్వీనర్ తోట శ్రీనివాసరావుఆ గ్రామ కూటమి నాయకులు బూత్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జులు కే ఎస్ ఎస్ సభ్యులతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమం చేయడం జరిగింది.

### మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఏలూరులో ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం ఏలూరుకు విచ్చేశారు. కలెక్టరేట్ వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్–2 చైర్మన్, ఏలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పల నాయుడు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి అధికారులతో చర్చించారు.ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు పట్సమట్ల ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు, అధికారులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

బుధవారం 5 ఆగస్టు 2026


## ఆశా డేలో నెలవారీ కార్యాచరణపై దిశానిర్దేశం

**-తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ కార్యకర్తలకు ప్రత్యేక సూచనలు**





**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం ఈదర సద్గురు ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం నిర్వహించిన నెలవారీ ఆశా డే కార్యక్రమంలో డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్, డాక్టర్ మంజుల దేవి డాక్టర్ సంధ్యాప్రియ ఆశ కార్యకర్తలకు ఈ నెలలో చేపట్టాల్సిన ఆరోగ్య కార్యక్రమాలు, విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత అవసరమని, గర్భిణులు, బాలింతలకు ఈ అంశంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు, టీకాల కేంద్రాలు, అలాగే గర్భిణులు, బాలింతల ఇంటి సందర్శనల సమయంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మధ్యస్థాయి వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూజివీడులో ఆయుర్వేద వైద్య విభాగం ఏర్పాటు చెయ్యాలి

**-వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కు బిజెపి వినతి**



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుర్వేద వైద్య విభాగం ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపన పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించినట్లు బిజెపి నాయకులు తెలిపారు.మంగళవారం నూజివీడు నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రి సత్యకుమార్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ నేతృత్వంలో పార్టీ నాయకులు మాటూరి రవికాంత్,మల్లెపూడి రాజశేఖర్,శివరాజు వసుంధర దేవి,ఓబిళ్లనేని రాజా ,అంబటి మల్లేశ్వరరావు తదితరులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు.అదే విధంగా నవజాత శిశు కేంద్రంలో సంబంధిత టెక్నీషియన్ ని ఏర్పాటు చేసి చిన్న పిల్లల వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మూతపడ్డ ఆక్సిజన్ ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణకు పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని కోరారు. మంత్రి సత్యకుమార్ పార్టీశ్రేణుల విజ్ఞాపనపై సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత మేర ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియచేసినట్లు నాయకులు చెప్పారు.

## గొల్లపాలెంలో సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ ఫిల్టర్ బెడ్లకు కలుషిత నీరు సరఫరా...!

- మూడునెలల నిరీక్షణ- షరామామూలే.
- మెరుగు పడని గొల్లపాలెం సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ పరిస్థితి.
- కలుషిత నీరు తోడేస్తామని ముందుకోచ్చినా పట్టించుకోని అధికారులు.
- చెరువును శుభ్రం చేయకుండానే నీరు పట్టిస్తున్నారు.
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ.
- మంత్రి సుభాష్ స్పందించి సమస్య పరిష్కరించాలి.





**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.**

గొల్లపాలెంలో గల సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా మూడు నెలల నిరీక్షణ తర్వాత స్వచ్ఛమైన త్రాగునీరు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఇక్కడ సమ్మర్ స్టోరేజ్ చెరువులో ఉన్న కలుషిత నీరుని తొలగించకుండా ఆకలుషిత నీరునే ఫిల్టర్ బెడ్లకు పంపించడంతో స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అందుతాదన్న ఆయా గ్రామాల్లో ప్రజలు ఆశలుఆవిరై నిరాశ కలిగిస్తోంది. ఇక్కడ ఫిల్టర్ బెడ్లు చేరుకున్న నీరు ఆకుపసరు రంగుతో చూడడానికిసైతం గగుర్పాటు కలుగుతుంది. కాజులూరు మండల పరిదిలో గొల్లపాలెంలో గల ఈ భారీ రక్షిత మంచినీటి పథకం ద్వారా కరప, కాజులూరు మండలాల్లోని సుమారు 21 గ్రామాలకు నిత్యం సరఫరా అవుతున్న త్రాగునీటి సరఫరాపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ చెరువులో ఉన్న చేపలు కారణంగా నీరు కలుషితమౌతోందని వాటిని పట్టే నెపంతో గత మూడు నెలలుగా చెరువులో నీరు పెట్టకుండా వదిలేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఎట్ట కేలకు జిల్లా పరిషత్ అధికారులు చెరువులో పెరిగిన సహజ సిద్ధమైన చేపలను అధికారంగా పట్టుకునేందుకు బహిరంగ వేలం ప్రకటించడం గత పది రోజుల క్రితం చేపలు పట్టడం పూర్తయింది. ఇప్పటికైనా త్రాగునీటి సమస్యకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుతాదన్న ప్రజలకు ఇక్కడ సంబంధిత శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయంతో నెరవేరకపోగా చెరువులో గల ఆకలుషితనేరునే నేరుగా ఫిల్టర్ బెడ్లకు పంపించడంతో అదికారులు నిర్లక్ష్యం మళ్ళీ స్పష్టంగా కనిపిస్తుంది.

**ఆ కలుషిత నీరునే పంపడానికి మూడునెలలు నిరీక్షణ ఎందుకు.**

చెరువులో గల చేపల కారణంగా నీరు కలుషితమౌతుందని చెరువును ఎండ గట్టి పూర్తిస్థాయిలో నీరును తోడకుండా మళ్ళి అదే నీరుని మూడునెలల తర్వాత త్రాగునీరు కోసం సరఫరా కోసం వినియోగించడం ఏమిటి అని ప్రజలు అదికారులను ప్రశ్నించారు. అదే నీరు సరఫరా అవుతే ప్రస్తుతం వర్షాకాలం కారణంగా ప్రజలు రోగాల బారినపడే అవకాశం ఉందని ప్రజల వాపోతున్నారు. అయినా ఇన్నాళ్లు ఆగి చెరువులో నీరును పూర్తిగా తోడకుండా ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే చెరువు చుట్టూ దుర్గంధ భరితమైన వాసనకారణంగా వాకింగ్ కు వెళ్లే ప్రజలు చుట్టుపక్కలకు వెళ్లడానికే భయపడుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా ఇక్కడ చెరువు చుట్టూ వేసిన ఫినిషింగ్ కు పెద్ద సైజు గాజు ఈగలు చుట్టుముట్టి ఉండటంతో ఆ పరిసర ప్రాంతాలకు ప్రజలు వెళ్లేందుకు భయపడుతున్నారు.

**చెరువును శుభ్రం చేయకుండానే నీరు పెట్టేస్తున్నారు.**

ఇది ఇలా ఉండగా ఇక్కడ చెరువులో నీరును పూర్తిస్థాయిలో తొలగించ పోయినప్పటికీ చెరువును శుభ్రం చేయకుండా, బ్లీచింగ్ సైతం చల్లకుండానే మళ్లీ కొత్తగా నీరు చెరువులోకి వదిలివేయడంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయినా చెరువులో నీరు అధికంగా ఉండటంతో ఈ చెరువులో ఇంకా చేపలు అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.ఆకారణంగానే బ్లీచింగ్ చెల్లించలేదని, బ్లీచింగ్ చల్లితే ఉన్న చేపలు చనిపోతాయని స్థానికులు చెబుతున్నారు.

**చెరువులో నీరు పూర్తిగా తొలగించేందుకు ముందుకు వచ్చినా అధికారులు పట్టించుకోలేదు.**

ఈ సమ్మర్ స్టోరేజ్ చెరువు విషయంలో తరచూ త్రాగునీరు సమస్య తలెత్తడంతో ఇప్పటికైనా చెరువులో నీటిని పూర్తిస్థాయిలో మోటార్లు ద్వారా తొలగించి చెరువుని సుభ్రం చేసి తర్వాత వినియోగంలోకి తెస్తాం మని పలువురు ముందుకు వచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదని గ్రామంలో పలువురు చెబుతున్నారు. ఈ చెరువులో చేపలు పట్టుకునేందుకు బహిరంగ వేలం ద్వారా మునుపెన్నడూ లేని విధంగా సుమారు 8 లక్షల 4 వేల రూపాయలు ఆదాయం వచ్చినప్పటికీ ఈ చెరువు శుభ్రం చేయడం విషయంలో నిర్లక్ష్యం ఏంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అయితే లక్షలాది మందికి త్రాగునీరు సరఫరా చేసే ఈ చెరువు విషయంలో అధికారులు నిర్లక్ష్యం ఏంటో అర్థం కావటం లేదని , ఇప్పటికే ఈ రక్షణ మంచినీటి పథకంపై ఆయా గ్రామాల ప్రజలు నిత్యం అందాల్సిన సాగునీటి సరఫరా సకాలంలో అందకపోవడం అంటి పరిస్థితుల్లో విసుగు చెంది ఉన్నారు.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ .**

ఇక్కడ ఉన్న రక్షిత మంచినీటి పథకంపై సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. చెరువులో చేపలు పట్టిన తర్వాత ఒక రోజు సంబంధిత డిఇ శ్రీనివాస్ వచ్చి పరిశీలించిన తరువాత చెరువులో ఉన్న కలుషిత నీరుని పూర్తిస్థాయిలో తోడిస్తామని పత్రికా ముఖంగా చెప్పినప్పటికీ అమలు చేయకుండా కలుషిత నీటిని త్రాగునీటికి సరఫరా చేయడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నాటినుండి సుమారు పది రోజులైనప్పటికీ ఇక్కడ సిపి డబ్ల్యూఎస్ స్కీము నందు ఏం జరుగుతుందో తెలుసు కోవాల్సిన బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ లోపం ఎంతైనా ఉంది. అయితే చెరువులో ఒక ఇంజను మాత్రం పెట్టి తూతూ మంత్రంగా నీటిని తోడుతున్నారే తప్ప నీరు అయితే బయట వెళ్ళే చూచనలు కానరాలేదు.అంతకు మించి పదిరెట్లు నీరు చెరువులోకి వదిలివేయడం జరుగుతుంది.ఇక్కడ కాంట్రాక్ట్ బేసిక్ పై పనిచేస్తున్న కార్మికుల్లో ఒకరు తనదైతే సైలిలో లాబింగ్ చేస్తూ అంతాతానై వ్యవహరించడం దీనికి అధికారులు సపోర్టు ఉండటం వంటి పరిణామాలు ఇక్కడ రక్షత మంచినీటి పథకం సరఫరాలో తన ఇష్టానుసారమే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**మంత్రి సుభాష్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.**

ఈ చెరువు విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై మంచినీటి సరఫరా విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించి ఇప్పటికైనా ఆ చెరువులో నీటిని పూర్తిస్థాయిలో తోడించి ప్రజలు రోగాలు బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

**-కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల**

**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిజెపి కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ మండల పదాధికారులు నెలవారి సమావేశం కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు తలాటం అమ్మాజి స్వగృహం నందు జరిగింది, కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీప్రసన్న జిల్లా అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ విచ్చేసారు ప్రతినెల మండల పదార్ధికారుల సమావేశం నిర్వహించి జనతా వారిది, మన ఊరు మన జెండా, కార్యక్రమాలు, పోలింగ్ బూత్ కమిటీలు ద్వారా సమస్యలు పరిష్కరించే దిశగా కార్యాచరణ నిర్వహించాలని మోర్చాల కమిటీలు వేయడం పూర్తి చేయాలని ముఖ్య అతిథి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న ఆదేశించారు, అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కలుపుకొని స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించేగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు, ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి సలాది శేఖర్ ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్,, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు తలాటం వెంకటరమణ, కోటిపల్లి సాయిరాం, కాకర్లపూడి రామరాజు, దేవు పట్టాభి, కేశవ రాఘవేంద్ర,,జక్కా శ్రీనివాసు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## హత్యాయత్నం కేసులో ముద్దాయికి ఏడు సంవత్సరాలు కారాగార శిక్ష.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**



హత్యాయత్నం కేసులో ఒక ముద్దాయికి 7 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ రామ చంద్రపురం 13 వ అదనపు జిల్లా మరియు సెసన్స్ కోర్టు జడ్జి బీ హెచ్ వి లక్ష్మి కుమారి మంగ ళవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బిక్క వోలు పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 వ సంవత్సరంలో బిక్కవోలు గ్రా మం సత్తెమ్మ పేటకు చెందిన ఒక మహిళ తన కోరిక తీర్చలేదనే నెపంతో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో అదే గ్రామానికి చెందిన వ్యక్తి కత్తితో దారుణంగా దాడి చేసి గాయపరిచాడు . దీంతో ఆ సంఘటనపై బిక్కవోలు పోలీసు స్టేషన్ అప్పటి ఎస్. ఐ వి. రవిచంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో విచారణ అనంతరం రామచంద్రపురం 13వ జిల్లా కోర్ట్ జడ్జి బి హెచ్ వి లక్ష్మి కుమారి, కేసులో ముద్దాయికి 7 సంత్సరాలు కఠిన కారాగారా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. ముద్దాయి తరుపున ఉండవల్లి గోపాలరావు వాదించారు.ఈ కేసులో కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ కె. వి.రాఘవులు సహకరించారు.

## గోపవరంలో ఆర్.ఆర్. హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

గ్రామీణ మెట్ట ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆర్ రవి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం గోపాలపురం మండలం గోపవరం గ్రామంలో శ్రీ ఆర్ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిభిరం ఏర్పాటు చేసారు. సుమారు 100 మందికి పైగా రోగులకు ఉచిత రక్త పరీక్షలు ఈసీజీ చేసి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేణ్ణి సుధాకర్, యండపల్లి శేఖర్, మేణ్ణి వెంకట రత్నం, యండపల్లి హరికృష్ణ, మేనేజర్ చింటూ, మణికంఠ, పి. ఆర్. ఓస్. సాగర్, వెంకట్, హాస్పిటల్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర మంత్రులు వై.సత్య కుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కలసి రూ 1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవనానికి భూమిపూజలు, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరణ, నూతన విలేజీ హెల్త్ క్లినిక్ భవనతాళాలను రాష్ట్ర మంత్రులు వైద్య అధికారులకు అందజేశారు. రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపంలో సభను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, పేదలు ఆరోగ్యానికి తూట్లు పొడిచారని అన్నారు. శంకుస్థాపన చేసిన ఈ ప్రాథమిక వైద్యశాలను 2027 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలు వాడుకులోకి తెస్తామని అన్నారు. ఇదే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గత ప్రభుత్వం మూడుసార్లు శంఖుస్థాపనలు, మూడు జీవోలు ఇచ్చారని, కాని ఒక్కరూపాయి నిధులు మంజూరు చెయ్యలేక పోయారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వైద్యదేవాలయంగా రూపుదిద్దుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ 1,200 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఆరోగ్య మౌళికవసతులు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, గత రెండేళ్లలో 12 వేలకుపైగా ఆరోగ్య సిబ్బందిని, 3 వేలు మంది వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు నియామక ప్రక్రియ చేపట్టామని తెలిపారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పూర్తి అయ్యాయని, కొన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో రూ 350 కోట్లతో రాష్ట్రంలో ఆయుష్ హాస్పిటల్స్ నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి ఉచితమైన, నాణ్యమైన ఆరోగ్యసేవలు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేకకృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో కన్నా ఓపి, ఇన్ పేషెంట్లు సంఖ్య డబుల్ అయ్యిందని, వైద్యసేవలుపై ప్రజలు సంతృప్తిస్థాయి మరింత పెరిగిందన్నారు. ఐవిఆర్ఎస్ ఫోనుకాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయం గత ప్రభుత్వం ఐదుఏళ్లలో 61 శాతం ఉంటే రెండు ఏళ్లలో కూటమి ప్రభుత్వం 76 శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంవలన నిరుపేదలు వైద్యసేవలు పొంది ఆరోగ్య వంతులుగా విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం మంచి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వవైద్యులు, సిబ్బంది ప్రజలకు మంచి వైద్యసేవలు అందించవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని, అమ్మ జన్మనిస్తే మీరు పునర్జన్మనిస్తారని గుర్తుతెరగాలని కోరారు. సంజీవిని కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 950 మెడికల్ మొబైల్ వ్యాన్లు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు మూడువేలు విలువచేసే వివిధ రకాలు పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చునని అన్నారు. మూత్రపిండాలు వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు దయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా క్యాన్సర్ వంటి రోగాలను నిరోధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్యపరీక్షలు చేసామని, అవసరమైన వారికి వైద్యసలహాలు మందులను అందజేశామని తెలిపారు. దేశప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యరంగానికి అందించే సహాయములో ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.



ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ విద్య, వైద్యానికి వేలాదికోట్లు వేచ్చిస్తూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. చాట్రాయి మండలం చనుబండ చరిత్రలో ప్రాథమిక వైద్యశాల భవనం వైద్యదేవాలయంగా రూపుదిద్దు కుంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో నూజివీడు నియోజకవర్గానికి వైద్యరంగానికి రూ 10 కోట్లు వేచ్చించామని అన్నారు. ఎన్నారైలు శ్రీనివాసరావు, శేషగిరిరావు కుటుంబ సభ్యులు ప్రాథమిక వైద్యశాలకు స్థలాన్ని ఇవ్వటం అభినందనీయం అని,ఈ సందర్భంగా వారిని అభినందించారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో 100 ప్రాథమిక వైద్యహాస్పిటల్స్ నిర్మాణాలు చేయటం, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యసేవలు అందించుటకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరూ మరణం సంభవించ కూడదని కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతతో ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లపాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి ఒకటి నుంచి మూడు వరకు లబ్ది అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వం ఐదుఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం రెండు ఏళ్లలో చేసామని అన్నారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనకు, రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్నిఆశీర్వదించాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిసిహెచ్ఎస్ డా.సి.హెచ్.బేబీకమల, జిల్లా బిజెపి అధ్యక్షులు సి.హెచ్.విక్రమ కిషోర్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్చి బర్మా ఫణిబాబు, వివిధ శాఖలు అధికారులు, స్వర్ణగ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, మండల, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.